తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.TELTEL / 2013 /50370

బుధవారం 26.02.2025 | సంపుటి : 11 సంచిక : 226 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి 98483 28698

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI TV



## యూఎస్ఎయిడ్ సాయం మాకు అందలేదు

### వివాదంపై బంగ్లాదేశ్ స్పందన

**వాషింగ్టన్(జనంసాక్షి):** భారత్‌లో ఓటింగ్‌ను పెంచేందుకు బైడెన్ హయాంలో అమెరికా చేసిన సాయంపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శలు చేస్తున్నారు. యూఎస్ఎయిడ్ ద్వారా అందిన 21 మిలియన్ డాలర్ల (మన కరెన్సీలో దాదాపు రూ.182 కోట్లు)

మిగతా 2లో..

## మార్చి1 నుంచే కొత్త రేషన్‌కార్డులు



ఒకే రోజున లక్ష కార్డులు పంపిణీ చేయనున్న అధికారులు

**హైదరాబాద్(జనంసాక్షి):**ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్తను అందించింది. గత పదేళ్లకు పైగా అన్ని అర్హతలు ఉన్న తెల్లరేషన్‌కార్డు లేకపోవడంతో అనేక మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులు ఇస్తామని హామీ ఇచ్చింది. ఆ హామీ మేరకు మార్చి ఒకటి నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు రేవంత్ రెడ్డి సర్కార్ ప్రకటించింది. మార్చి ఒకటిన ఒకే రోజు లక్ష కార్డులు జారీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ మేరకు హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో లక్ష కార్డులను అధికారులు పంపిణీ చేయనున్నారు. కొత్త జిల్లాల ప్రకారం.. హైదరాబాద్- 285, వికారాబాద్ జిల్లా- 22 వేలు, నాగర్‌కర్నూల్ జిల్లా- 15 వేలు, నారాయణపేట జిల్లా- 12 వేలు,

మిగతా 2లో..



# దేశంలో తొలిసారిగా లైఫ్‌సైన్సెస్ పాలసీ తీసుకొస్తాం

## ఈ రంగంలో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా మారింది

- ట్రిలియన్ డాలర్ల ఆర్థికశక్తిగా తెలంగాణ అవతరిస్తుంది
- ఇదే లక్ష్యంతో పరిశోధనలు, కొత్త ఆవిష్కరణల కోసం
- సంస్థలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పనిచేస్తోంది
- బయోఏషియా సదస్సులో సీఎం రేవంత్

**హైదరాబాద్(జనంసాక్షి):**ప్రతి ఏటా నిర్వహించే బయో ఏషియా సదస్సు హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా నిలబెట్టిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హెల్త్ కేర్ రంగం భవిష్యత్ నిర్దేశించటంతోపాటు ప్రపంచానికే మార్గదర్శనం చేసేలా బయో ఏషియా దేశ విదేశాలను ఆకర్షిస్తోందని చెప్పారు. దీని ద్వారా అంతర్జాతీయ స్థాయిలో పేరుపొందిన ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్స్, బయోటెక్ కంపెనీలు ఎన్నో హైదరాబాద్ నుంచి పనిచేస్తున్నాయని సీఎం చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో నిర్వహించిన బయో ఏషియా-2025 కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకే పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలను అందించే సంస్థలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పని చేస్తోంది.

మిగతా 2లో..



హైదరాబాద్‌లో నిర్వహించిన బయో ఏషియా-2025 కార్యక్రమంలో విదేశీ కంపెనీల ప్రతినిధులకు జ్ఞాపికను అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి. చిత్రంలో మంత్రి శ్రీధర్‌బాబు తదితరులు

## 1984 నాటి అల్లర్ల కేసులో సజ్జన్‌కు జీవిత ఖైదు



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** దేశ రాజధాని ఢిల్లీలో 1984లో జరిగిన సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసులో దోషిగా తేలిన కాంగ్రెస్ మాజీ ఎంపీ సజ్జన్ కుమార్ ఢిల్లీ ప్రత్యేక కోర్టు శిక్షను ఖరారు చేసింది. ఈ కేసులో ఆయనకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు వెలువరించింది. అల్లర్ల సమయంలో సరస్వతీ విహార్ ప్రాంతంలో జస్వంత్ సింగ్, ఆయన కుమారుడు తరుణ్‌దీప్ సింగ్‌ను హతమార్చారన్న కేసులో

మిగతా 2లో..



### ఆ ఎనిమిది మందిని కాపాడేందుకు

# సర్వశక్తులు ఒడ్డుతాం

- వారి ప్రాణాలు కాపాడటమే మా తక్షణ కర్తవ్యం
- బురద నీటిని బయటికి తీయడమే ప్రధాన సవాలు మారింది
- దేశంలోనే అత్యంత క్లిష్టమైన సొరంగం ఎస్ఎల్‌బీసీ
- గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో శ్రీశైలం, కాళేశ్వరం ప్రమాదాల్లో మేం రాజకీయం చేయలేదు
- డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు ఉత్తమ్, జూపల్లి, కోమటిరెడ్డి

**నాగర్‌కర్నూల్(జనంసాక్షి):**శ్రీశైలం ఎడమ కాలువ నిర్మాణ పనుల్లో జరిగిన ప్రమాద సంఘటనలు చిక్కుకున్న ఎనిమిది మందిని సురక్షితంగా తీసుకురావడానికి దేశంలో అందుబాటులో ఉన్న అత్యున్నత పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొనున్నట్లు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణా రావు, కోమటి రెడ్డి వెంకటరెడ్డిలు

మిగతా 2లో..

### వంద మీటర్ల దూరంలో ఆగిపోయాం

గనిలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు తీవ్రంగా శ్రమిస్తునాం

వెల్లడించిన ఉత్తరాఖండ్ బృందం



2లో



## కాంగ్రెస్ పాలనలో గడ్డుకాలం తప్పదు

### ఎండాకాలం రాకముందే నీటికష్టాలు:హరీశ్‌రావు

**హైదరాబాద్(జనంసాక్షి):** కేసీఆర్ పాలనలో హైదరాబాద్ నగరంలో ఏ ఒక్కరోజు కూడా నీటి కష్టాల్లేవని.. కానీ ఇవాళ ఎండాకాలం రాకముందే.. నీళ్ల కష్టాలు మొదలయ్యాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే హైదరాబాద్‌లో తాగునీటి కష్టాలు మొలయ్యాయని హరీశ్‌రావు తెలిపారు. హైదరాబాద్‌లో తాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోంది. వేసవి రాకముందే బోర్లు ఎండిపోతున్నాయి. ప్రజలు డబ్బులు పెట్టి వాటర్ ట్యాంకర్లు తెప్పించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇంతకు ముందెప్పుడూ హైదరాబాద్‌లో ఇలాంటి తాగునీటి సంక్షోభం రాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదికే పరిస్థితి విషమించింది. దేశంలోనే భూగర్భ జలాలు భారీగా క్షీణించిన రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలిచింది. సామాన్యులు నీటి ట్యాంకర్ల కోసం భారీగా డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తోంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అని ఊదరగొట్టుకోవడం సిగ్గుచేటు. బీఆర్ఎస్ హయాంలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించాం. మిషన్ కాకతీయతో చెరువులను

మిగతా 2లో..

## ఎన్నికుట్రలు చేసినా బెదిరేదిలేదు

- బీఆర్ఎస్ లేకుండా చేయాలని బీజేపీ, కాంగ్రెస్ ప్రయత్నాలు
- హామీల పేరుతో గద్దెనెక్కి.. మాటమార్చిన సీఎం రేవంత్
- 35సార్లు ఢిల్లీ వెళ్లినా మంత్రివర్గ విస్తరణ చేయలేకపోయారు: కేటీఆర్

**హైదరాబాద్(జనంసాక్షి):** రాష్ట్రంలో బీఆర్ఎస్ లేకుండా బీజేపీ, కాంగ్రెస్‌లు కలిసి కుట్రలు పన్నుతున్నాయని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కానీ వారు ఎన్ని కుట్రలు చేసినా ప్రజల గుండెల్లో నిలిచేది బీఆర్ఎస్సే అని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో స్టేషన్‌ఘన్‌పూర్‌కు చెందిన మాజీ జడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నేత మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. పేదింటి ఆడపిల్లల వివాహాలకు రూ. లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పి మోసం చేశారన్నారు. రూ. 15 వేలు రైతు భరోసా, రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తా అని మాయమాటలు చెప్పారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి 450 రోజులు

మిగతా 2లో..



### ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంపై జ్యుడీషియల్ కమీషన్ వేయాలి

ఎనిమిది ప్రాణాల కోసం కొట్టుమిట్టాడుతుంటే ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారం సరికాదు వార్త 2లో

కాంగ్రెస్ ప్రభుత్వ 14 నెలల కాలంలో మూడు భారీ ప్రమాదాలు:కేటీఆర్

## పదోతరగతి బోర్డు పరీక్షలు ఇకపై ఏడాదికి రెండుసార్లు




### ముసాయిదాకు సీబీఎస్ఈ ఆమోదం

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** 2026 నుంచి ఏడాదికి రెండుసార్లు 10వ తరగతి బోర్డు పరీక్షల నిర్వహణకు సంబంధించిన ముసాయిదా

మిగతా 2లో..

## పాఠశాలల్లో తెలుగు సబ్జెక్ట్ తప్పనిసరి



### తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్(జనంసాక్షి):** పాఠశాలల్లో తెలుగు సబ్జెక్ట్ తప్పనిసరిగా బోధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ,

మిగతా 2లో..

## పదవుల కోసం ఏనాడూ పాకులాడలేదు

- తెలంగాణకు ఎక్కడ అడ్డుపడ్డానో రుజువు చేయగలవా?
- సీఎం వ్యాఖ్యలపై మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి




**హైదరాబాద్(జనంసాక్షి):** రేవంత్ రెడ్డికి దమ్ము ఉంటే తాను ఎప్పుడు ఎక్కడ తెలంగాణకు అడ్డుపడ్డానో రుజువు చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. పదవుల కోసం పార్టీలు మారి కాళ్లు పట్టుకొనే వాడిని తాను కాదని తేల్చిచెప్పారు. ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం రేవంత్ చేతిలో ఉంది.. ఆయన ఎలాంటి విచారణ చేస్తారో చేసి తమకు అప్పగించాలని కిషన్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా విమర్శలు చేయడం వల్లనే తాను గట్టిగా సమాధానం ఇవ్వాల్సి వస్తోందని కేంద్ర

మిగతా 2లో..

## రూ.2వేల కోట్ల నష్టం

### ఢిల్లీ మద్యం విధానం కుంభకోణంపై ఆ రాష్ట్ర అసెంబ్లీలో కాగ్ నివేదిక




**న్యూఢిల్లీ (జనంసాక్షి):**దేశ రాజధాని ఢిల్లీలో గత ఆమ్‌ఆద్మీ పార్టీ ప్రభుత్వం తీసుకొచ్చిన మద్యం విధానంపై కాగ్ రూపొందించిన నివేదిక అంశం ఎన్నికల ముందు పెనుదుమారం రేపింది. ఈ నివేదికను తాజాగా భాజపా సర్కారు అసెంబ్లీలో ప్రవేశపెట్టి అందులోని అంశాలను బయటపెట్టింది. 2021-22లో తీసుకొచ్చిన మద్యం విధానం కారణంగా ఢిల్లీ ప్రభుత్వానికి రూ.2000 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు కాగ్ తేల్చింది. నిపుణుల అభిప్రాయాలు తీసుకోకపోవడం,

మిగతా 2లో..

### కెనడా, మెక్సికోపై సుంకాల ఉత్తర్వులు

## మార్చి 4 నుంచి అమల్లోకి



**న్యూయార్క్(జనంసాక్షి):** అమెరికా అతిపెద్ద వాణిజ్య భాగస్వాములైన కెనడా, మెక్సికోలపై 25 శాతం సుంకాలు విధించే ఆర్డర్లపై ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే సంతకం చేసిన సంగతి తెలిసిందే. ఈ సుంకాలు మార్చి 4 నుంచి అమల్లోకి వస్తాయని తాజాగా ప్రకటించారు. ఇందులో ఎలాంటి మార్పు ఉండబోదని స్పష్టం చేశారు. వాస్తవానికి ఈ టారిఫ్‌లు ఫిబ్రవరి 4 నుంచే ఈ దేశాలపై అమలు కావాల్సి ఉంది. మెక్సికో అధ్యక్షుడు క్లాడియా షీన్‌బామ్, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో అమెరికా అధ్యక్షుడితో చర్చలు జరిపిన అనంతరం ఇరుదేశాలపై విధించిన అదనపు సుంకాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ట్రంప్ మరో ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకాలు చేశారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌తో కలిసి విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ ట్రంప్ ఈ ప్రకటన చేశారు. ఇన్నాళ్లు కెనడా, మెక్సికోలే కాకుండా చాలా దేశాలు తమపై అధిక సుంకాలు విధించాయని అన్నారు. అంతేకాకుండా తమ నిధులను దుర్వినియోగం చేసి, ప్రయోజనాలు పొందాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. దీనికి తాను ఆ దేశాలను తప్పుబట్టనని అయితే అందుకు అవకాశం ఇచ్చిన అమెరికా ప్రభుత్వానిదే తప్పని అన్నారు. ఇకపై ప్రపంచదేశాలపై తాము విధించే సుంకాలు కొనసాగుతాయని తెలిపారు. తమపై అధిక సుంకాలు విధించే వారి నుంచి టారిఫ్‌లు పొందడం సరైన చర్యే అని

మిగతా 2లో..

## సమరానికి సై..



### మరో భాషా యుద్ధానికి మే సిద్ధం:సీఎం స్టాలిన్


**చెన్నై (జనంసాక్షి):** లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తమిళనాడు ముఖ్య మంత్రి ఎంకే. స్టాలిన్ స్పందించారు. ఈ అంశం దక్షిణాది రాష్ట్రాలపై వేలాడుతున్న కత్తి అని వ్యాఖ్యానించారు. చెన్నైలో ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై చర్చించేందుకు మార్చి 5న అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేయనున్నామని తెలిపారు. "జనాభాను నియంత్రించడం భారత్ ముందున్న అతిపెద్ద లక్ష్యం. ఇందులో తమిళనాడు విజయం సాధించింది. అయితే.. తక్కువ జనాభా ఉండడం వల్ల పార్లమెంట్ సీట్లు తగ్గే అవకాశం ఉంది. ఈ పరిస్థితిని రాష్ట్రం ఎదుర్కొంటోంది.

మిగతా 2లో..

### త్వరలో రష్యా-ఉక్రెయిన్ మధ్య

## కాల్పుల విరమణ సాధ్యమే

### మరికొన్ని వారాల్లో అది జరుగనుంది : ఫ్రాన్స్ అధినేత మేక్రాన్



**న్యూయార్క్(జనంసాక్షి):**రష్యా-ఉక్రెయిన్ మధ్య పోరు ముగింపు దశకు చేరిందన్న సంకేతాలు బలంగా వెలువడుతున్నాయి. తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సమావేశం ముగిసిన అనంతరం ఫ్రాన్స్ అధినేత ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ 'ఫాక్స్ న్యూస్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మరికొన్ని వారాల్లో రష్యా-ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణ సాధ్యమేనని పేర్కొన్నారు. కానీ, ఇందుకోసం మాస్కో నుంచి బలమైన సెక్యూరిటీ గ్యారెంటీలు అవసరమని వెల్లడించారు. దీంతోపాటు చర్చల సమయంలో క్రెమ్లిన్‌తో ట్రంప్‌తో సహా మిగిలిన నేతలు మొత్తం అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు."2014 నుంచి మనకు రష్యాతో ఓ కాల్పుల విరమణ ఒప్పందం ఉంది. దానిని ప్రతిసారి ఉల్లంఘించారు. ఏ శాంతి ఒప్పందంలోనైనా ఉక్రెయిన్ పూర్తిగా లొంగిపోకూడదు. పుతిన్‌తో ఏ ఒప్పందానికైనా వెనుక సెక్యూరిటీ గ్యారెంటీలు అవసరం.ట్రంప్ రెండో విడత ఎంపికై శ్వేతసౌధంలో అడుగుపెట్టడమే కీలక మలుపు. కొన్ని వారాల్లో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ సాధ్యమని నమ్ముతున్నాను. మరో 30 మంది ఐరోపా నేతలు, మిత్రులతో చర్చలు జరిపాను. వారు కూడా ఉక్రెయిన్‌కు సెక్యూరిటీ గ్యారెంటీ విషయంలో సానుకూ

మిగతా 2లో..



## పార్టీకి నా అవసరం లేదనుకుంటే చెప్పండి..

### కాంగ్రెస్ అధిష్ఠానానికి శశి థరూర్ సందేశం!

**తిరువనంతపురం(జనంసాక్షి):**కేరళలో సీపీఎం ప్రభుత్వ విధానాలను ప్రశంసిస్తూ తాజాగా తాను చేసిన వ్యాఖ్యలపై స్వపక్షం గుర్రుగాఉన్న నేపథ్యంలో సీనియర్ నేత శశిథరూర్ స్పందించారు. పార్టీకి తన అవసరం లేదనుకుంటే చెప్పాలని

మిగతా 2లో..

# దారులన్నీ ఎములాడకే..



**ముల్లె మూటలతో భక్తుల రాక**

**రాజన్న జాతర ఉత్సవాలు ప్రారంభం**



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో మహాశివరాత్రి జాతరకు భక్తులు ముల్లే మూటలతో పిల్లా పాపలతో తరలివస్తున్నారు. ఏమిలేని ఎములాడలో రాజన్న... ఎమి సూసి వేలిసినావో రాజన్న... ముల్లె మూట సర్దుకుని పిల్ల పాపలతో వస్తున్నాము రాజన్న... సల్లంగా చూడు రాజన్న ...అంటూ పాటలు పాడుకుంటూ వేములవాడకు భక్తులు చేరుకుంటున్నారు. ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు మంగళవారం నుండి ప్రారంభమయ్యాయి.

రాత్రి 9 గంటలకు నిషి పూజ అనంతరం భక్తుల సౌకర్యం కోసం లఘు దర్శన సౌకర్యం కోడే మొక్కుబడులు యధావిధిగా నడువనున్నాయి. రాత్రి 11 గంటల నుండి 1.30 వరకు బుధవారం వేకువజామున గంటల వరకు పట్టణ ప్రజలకు స్వామివారి దర్శన సౌకర్యం ఏర్పాటు చేశారు. బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉదయం 3:30 గంటలనుండి నాలుగు గంటల వరకు ఆలయ శుద్ధి మంగళవాయిద్యాలు,అనంతరం స్వామి వారి సుప్రభాతం జరుగుతుంది. ఉదయం నాలుగు ఇరవై ఐదు నుండి ఆరు గంటల వరకు ప్రాతఃకాల పూజలు, అనువంశిక అర్చకులకు దర్శన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఆలయంలో ఆర్జిత సేవలు రద్దు చేశారు.సాయంత్రం నాలుగు గంటలకు శివదీక్ష తీసుకున్న స్వాములకు దర్శన సౌకర్యం, సాయంత్రం 6 గంటల 5 నిమిషాలకు శ్రీ స్వామివారి కల్యాణ మండపంలో మహాలింగార్చన కార్యక్రమం నిర్వహిస్తారు. రాత్రి 11 గంటల 35 నిమిషాలకు లింగోద్భవ కాలం నందు అంతరాలయంలో ఉన్న స్వామివారికి ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం జరుగుతున్న క్రమంలో భక్తులకు దర్శన సౌకర్యం నిలిపివేస్తారు. బుధవారం ఉదయము సుప్రభాత సేవ మరియు ప్రాతఃకాల పూజ అనంతరం భక్తుల మొక్కుబడుల ఆర్జిత సేవలు ప్రారంభమవుతాయి.

జాతర ఉత్సవాల్లో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూసేందుకు ప్రత్యేక అధికారులను నియమిస్తు వివిధ ప్రాంతాలలో బాధ్యతలను కేటాయించారు. జాతర ఉత్సవాలలో పాల్గొనే భక్తుల వసతి సౌకర్యం కోసం చలువ పందిళ్లను, పెండల్స్ ఏర్పాటు చేశారు. ప్రధాన ఆలయం, అనుబంధ ఆలయాలను విద్యుద్దీపాలతో అలంకరించారు.

తాత్కాలిక బస్టాండ్,బారికేడ్లు, పార్కింగ్ స్థలాల ఏర్పాటు చేశారు. మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేశారు,మంగళవారం నుండి గురువారం వరకు మూడు రోజులపాటు ఆలయ గుడి చెరువు ప్రాంగణంలో శివార్చన సాంస్కృతిక కార్యక్రమాల కోసం ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి అలంకరణ, లైటింగ్, విద్యుద్దీపాలు ఏర్పాటు చేసారు. యాత్రికులు బస చేసే ప్రాంతాలలో మంచినీటి నల్లాలు,చలి వేంద్రాలు ఏర్పాటు చేశారు.భక్తుల సౌకర్యార్థం మొబైల్ టాయిలెట్లు, తాత్కాలిక టాయిలెట్లు ఏర్పాటు చేశారు. నిరంతర విద్యుత్ సరఫరా కోసం జనరేటర్లను సిద్ధంగా ఉంచారు. పారిశుధ్య నిర్వహణపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది.

**పట్టు వస్త్రాల సమర్పించిన మంత్రి పొన్నం**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం సాయంత్రం ఏడు గంటలకు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. రాత్రి 7:30 గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు.

**ఆలయ గుడి చెరువు స్థలంలో శివోహం**

శివరాత్రి జాతరకు వచ్చే భక్తుల కోసం ఆలయ గుడి చెరువులో శివోహం కార్యక్రమాన్ని రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నుండి గురువారం వేకువ జాము వరకు జాతీయ,అంతర్జాతీయ, స్థానిక కళాకారులతో కళా ప్రదర్శనలు నిర్వహించేందుకు వేదికను ఏర్పాటు చేశారు. వేదిక వద్ద ప్రత్యేక విద్యుత్ దీపాల అలంకరణ,భారీ పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేశారు.

**అన్నదాన కార్యక్రమాలు ప్రారంభం**

మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తుల కొరకు వాసవి క్లబ్బు ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. నేడు మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు అల్పాహారం మాత్రమే అందజేస్తమని నిర్వాహకులు తెలిపారు. గురువారం యదవిదిగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తమన్నారు. రాజన్న ఆలయ గుడి చెరువు ప్రాంగణంలో ఆలయం ఆధ్వర్యంలో కూడా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

**భక్తుల సౌకర్యం ఉచిత బస్సులు ప్రారంభం**

జాతరకు భక్తులు సుదూర ప్రాంతాల నుండి వచ్చే వారి కోసం ప్రధాన బస్ స్టాండ్ నుండి ఆలయ గుడి చెరువు వరకు, కోరుట్ల బస్టాండ్ నుండి ఆలయ గుడి చెరువు వరకు భక్తుల ఉచిత రవాణా కొరకు ఆర్టీసీ ఆధ్వర్యంలో 12 బస్సులను ఏర్పాటు చేయగా వాటిని మంగళవారం ప్రభుత్వ విప్పు విప్ అది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాస్ జాతర ఉత్సవ కమిటీ సభ్యులు,ఆలయ ఈవో వినోద్ రెడ్డి ,ఈఈ రాజేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పర్యవేక్షణ**

మహాశివరాత్రి జాతర ఉత్సవాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,ఆలయ ఈవో పర్యవేక్షణలో జాతర ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లా స్థాయి అధికారులు తమకు కేటాయించిన విధుల్లో విధులు నిర్వహిస్తూ సమన్వయంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు పట్టణంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటన్నిటికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అక్కడి నుండి అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.



# కోల్ ఇండియా అపెక్స్ కమిటీ సమావేశం

(ప్రత్యేక ప్రతినిధి/ జనం సాక్షి)



కోల్ ఇండియా అపెక్స్ కమిటీ మంగళవారం సమావేశమైంది. ఈ సమావేశానికి సిఐఎల్ చైర్మన్ పిఎం ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ డైరెక్టర్, బిజినెస్ డెవలప్‌మెంట్ డైరెక్టర్, ఫైనాన్స్ డైరెక్టర్, టెక్నాలజీ డైరెక్టర్, ఇడి కోఆర్డినేషన్, జిఎం అడ్మినిస్ట్రేషన్, జిఎం (ఇ అండ్ టి) డిపి వినయ్ రంజన్, యూనియన్ల వైపు నుండి రామేంద్ర కుమార్ (ఎఐటియుసి), నాథులాల్ పాండే (హెచ్ఎంఎస్), కెఎల్ రెడ్డి (బిఎంఎస్), డిడి రామానందన్ (సిఐటియు), సిఎంఓఐ నుండి సర్వేష్ సింగ్ పాల్గొన్నారు. అన్ని అనుబంధ కంపెనీల సిఎండిలు వర్చువల్ మాధ్యమం ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో, యాజమాన్యం ఉత్పత్తి, ఉత్పాదకత, యంత్రాల వినియోగం మొదలైన వాటి గురించి అజెండా కింద వివరణాత్మక సమాచారాన్ని అందించింది. భవిష్యత్తు ప్రణాళికల గురించి సమాచారం అందించబడింది. సమావేశంలో, ఏఐటీయూసీ నాయకుడు రమేంద్ర కుమార్ పరిమిత సర్టిఫికేట్ హోల్డర్ల కెరీర్ వృద్ధి అంశాన్ని లేవనెత్తారు. దీనిపై యాజమాన్యం – మేము ఈ విషయాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. గ్రాట్యుటీని 20 లక్షల నుండి 25 లక్షలకు, ప్రమాద పరిహారాన్ని 15 లక్షల నుండి 25 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మెడికల్ అన్‌ఫిట్‌నెస్ అంశాన్ని కూడా లేవనెత్తారు. దీనిపై యాజమాన్యం స్పష్టంగా తిరస్కరించింది. దీనిపై పార్లమెంటుకు సమాధానం కూడా పంపామని తెలిపింది. సమావేశంలో అనేక ఇతర అంశాలు లేవనెత్తారు.

## శివరాత్రి ఉత్సావాలకు ఏడుపాయల సిద్ధం

**మెదక్, ఫిబ్రవరి25 (జనంసాక్షి) :** ఏడుపాయల జాతర ఏటా మహాశివరాత్రి సందర్భంగా మూడు రోజుల పాటు వైభవంగా జరుగనుంది. శివరాత్రి కోసం ఇక్కడికి వేలాదిగా భక్తులు రానున్నారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల జాతరకు భారీగా ఏర్పాట్లు చేశారు. ఇక్కడికి వేలాదిగా భక్తులు తరలి రానుండడంతో పెద్ద ఎత్తున ఉత్సవాలు జరుగతాయి. ఏటా మహాశివరాత్రి సందర్భంగా ఏడుపాయలలో జాతర కన్నుల పండువగా నిర్వహిస్తారు. ఈ జాతరను ప్రభుత్వం రాష్ట్ర ఉత్సవంగా నిర్వహిస్తోంది. మహాశివరాత్రి మరుసటి రోజు సంప్రదాయం ప్రకారం వందకుపైగా ఎద్దుల బండ్లు, గుమ్మటాల బండ్లను జాతర ప్రాంగణంలో వూరేగిస్తారు. ఈ బండ్ల వూరేగింపు రసరమ్యంగా సాగుతుంది. మూడో రోజు రథోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయి.

# మహా శివరాత్రికి పటిష్ఠ ఏర్పాట్లు చేయండి

- **దేవాదాయ శాఖ ఉన్నతాధికారులకు మంత్రి కొండా సురేఖ ఫోన్లో కీలక ఆదేశాలు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** మహా శివరాత్రి పండగ పర్వదినం నేపథ్యంలో అన్ని శైవ క్షేత్రాల్లో పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు, అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను మంత్రి కొండా సురేఖ ఎండోమెంట్ శాఖ ఉన్నతాధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మహా శివరాత్రి పర్వదినం జరగనున్న నేపథ్యంలో భక్తుల తాకిడి ఎక్కువగా ఉండే వేములవాడ, కాళేశ్వరం, కీసర రామలింగేశ్వర స్వామి, ఏడుపాయల వన దుర్గ భవానీ అమ్మవారు, రామప్ప, మేళ్ళచెరువు స్వయంభు శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం, చాయా సోమేశ్వర ఆలయం పానగళ్ళు, సోమేశ్వర దేవస్థానం పాలకుర్తి, వెయ్యి స్థంభాల గుడి, మెట్టుగుట్ట దేవాలయం, కాశిబుగ్గ ఆలయం, భద్రకాళి, తదితర దేవస్థానాల్లో అవసరమైన ఏర్పాట్లపై ఉన్నతాధికారుల నుండి మంత్రి కొండా సురేఖ వివరాలు ఆరా తీశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా అన్ని వసతులు కల్పించాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం రుద్రాభిషేకం, సామూహిక బిల్వార్చన, రుద్ర హెూమం, ప్రవచనాలతో పాటు క్యూలైన్ మేనేజ్‌మెంట్, తాగునీరు వసతి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, విద్యుత్ వసతి, వాహనాల పార్కింగ్, ఆరుబయట ప్రదేశాల్లో విద్యుద్దీపాల ఏర్పాటు, చలువ పందిళ్లు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాట్లు తదితర అంశాలపై మంత్రి ఎండోమెంట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని దేవాలయాలను సమన్వయం చేసేందుకు హైదరాబాద్ ఎండో మెంట్ కమిషనరేట్ ఆఫీసులో ప్రత్యేకంగా కంట్రోల్ రూం ఏర్పాటు చేశారా అని, అందుకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. ఎక్కడైనా... ఏదైనా ఇబ్బంది ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

# మత రాజకీయాలు తప్ప బీజేపీకి ఏమీ చేతకాదు

- **ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలమాట ఏమైంది..?**
- **చెప్పుకోవటానికి ఒక్కటైనా ఉందా..?**
- **మతం పేరు లేకుండా బండి ఒక్కమాట మాట్లాడలేదు : సీతక్క**



**హైదరాబాద్, ఫిబ్రవరి25 (జనంసాక్షి) :** మత రాజకీయాలు తప్ప బీజేపీకి ఏమీ చేతకాదని మంత్రి సీతక్క అన్నారు. బీజేపీ టీం ఇండియా, కాంగ్రెస్ పాకిస్తాన్ అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. 11 సంవత్సరాలుగా యువకులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఒకటి కూడా బీజేపీ కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పి జిల్లాకు 200 ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. నిరుద్యోగులకు యువకులకు జవాబు చెప్పుకోక మత రాజకీయాలకు బండి సంజయ్ పాల్పడుతున్నారని ఆగ్రహించారు. చెప్పుకోవడానికి అభివృద్ధి లేదని.. సబ్జెక్టు అంతకన్నా లేదన్నారు. అందుకే బండి సంజయ్ నోరు తెరిస్తే హిందూస్తాన్, పాకిస్తాన్, హిందూ, ముస్లిం తప్ప మరో మాట తెలియదని విరుచుకుపడ్డారు. 'సూటిగా బండి సంజయ్‌ను అడుగుతున్నా... పట్టభద్రులకు మీరేం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు బీజేపీకి లేదు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారు? ఎంత ఉపాధి కల్పించారు? ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మారు. ప్రైవేటీకరణ పేరుతో ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టారు. దేవుని పేరుతో రాజకీయాలు చేసే బీజేపీ... దేవునికి వినియోగించే అగర్బత్తిల మీద కూడా జీఎస్టీ వేసింది. ఉన్నత విద్య మీద 18% జీఎస్టీ విధిస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతుంది. అలాంటి బీజేపీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదు. తెలంగాణ విభజన హామీలు అమలు కాలేదు. ఎన్నికలప్పుడే హిందూ ముస్లిం అని రెచ్చగొడతారు. బండి సంజయ్.. పాకిస్తాన్‌తో పోల్చి భారతదేశం గొప్పతనాన్ని తగ్గించొద్దు. పాకిస్తాన్‌తో పోల్చి దేశాన్ని కించపరచడం తప్ప మీరు దేశానికి చేసింది లేదు. దమ్ముంటే అభివృద్ధి ప్రాతిపదికన ఎన్నికల్లోకి రండి" అంటూ సవాల్ విసిరారు. ట్రైబల్ యూనివర్సిటీ పనులు కూడా మొదలుపెట్టలేనీ అసమర్థ కేంద్ర ప్రభుత్వం అంటూ విమర్శించారు.

## రెడ్డి సామాజికవర్గం సంయమనంతో ఉండాలి

- **నాయకత్వ స్థానంలో ఉన్నాం**
- **ఇతర కులాల నాయకులు విమర్శించినా తప్పుగా తీసుకోవద్దు**
- **టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి విజ్ఞప్తి**



**హైదరాబాద్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** రెడ్డి సామాజిక వర్గం సంయమనంతో ఉండాలని, నాయకత్వ స్థానంలో ఉన్న మనకు ఎంతో ఓపిక అవసరమని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలోని ఇతర కులాలకు చెందిన కొంతమంది నాయకులు ఇటీవల రెడ్డి సామాజిక వర్గం పైన చేసిన విమర్శల్ని తప్పుగా తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీలో నాయకులకు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు చెప్పే హక్కు ఉంటుందని, రెడ్డి సామాజిక వర్గం పైన ఇతర కులాలకు చెందిన కొందరు చేసిన వ్యాఖ్యలను మన తోటి సోదరులు చేసిన వ్యాఖ్యలు గానే భావించాలని, గ్రామాల్లో ఆయా వర్గాలకు సంబంధించిన వాళ్లకు ఎటువంటి సమస్య వచ్చినా ఎటువంటి కష్టం వచ్చినా వారితో కలిసి వారి సమస్యలు వారి కష్టాలు తీర్చడం కోసం పనిచేసిన సామాజిక వర్గం రెడ్డి సామాజిక వర్గమని, ఇన్ని సంవత్సరాలుగా ఆ సామాజిక వర్గం పట్ల ప్రజలు ఇంత ప్రేమ, ఆప్యాయతను చూపిస్తున్నారని తెలిపారు. కొంతమంది చేసిన వ్యాఖ్యలకు బాధపడి, వారిని తప్పుగా అనుకోని కాంగ్రెస్ పార్టీ పట్ల వ్యతిరేక భావన కలిగి ఉండవలసిన అవసరం లేదని కోరారు. కాంగ్రెస్ పార్టీలోకి మధ్యలో వచ్చిన కొంతమంది ఇతర కులాలకు సంబంధించిన నాయకులు, అవగాహన లేకుండా మాట్లాడు తున్నారని, ముందు నుంచి కాంగ్రెస్ పార్టీలోనే ఉన్న ఇతర కులాలకు సంబంధించిన కొంతమంది నాయకులు, ఇటీవల మాట్లాడిన మాటలు మాత్రం కేవలం ఎమోషనల్‌గా మాట్లాడిన మాటలే తప్పా, మన సామాజిక వర్గం పైన వ్యతిరేకతతోనో, ఇంకోరకంగానో మాట్లాడిన మాటలు కాదు అని గుర్తించాలని సూచించారు.

# మహిళలు ఆర్థిక ప్రణాళికతో ఎదగాలి





- **ఆర్బీఐ హైదరాబాద్ డిప్యూటీ జనరల్ మేనేజర్ టి. జగదీష్ కుమార్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** మహిళలు ఆర్థిక ప్రణాళికతో ఎదిగేందుకు బ్యాంకర్లు దోహదపడాలని ఆర్బీఐ హైదరాబాద్ డిప్యూటీ జనరల్ మేనేజర్ టి. జగదీష్ కుమార్ అన్నారు. ఆర్బీఐ ఆర్థిక అక్షరాస్యత వారంలో భాగంగా స్టేట్‌లెవెల్ బ్యాంకర్స్ సమన్వయంతో ఓయూలో 2కే వాకథాన్ నిర్వహించారు. ఈ వాకథాన్‌కు యూనివర్శిటీకి చెందిన విద్యార్థులతో పాటు దాదాపు 400 మంది ప్రముఖులు, అధికారులు, ఆర్‌బిఐ, అనేక ఇతర బ్యాంకుల అధికారులు హాజరయ్యారు. వాకథాన్ తర్వాత జరిగిన సభలో ప్రసంగిస్తూ ఆయన మాట్లాడారు. గృహిణులను లక్ష్యంగా చేసుకుని ఆర్థిక ప్రణాళిక, సేవింగ్స్, రిస్క్ మేనేజ్‌మెంట్ వర్కింగ్ మహిళలను లక్ష్యంగా చేసుకోవడం, మహిళా వ్యాపారవేత్తలను లక్ష్యంగా చేసుకుని వృద్ధి కోసం క్రెడిట్ పొందడం వంటి లక్ష్యాలను ఏర్పరుచుకున్నట్టు తెలిపారు. బ్యాంకర్లు తమ మహిళా కస్టమర్లలో మరింత అవగాహన కల్పించాలని, ఆర్థికంగా స్మార్ట్‌గా మారడానికి, వారి అన్ని ప్రయత్నాలలో అభివృద్ధి చెందడానికి ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడానికి తగిన అప్‌డేట్‌లతో వారిని సన్నద్ధం చేయాలని సూచించారు. ఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్ సీజీఎం రాజేశ్‌కుమార్ మాట్లాడుతూ ఎస్‌బిఐ స్త్రీ శక్తి యోజన, ఎస్‌హెచ్‌జి–బ్యాంక్ లింకేజీల వంటి పథకాల ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలపై ఎస్‌బిఐ ప్రత్యేక దృష్టి సారించిందని, మహిళల పట్ల దృష్టి కేంద్రీకరించాలని ఇతర బ్యాంకులకు విజ్ఞప్తి చేశారు.



R.O.No. :SPL-PP/CL/ADVT/1/2024-25

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి

- **సీఎం రేవంత్‌రెడ్డికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ లేఖ**

**హైదరాబాద్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** జర్నలిస్టుల సమస్యలు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్నాయని, చాలీచాలని వేతనాలతో జీవితాలను అనుభవిస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకోవాల్సిన ఉందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ సూచించారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలపై సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన మంగళవారం లేఖ రాశారు. జర్నలిస్టులకు నాలుగు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉందని, ఇటీవల సుప్రీంకోర్టు తీర్పుతో సమస్య మరింత జఠిలమైందని, ప్రభుత్వాలు మారుతున్నాయి గానీ జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు మాత్రం అందడం లేదని వాపోయారు. వెంటనే జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి రెండేండ్లకోసారి ఇవ్వాల్సిన అక్రిడిటేషన్లు 5నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ ఇవ్వలేదని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో, నిమ్స్ లో తప్ప ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రులు ఈ కార్డులద్వారా సేవలు అందించడంలేదని, నిమ్స్ లో కూడా మందులు బయట నుంచి తెచ్చుకోవాల్సి వస్తోందని, ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ఆరోగ్య పథకాన్ని ప్రవేశపెట్టాలని, వెల్ నెస్ సెంటర్లను బలోపేతం చేయాలని కోరారు. పత్రికా, ఎలక్ట్రానిక్, ఇతర సంస్థల్లో మహిళా జర్నలిస్టులకు తగు సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని, లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు తప్పనిసరిగా ఏర్పాటు చెయ్యాలని కోరారు.

జర్నలిస్టులకు తగిన ఉద్యోగ భద్రత లేదని, వేజ్ బోర్డు అమలుకావడం లేదు. జస్టిస్ గురుభక్షి మతీజియా కమిటీ చేసిన సిఫారసుల మేరకు ఒక ఐఏఎస్ అధికారిని నియమించి అమలు చేసేలా చూడాలని డిమాండ్ చేశారు. తమిళనాడు, కర్నాటక తదితర రాష్ట్రాల్లో అమలులో ఉన్న చట్టాన్ని అధ్యయనం చేసి రాష్ట్రంలో ఈ చట్టాన్ని తేవాలని కోరారు. రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకం ప్రవేశపెట్టాలని, జర్నలిస్టులకు శిక్షణా తరగతులు నిర్వహించాలని, చనిపోయిన జర్నలిస్టులకు రూ.20 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలన, జర్నలిస్టు బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని మీడియాలో నెలకొన్న పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేయడానికి సీనియర్ ఉన్నతాధికారులు, మేధావులు, జర్నలిస్టులతో కమిషన్ వేసి సమస్యలను గుర్తించాలని కోరారు.



# విద్వేష ప్రసంగాల ప్రచారంలో బీజేపీ



రెండోసారి అమెరికాకు డోనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడు అయిన తర్వాత మొత్తం ప్రపంచాన్ని ఆయన గుప్పెట్లో తీసుకోవాలని బెదిరింపులు మొదలుపెట్టారు. 'బ్రిక్స్' దేశాలకు ఆయన ముందు టారిఫ్ల పెంచుతూ బెదిరించారు. ఇప్పుడు మరోసారి డాలర్ విధ్వంసం గురించి మాట్లాడితే 150 శాతం టారిఫ్ పెంచుతాను అని బెదిరిస్తున్నారు. బ్రిక్స్ దేశాలు ఒకప్పుడు అంటే 2023లో రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రతిపాదన ఒకటి తీసుకొని వచ్చారు, డాలర్ కు బదులుగా బ్రిక్స్ దేశాలు తమ సొంత కరెన్సీ లావాదేవీలు చేస్తే బాగుంటుందని ఒక సమావేశం లో పేర్కొన్నారు. ఆ తర్వాత బ్రిక్స్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం కూడా జరిగింది. తర్వాత ఆ టాక్ లేదు. భారతదేశంతో పాటు చైనా, రష్యా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఈజిప్టు ,ఇథియోపియా, ఇండోనేషియా, ఇరాన్ సభ్య దేశాలు బ్రిక్స్ లో ఉన్నాయి. భారతదేశంకు అమెరికా2024 ఎన్నికల్లో 182 కోట్లు ఇచ్చింది అంటాడు, ఒకేసారి ఎవరినో గెలిపించడం కోసం, అంటాడు, మరోసారి ఓటర్లను పెంచడానికి అంటాడు! మొత్తంగా అవమానించే మాటలే ఉంటున్నాయి.

### డాలర్ స్థానంలో బ్రిక్స్ కరెన్సీ!

బ్రిక్స్ దేశాలు డాలర్ స్థానంలో తమ కరెన్సీని తీసుకువచ్చే ఎలాంటి ప్రతిపాదననైనా సహించే లేదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజాగా స్పష్టం చేశారు. ఇప్పటికే ఆయన అమెరికాలో అక్రమంగా ప్రవేశించి ఉంటున్న వారిని గుర్తించి కాళ్లకు చేతులకు బేడీలు, గొలుసులు వేసి వారివారి దేశాలకు పంపిస్తున్నారు. మన ఇండియన్స్ పరిస్థితి కూడా కడుదీనంగా ఉంది. 20,000 మందికి పైగా గుర్తించిన వారిని ఇదే పద్ధతిలో అవమానకరంగా అమెరికా నుంచి ఇండియా కు వాపస్ పంపిస్తున్నారు. అయినప్పటికీ మన విదేశాంగ మంత్రి అయినా, ప్రధానమంత్రి అయిన, ఈ విషయంలో ఒక్క మాట కూడా మాట్లాడలేదు. మొత్తానికి మొత్తంగా అమెరికాలో ఉద్యోగం కోసం, చదువుకు వెళ్లిన వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. మొత్తం అటు ఇజ్రాయిల్-గాజా యుద్ధం ను ఆపించి ఆయన ఘనకార్యం చేసినట్లు ట్రంప్ చెప్పుకున్నారు. అయితే షరతుల ప్రకారం హమాస్, ఇజ్రాయిల్ వద్ద ఉన్న బందీలను పరస్పరం విడుదల చేస్తున్నటువంటి సందర్భంలో అమాస్ ముగ్గురిని శవాలుగా అప్పజెప్పడం ఇప్పుడు పరిస్థితి మొదటికి వచ్చినట్లు అయింది. వారి మరణానికి ఇజ్రాయిల్ కారణమని, వారి దాడిలోనే వారు మరణించారని, హమాస్ పేర్కొంటుంది. దీని తెల్లవారు ఇద్దరు పాలస్తీనా కు చెందిన ఇద్దరు 12,13, ఏండ్ల బాలబాలికలకు, వెస్ట్ బ్యాంక్లో ఇజ్రాయిల్ సైనికులు వీపులో కాల్చి చంపుతారు. మరుసటి రోజు హమాస్ ఓ నలుగురు ఇజ్రాయిల్ బందీలను విడుదల చేస్తుంది. ఏది ఏమైనా పరిస్థితి మళ్లీ ఆందోళనకరంగా మారింది. ఇజ్రాయిల్ను నమ్మే పరిస్థితి లేదు. ఒకవైపు మొత్తం గాజాను ఖాళీ చేయించి అక్కడ ఆక్రమణ చేయాలని ట్రంపు భావిస్తున్నాడు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించి కూడా ఇదే పరిస్థితి ఉంది. ఇంకా భీకరముగా దాడులు కొనసాగుతు న్నాయి. మొత్తంగా ట్రంపు రెండోసారి దేశాధ్యక్షుడు అయిన తర్వాత ఆయనలో చాలా మార్పు వచ్చింది. అయన లో పగ సాధింపు చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. భారతదేశం, అమెరికాకు మధ్యన ప్రతి ఏడాది దాదాపు 2 లక్షల కోట్ల వ్యాపార లావాదేవీల తో రెవెన్యూ వస్తుంది. ఇప్పుడు ఏకా ఎకిన టారిఫ్లని పెంచడం వల్ల లాభాలలో కూడా తేడాలు రాక తప్పదు. ఎగుమతి, దిగుమతుల పరిస్థితి కొంత గందరగోళం అయ్యే పరిస్థితి ఉంది. దీనిపై స్పష్టమైనటువంటి డైలాగ్ లేదు. భవిష్యత్తులో ఉంటుందా, ఉండదా, అనేది కూడా తెలియదు. మన దేశంలో ఉత్పత్తి ఉత్పాదక రంగం చాలావరకు దెబ్బ తిన్నది. తిరిగి ఆ రంగం ని బలోపేతం చేయాల్సినటువంటి అవసరం ఉంది. మన దేశంలోని వనరులను ఉపయోగంలోకి తీసుకొని రావలసినటువంటి అవసరం ఉంది. చాలా రకాల మినరల్స్ మన దేశంలో ఉన్నాయి. బయటకు ఎక్కడికి వెళ్లకుండానే మనం ఇక్కడనే ఉత్పత్తి చేస్తూ మనకు ఉపయోగించుకోవడమే కాకుండా ఇతర దేశాలకు కూడా మనం సరఫరా చేసే పరిస్థితి ఉంది. తద్వారా మనం రెవెన్యూను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంది. ఇప్పటిదాకా లక్షల కోట్లలో డాలర్లను కొనుగోలు చేయడం, అమ్మడం మన కరెన్సీని కొంత పెంచుకోవడం లాంటివి జరుగుతూ వస్తున్నాయి. భవిష్యత్తులో' బ్రిక్స్' దేశాలన్నింటికీ కూడా అమెరికా విధానాల కారణంగా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు బోలెడు కనిపిస్తున్నాయి. బ్రిక్స్ కరెన్సీని అమెరికా అంగీకరించే పరిస్థితి కనబడడం లేదు.


### డాలర్కు విఘాతం కలిగితే!

డాలర్ కు కొంత విగాథం కలిగిన అమెరికా అధ్యక్షుడు ట్రంపు ఊరుకునేటట్టు కనబడుట లేదు. ఇప్పుడున్న పరిస్థితులలో డాలర్కు ప్రత్యామ్నాయంగా బ్రిక్స్ దేశాలు తమ కరెన్సీని అంతర్జాతీయ స్థాయిలో చలామణి చేసే పరిస్థితి కనబడడం లేదు. ఇలాంటి నిర్ణయం ఏదైనా బ్రిక్స్ ఐక్యంగా తీసుకోవాల్సినటువంటి అవసరం ఉంటుంది. నిర్ణయం తర్వాత అందుకు ఎదురయ్యే పరిణామాలను కూడా కలిసికట్టుగా చవిచూడాల్సి వస్తుంది. ఏది ఏమైనా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అహంకారం ను దెబ్బతీయాలంటే బ్రిక్స్ దేశాలు కలిసికట్టుగా గట్టి నిర్ణయంతో ముందుకు సాగాల్సిన పరిస్థితి ఉంది. ఆయా దేశాల ఆర్థిక పరిస్థితి నిజానికి ఏ మాత్రం ఆరోగ్యకరంగా లేదు. ఎక్కడికక్కడ అమెరికా మార్కెట్ ను సైతం ఆక్రమించుకునేటువంటి, శాసించే, పరిస్థితిని తీసుకునివస్తున్నది. దీనిపై కచ్చితంగా ఒక సమావేశం జరగాలి. ఒక నిర్ణయం జరగాలి. బ్రిక్స్ దేశాలకు ఉపశమనం లభించ లేని పక్షంలో పదేపదే అమెరికా బెదిరింపులను భరించాల్సినటువంటి పరిస్థితి భారత్ కు కూడా తప్పే పరిస్థితి లేదు.... ప్రతీ రోజూ భారత్ ను టారిఫ్ కు సంబంధించి, నెగెటివ్ గా మాట్లాడుతూనే, ఉన్నాడు! ఇప్పటిదాకా అయన రెండోసారి ప్రమాణం చేసిన నాటినుంచి 17 సార్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఏదో ఒకటి అంటూనే ఉన్నాడు ! 18 మిలియన్ డాలర్స్ ఇండియా కు ఎందుకు హెల్ప్ చేయాలి , అంటూ మాట్లాడుతాడు! ఏదో రకంగా ఇండియా పై ఒత్తిడి తీసుకుని రావడం అయితే కాదు కదా ? బ్రిక్స్ నుంచి బయటికి ఇండియా రావాలనే ఒత్తిడే అనిపిస్తున్నది!



**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్ 9849328496.**


# అద్భుతం... రాచకొండ వైభవం



రాచకొండ అంటేనే గుట్టలు... గుహలు ... గోపురాలు, అబ్బురపరిచే శిల్పాలతో పాటు కోనసీమ అందాలను మైమరిపించే విధంగా రాచకొండ గుట్టలు దర్శనమి స్తాయి. రాతి కట్టడాలు, కోట గోడలు, గోల్కొండను మైమరిపించే విధంగా అద్భుతంగా ఉంటాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా- రంగారెడ్డి జిల్లాల సరిహద్దు ప్రాంతమైన రాచకొండ ప్రాంతాన్ని 1361లో రేచర్ల పద్మనాయకులు రాజధా నిగా చేసుకుని పరిపాలన కొనసాగించా రు. తెలంగాణలో కాకతీయ రాజుల తర్వాత చెప్పుకోదగ్గ రాజులు రాచకొండ వెలమ ప్రభువులు. వీరినే రేచర్ల పద్మనాయకులు అని పిలిచేవారు. చరిత్రకు తెలిసినంత వరకు వీరు తమ మూల పురుషుడు చెవిరెడ్డి( బేతాళ నాయకుడు) మొదలుకొని క్రీ.శ 1553 మంచి కాకతీయులకు సామంతులుగా నల్లగొండ జిల్లాలోని ఆమనగల్లు. పిల్లలమర్రి ప్రాంతాలను పాలించారు కాకతీయులు క్రీ.శ 1323 లో పథకం అయ్యాక ఓరుగల్లు రాజ్యాన్ని పాలించిన ముసునూరు నాయకులకు సానుకూలంగా ఉన్నారు. కానీ సింగమ నాయుడు క్రీ.శ 1957 తర్వాత అనతి కాలంలోనే సింగమనాయకుడు జల్లిపల్లి యుద్ధంలో మరణించారు. సింగమ కొడుకు అన్న పోతమ నాయుడు క్రీ.శ1361 రాజధాని అమనగల్లు నుంచి "రాచకొండ" కు మార్చాడు. తన తమ్ముడు మాదా నాయకుడిని దేవరకొండలో నియమించారు. వీరి పాలన తెలంగాణ జిల్లాల్లో రాచకొండను రాజధానిగా చేసుకుని దశాబ్దానికి పైగా పాలన కొనసాగింది. రాచకొండ రాజులు పడమర ఉన్న బహమనీ సుల్తాన్ లతో స్నేహం చేసి కోస్తా ఆంధ్రులను రెడ్డి రాజుల ను అణచి వేశారు. అనంతరం కళింగ (ఒరిస్సా) గణపతి రాజులతో స్నేహం చేసి బహుమానం సుల్తాన్ లను ఓడించారు. చివరికి విజయనగరం (కర్ణాటక-ఆంధ్ర) రాజుల తో స్నేహం చేస్తున్న సమయంలో బహుమనీల చేతిలో రాజ్యాన్ని పోగొట్టుకున్నారు. తిరిగి వారి నుంచి క్రీస్తు శకం 1536 లో గోల్కొండ పాలకుడు కులీ కుతుబ్ షా రాచకొండను వశపరచుకున్నారు. క్రీ.శ 1433-60 మధ్య, క్రీ.శ 1475-1503 మధ్యకాలంలో రాచకొండ బహుమనీ సుల్తానుల స్థానిక పాలన కేంద్రంగా ఉంది రాచకొండ గుట్టలు వేలాది ఎకరాల్లో విస్తరించి ఉన్నప్పుడు ప్రధానంగా సంకెళ్లబాయి గుట్ట నుంచి వెళ్లి పాలన కార్యక్రమాలు కొనసాగాయి. చిన్న కృష్ణన్న చాలా ఓపికస్తుడు మేమెంతో ఎంజాయ్ చేస్తున్న మితిమీరితే హద్దుల్లో పెడతాడు అందర్నీ క్షేమంగా ఇంటికి చేరేలా చూస్తాడు. మరొకరు లక్ష్మణ్ ఈ ఏడాది రోడ్డు ప్రమాదం జరగడంతో ఈ ఉత్సవాలకు హాజరు కాలేకపోతున్నాడు. మంచి వ్యక్తిత్వం గల వ్యక్తి ఎట్టి విషయానైన మెట్నకు సరిగ్గా సరితూగేలా వ్యవహరిస్తాడు. ఏడాదికోసారి జరిగే రాచకొండ ఉర్సు ఉత్సవాలకు తప్పనిసరిగా సాధ్యమైనంతవరకు అందరం పాల్గొంటాం. చక్కటి అనుభూతిని ఆనందాన్ని పొందుతాం. ఇక మిగతా వాళ్లంతా వాళ్ల అనుభవాలను, జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ రాచకొండ గుట్టలను, కోనలను, కుంటలను కలియ తిరిగి సాయంత్రానికి దర్గా వద్దకు చేరుకొని రంగుల రత్నం, రింగులాట జాతరలో కనిపించే వాటన్నిటిని ఆస్వాదిస్తూ ఎంజాయ్ చేస్తారు.... పైన వాళ్లంతా ఒక్కొక్కరు ఒక్కో కులం, మేమంతా స్నేహితులం.

*గుండమల్ల సతీష్ కుమార్, 94931 55522.*

# ర్యాట్ కోల్ మైనింగ్ జీవితాలు





దేశంలోని నిషేధిత బొగ్గుబావుల్లో సైతం స్మగ్లర్లు, రాజకీయ నాయ కుల అం డదండలతో మైనార్టీ తీరని బాలురు, యువకులు మరోవైపు 40-50సం.లు పైబడినవారితోనూ పనులు చేయిస్తున్నారు. మేఘా లయలోని జైం తియా బొగ్గగనులు అనుమతి లేకుండా 2019 వరకు నడిచాయి. ఇంకా దేశంలో అక్కడ దక్కడ ఈ మైనింగ్ ఇంకా కొంత దొంగ చాటుగా కొంత బహిరంగంగా, నడుస్తూ తూనే ఉంది. 2018 లో ఈస్ట్ జైయంతియా గనిలో ప్రమాదం జరిగి ఆరు గురు కార్మికులు మృ తిచెందారు. ఈ ఆరుగురిని అస్సాంకు చెందిన వారి గా గుర్తిం చారు. ఈ గని కూడా అనుమతి లేకుండా నడుస్తున్నది. బొగ్గును ఈ గనుల నుంచి ఉత్పత్తి చేయడం కోసం తక్కువ కూలీకి మొత్తం కుటుంబాలనే చుట్టుపక్క గ్రామాల నుంచి తరలించారు. ఈ ప్రాంతా న్ని జైంతియా హిల్స్ అని పిలుస్తారు. ర్యాట్ హెూల్ బొగ్గు బావుల్లో మైనర్ బాలురు చికితిపోతున్నారు. వారి బాల్యానికి భరోసా లేకుండా పోతోంది. ర్యాట్ హెూల్ మైనింగ్ను నిషేదించినప్పటికీ మేఘాలయలో ఇంకా ఈ ర్యాట్ట్ హెూల్ మైనింగ్ కొనసాగుతూనే ఉంది.

### మైనింగ్ వెనుక బొగ్గు స్మగ్లర్లు! రాజకీయ నేతలు!

అక్రమ బొగ్గు రవాణాకు అలవాటు పడ్డ బొగ్గు స్మగ్లర్లు, రాజ ఖత్రీయులు దీనిని కొనసాగిస్తూనే ఉన్నారు. గ్రీన్ కోర్ ట్రిబ్యూనల్ కూడా ర్యాట్ హెూల్ మైనింగ్ను నిషేదించాలని పేర్కొనడం జరిగింది. అయినా మేఘాలయలోని ఈస్ట్ జైంతియా హిల్స్లో ఈ ర్యాట్ హెూల్ మైనింగ్ అక్కడక్కడ కొనసాగుతూనే ఉంది. ర్యాట్ హెూల్ మైనింగ్ (ఎలుక సొరంగం) కారణంగా 2018లో 15 మంది మైనార్టీ దాటని బాల కార్మికులు మరణించిన దాఖళాలున్నాయి. వీరిని బతికించడం కోసం ప్రయత్నం చేసి విఫలమయ్యారు. 2018 డిసెంబరు 13న గనిలోకి వెళ్లిన 15 మంది బాలకార్మికులను కాపాడడం కోసం ఎన్డీఆర్ ఎఫ్ సిబ్బంది, ఇతర రెస్క్యూ టీంలు ప్రయత్నం చేశాయి. దాదాపు 30 రోజులు ఈ రెస్క్యూ జరిగింది. అప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రితో సహా సుప్రీం కోర్టు కేంద్రాన్ని కూడా, వారిని కాపాడాలని ఆదేశించడం జరిగింది. అనుమతి లేని ఈస్ట్ జైంతియా హిల్స్ గనిలో ఈ ప్రమాదం సంభవించింది. అనుమతి లేకుండా పదుల సంఖ్యలో మేఘాలయలో బొగ్గగనులు, బొగ్గు ఉత్పత్తి చేసిన దాఖలాలున్నాయి. అక్కడ నుంచి బొగ్గును బంగ్లాదేశ్కు తరలించారు. 70 ఫీట్ల లోతులో చిక్కుకున్న వారిని వెలికితీయ లేని పరిస్థితి అప్పుడు ఏర్పడింది. 25 నుంచి 100 హార్స్పవర్ మోటర్లను పెట్టి నీటిని బయటకు తోడారు. షిల్లాంగ్ నుంచి 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ర్యాట్ హెూల్ మైనింగ్లో రూ. 64 కోట్ల విలువగల బొగ్గు ఉన్నట్లు అంచనా ఉంది.

### దొర్లుకుంటూ వెళ్లాలి!

మనిషి బోర్లా పడుకుని దొర్లుకుంటూ 3 నుంచి 4 ఫీట్లు మాత్రమే ఎత్తు ఉండే ర్యాట్ హెూల్ గనిలోనికి వెళ్లాల్సి ఉంటుంది. ర్యాట్ హెూల్ మైనింగ్ అని లోకల్గా దీనికి పేరుంది. ఒక్కసారికి ఒక్కరు మాత్రమే లోపల పని స్థలానికి ఇందులో దొర్లుకుంటూ వెళ్లాల్సి ఉం టుంది. ఎలుకల మాదిరిగా పాకాల్సి ఉంటుంది. ర్యాట్ హెూల్ అనేది స్థానిక పేరు మాత్రమే అంటారు. కానీ అందరూ అదే పేరును వాడు తారు. మంచినీటి బావిని మాదిరిగా ఈ గనిని తవ్వుతూంటారు. వంద ల సంఖ్యలో మైనార్టీ తీరని పిల్లలు ఇందులో పనిచేస్తూ ఉంటారు. వారిని ఈ గనిలోకి పంపి వెదురుబుట్టల్లో బొగ్గును బయటకు తీసుకువస్తుం టారు. కొన్ని చోట్ల టబ్బులను కూడా వాడతారు.

### షాఫ్ట్ షింకింగ్ గనులు

వాస్తవానికి షాఫ్ట్ సింకింగ్ (పింజర) బొగ్గు బావులుగా కూడా వీటిని పిలుస్తారు. పర్యావరణానికి కూడా వీటి వల్లా పెద్ద ఎత్తున విఘాతం కలుగుతున్నది. ప్రపంచంలో బొగ్గుబావులకు సబంధించి నీరు చేరుకొని భారి ప్రమాదాలు జరిగిన సంఘటనలు పరిశీలిస్తే విదేశాలలోనే ఇవి ఎక్కువగా కనిపిస్తాయి. 1942లో చైనాలోని హ్యాంగ్ కేకో గనిలో జరిగిన ప్రమాదంలో 1549 మంది నీటిలో చిక్కుకొని మరణించారు. 1913లో బ్రిటన్లో జరిగిన ప్రమాదంలో 439 మంది మరణించారు. రష్యా, పోలాండ్, యూఎస్ లో కూడా ప్రమాదాలు భారీగా జరిగిన ధాఖలాలున్నాయి. చైనాలో ఇప్పటికి జరుగుతూనే ఉంటాయి. పోలాం డ్లోనూ ఇటీవల భారీ ప్రమాదం జరిగి ప్రాణ నష్టం జరిగింది. భారతదేశంలోని ధన్బాద్ వద్ద చాస్నాల గనిలో నీరు చేరి 1975లో 372 మంది కార్మికులు మరణించారు. 1958లో చిలుపూరి గనిలో ప్రమాదం జరిగి 300 మంది, 1965లో ధన్బాద్లో జరిగిన ప్రమాదంలో 265 మంది, 1995లో ఝరియాలో జరిగిన ప్రమాదం లో 64 మంది మరణించిన దాఖళాలున్నాయి. తెలంగాణలోని గోదావరిఖని వద్ద గనిలో జరిగిన ప్రమాదంలో 2003లో 17 మంది మృత్యువాత పడ్డారు. 2018లో ఛత్తిసఘడ్ రాజ్మహల్ గనిలో జరిగిన ప్రమాదంలో 18 మం ది మరణించారు. కోట్ల గ్యాలన్ల నీటి కింది మేఘాలయలోని జైంతియా గనిలో 15 మంది మైనార్టీ తీరని బాలురు గల్లంతయ్యారు. 1989 ప్రాంతంలో మహావీర్ కాలరీలో ఇలాగే 49 మంది నీటిలో చిక్కుకపోగా వారిని వెలికి తీసిన దాఖళాలున్నాయి. ఆ రెస్క్యూ ఆపరేషన్ను ప్రపంచంలోని అత్యుత్తమ ఆపరేషన్గా పేర్కొనడం జరిగింది. అందులో పాల్గొన్న సిబ్బందికి అవార్డులు, రివార్డులు కూడా ఇచ్చారు

### 227 సంవత్సరాల చరిత్ర!

227 సంవత్సరాల బొగ్గుగనుల చరిత్ర భారతదేశానికి ఉంది. విద్యుత్ ఉత్పత్తి కోసం బొగ్గును వెలికితీయడం జరుగుతోంది. 74 శాతం దేశం లో థర్మల్ విద్యుత్ తోనే వెలుగులు అందుతున్నాయి. 2020 నాటికి దేశంలోని బొగ్గు అవసరాలు వెయ్యి మిలియన్ టన్నులు దాటాయి. ప్రస్తుతం కోల్ ఇండియాలో, ఇటు సింగరేణి ఆధ్వర్యంలో కొన్ని ప్రైవేటు గనుల నుంచి 800 మిలియన్ టన్నుల వరకు బొగ్గును ఉత్పత్తి చేయడం జరుగుతుంది. 200 మిలియన్ టన్నుల బొగ్గును విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. దీని విలువ రూ. 1,75,000 కోట్లు ఉంటుంది. ఈ దిగుమతిని ఆపాలనే నెపంతో కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకులను వేలం ద్వారా ప్రైవేటికరించే ప్రణాళికకు శ్రీకారం చుట్టింది. మైనింగ్, ప్లానింగ్, లీజ్ లాంటి కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని బొగ్గు శాఖ పర్యవేక్షణలో ఇవన్నీ జరుగుతు న్నాయి. 110 సంవత్సరాల కు పైగా ఝూరండ్ లోని ఝరియా బొగ్గు బావులలో మంటలు ఇప్పటికి చెలరేగుతూనే ఉన్నాయి. రైల్లే లైన్లను, జాతీయ రహదారులను షిఫ్ట్ చేయడం జరిగింది. కాని అక్కడ ఈ గనుల వల్ల ఇబ్బంది పడతున్న ప్రజల జీవితాలను మాత్రం మార్చలేక పోయారు. దీనిపైన కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు తీసుకున్న చర్యలేవి లేవు. మేఘాలయ లోని ఈస్ట్ జైంతియా హిల్స్ గనుల్లాంటివి ఎన్నో ప్రస్తుతం కొనసాగుతూనే ఉన్నాయి.

### టెకేదార్ల గుత్తాధిపత్యం!

వందల సంఖ్యలో బొగ్గుబావులు విస్తరించిన గోదావరి తీరంలో, పలు రాష్ట్రాల్లో ఇప్పటికి అవినీతి, అక్రమాలు, టేకేదార్ల గుత్తాధిపత్యం కొనసాగుతూనే ఉంది. ర్యాట్ హెూల్ మైనింగ్ మీద నిఘాపెట్టి సంపూర్ణంగా బందు చేయాల్సిన అవసరం ఉంది. ఆయా ప్రాంతాల్లో ఇందులో పనిచేస్తూ వేరే ఉపాధిలేక ,చదువులకు అవకాశాలు లేక ఇబ్బంది పడుతున్న తప్పనిసరి పరిస్థితులలో ఇందులో పనిచేస్తున్న బాల బాలికలను, కుటుంబాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై, ప్రజాప్రతినిధులపై ఉంది. కేవలం ఆదేశాలకు పరిమితం కాకుం డా భౌతికంగా ఆయా ప్రాంతాలను పరిశీలించి అత్యంత దారుణమైన అక్కడి కదుదీనమై వారి కుటుంబ పరిస్థితులను మెరుగుపర్చాల్సిన బాధ్యతను విస్మరించరాదు. ర్యాట్ హెూల్ మైనర్ లను శ్రీశైలం ఎడమ కాలువ సొరంగంలో చిక్కుకున్న 8 మందిని కాపాడడానికి రప్పించిన నేపథ్యంలో ర్యాట్ హెూల్ మైనింగ్ వెనక కొన్ని సత్యాలను తెలుసుకు నడానికి ఈ వ్యాసం రాయడం జరిగింది !



**ఎండి.మునీర్ సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు, 9951865223,**



ఉదయం లేచింది మొదలు, రాత్రి పడుకునే వరకు సోషల్ మీడియాలోనే గడిపేస్తున్నారు.పల్లెల నుంచి పట్టణాల వరకు, చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతీ ఒక్కరూ సోషల్ మీడియాకు అడిక్ట్ అవుతున్న రోజులివి. స్మార్ట్ ఫోన్ వినియోగం విపరీతంగా పెరిగిపోవడం, ఇంటర్నెట్ ఛార్జీలు అందుబాటులోకి రావడంతో ప్రతీ ఒక్కరూ సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నారు. ఉదయం లేచింది మొదలు, రాత్రి పడుకునే వరకు సోషల్ మీడియాలోనే గడిపేస్తున్నారు.స్మార్ట్ ఫోన్ చేతిలో ఉంది కదా అని ఏది పడితే అది పోస్ట్ చేయకూడదని టెక్ నిపుణులు చెబుతున్నారు.సోషల్ మీడియా కొన్ని సంవత్సరాలుగా విస్తరించింది.యువతరానికి వార్తల వనరుగా ప్రజలను అనుసంధానించే డిజిటల్ ఫోరమ్ నుండి పరిణామం చెందింది

# సోషల్ మీడియా వాడకం లాభమా... నష్టమా?

పిల్లలు మొదులుకొని పెద్దల వరకు ప్రతి ఒక్కరు వారి సెల్ ఫోన్ల ద్వారానే ప్రపంచంలో జరిగే ఎటువంటి విషయాలను తెలుసుకుం టున్నారు. అందులో మంచివి ఉన్నాయి. చెడ్డవి ఉన్నాయి. ఆంద్రా యిడ్ ఫోన్ లలో వివిధ రకాల యాప్ల ద్వారా సోషల్ మీడియాలో ఏం జరుగుతుంది అనే విషయాన్ని తెలుసుకోవచ్చు. సోషల్ మీడియా ఒక కీలకమైన శక్తిగా నిలుస్తుంది. ఇది మనం ఎలా కమ్యూనికేట్ చేస్తామో, దీంతో ఎలా పని చేస్తామో మరియు కనెక్ట్ అవుతామో మనకు తెలియదు. మనకు తెలియకుండానే దానికి కనెక్ట్ అవుతాం. విద్యార్థులు, యువత, పెద్దలు, ఉద్యోగులు, ఎక్కువ గా ఉపయోగించే వాట్సాప్, ఫేస్ బుక్, ఎక్స్, ఇంస్టాగ్రామ్, టెలిగ్రా మ్, స్కైప్ వంటి వాటిని ఎక్కువగా వినియోగిస్తున్నారు. అయితే ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా వాడకం వల్ల సైబర్ స్టాకింగ్, సైబర్ బెదిరింపు, ట్రోలింగ్ వంటి వాటికి గురికావచ్చు. ఇది ఒత్తిడి, ఆందోళన మరియు నిరాశకు దారితీస్తుంది. సోషల్ మీడియా లో కొత్త వార్తలు, కంటెంట్, ఆన్లైన్ గేమ్లు, ఉత్సాహం మరియు వినోదంతో పిల్లలని వ్యసనపరుస్తున్నది. నిరంతరం ఎక్కువ గా ఉపయోగించడం వల్ల శారీరక మరియు మానసిక ఆరోగ్య సమస్య లు తలెత్తుతాయి. అవసరం ఉన్నా లేకున్నా ప్రస్తుతం సమాజంలోని వ్యక్తులు తరచుగా సోషల్ మీడియా సైట్లను నిరంతరం తనిఖీ చేసి, వివిధ రకాల వీడియోలను కంటెంట్లను చూడడం, చదవడం జరుగుతుంది. మీరు ఆన్లైన్లో లేకపోతే ఏదైనా మిస్ అవుతారనే ఆలోచన మీ మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. సోషల్ మీడియా అనేది ప్రజలు వ్యక్తిగత చిత్రాలు మరియు సమాచారాన్ని పంచుకునే వేదికగా మారింది. ప్రజల ఆమోదం మరియు ప్రశంసలను కోరుకుంటుంది, ఇది స్వీయ-ఇమేజ్ సమస్యలకు దారితీస్తుంది. ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ మరియు లింక్డ్ఇన్ వంటి ప్లాట్ఫామ్లు మన దైనందిన జీవితాల్లో సజావుగా కలిసిపోయాయి. కేవలం సాధనాల కంటే ఎక్కువగా మారాయి. అవి ఇప్పుడు మన ప్రపంచ సంస్కృతికి కేంద్రంగా ఉన్నాయి. వాటిని విస్తృతంగా ఉపయోగించడం జరుగుతుంది. సోషల్ మీడియా బ్రాండ్ అవగాహనను పెంచుతుంది మరియు మీ వెబ్సైట్కు మరింత ఆకర్షిస్తుంది. ఉదాహరణకు, మీ వెబ్సైట్లో ఉంచబడిన ట్యుటోరియల్స్, వీడియోలు, బ్లాగ్ పోస్ట్లు లేదా ఇతర మాధ్యమాలను షేర్ చేయడం వల్ల ఈ పోస్ట్లు మరింత ఎక్స్పోజర్ పొందడానికి సహాయపడతాయి. సోషల్ మీడియా కంపెనీ పనితీరును విశ్లేషించి, ఉత్పాదకతను ఎలా మెరుగుపరచాలో తెలుసుకోవచ్చు. ఇంటర్నెట్ యొక్క నాటకీయ పెరుగుదల సోషల్ మీడియా ప్రభావాన్ని రూపొందించడంలో ముఖ్యమైన పాత్ర పోషించింది. ప్రపంచవ్యాప్తంగా 4.2 బిలియన్ల క్రియాశీల వినియోగ దారులతో, ఇది ఇప్పుడు మన దైనందిన జీవితంలో ఒక భాగ మైంది. నిద్ర సమస్యలు, ఒత్తిడి, ఆందోళన, మానసిక కల్లోలం వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. నిరాశ, ఒంటరితనం, స్వీయ-హాని, ఆత్మహత్య ఆలోచనలు వచ్చే ప్రమాదం ఉంది. జీవితం లేదా ప్రదర్శన గురించి అసమర్థత వంటి ప్రతికూల అనుభవాలు వచ్చే ప్రమాదం ఉంది. సైబర్ బెదిరింపులు సైబర్ బెదిరింపులకు గురయ్యే ప్రమాదం ఉంది. గోప్యతా సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. తప్పుడు సమాచారం త్వరగా వ్యాప్తి చెందే ప్రమాదం ఉంది. 2000ల మధ్యలో ఫేస్బుక్, యూట్యూబ్, ట్విట్టర్ల పరిచయం నుండి 2010ల మధ్యలో ఇన్స్టాగ్రామ్, స్నాప్చాట్ మరియు టిక్టాక్లను ప్రవేశపెట్టిన రెండవ దశ ప్లాట్ఫారమ్ల వరకు, సోషల్ మీడియా ప్రతిచోటా ఉంది. రాజకీయాలను గణనీయంగా ప్రభావితం చేసింది. ఈ రోజుల్లో, చాలా మంది ప్రజలు వాటి ద్వారానే వార్తలను పొందుతున్నారు. కొన్నిసార్లు సాంప్రదాయ మాధ్యమాల కంటే ముందే రాజకీయ మరియు ఇతర వార్తలను యాక్సెస్ చేయడానికి ఈ మాధ్యమం సులభమైన మార్గం. పల్లెల నుంచి పట్టణాల వరకు, చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతీ ఒక్కరూ సోషల్ మీడియాకు అడిక్ట్ అవుతున్న రోజులివి. స్మార్ట్ ఫోన్ వినియోగం విపరీతంగా పెరిగిపోవడం, ఇంటర్నెట్ ఛార్జీలు అందుబాటులోకి రావడంతో ప్రతీ ఒక్కరూ సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నారు. ఉదయం లేచింది మొదలు, రాత్రి పడుకునే వరకు సోషల్ మీడియాలోనే గడిపేస్తున్నారు. ఏం తిన్నారు, ఎక్కడికి వెళ్లారు, ఏం చేస్తున్నారు.? ఇలా ప్రతీ విషయాన్ని ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో పోస్ట్ చేసే వారి సంఖ్య పెరుగుతోంది. వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సోషల్ మీడియా సైట్స్లో తమ అప్డేట్స్ను అప్డేట్ చేసేస్తున్నారు. అయితే స్మార్ట్ ఫోన్ చేతిలో ఉంది కదా అని ఏది పడితే అది పోస్ట్ చేయకూడదని టెక్ నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల దుష్ప్రభావాలు ఎదుర్కోక తప్పదని చెబుతున్నరు. ఇంతకీ సోషల్ మీడియాలో ఎట్టి పరిస్థితుల్లో షేర్ చేయకూడని అంశాలు ఏంటో ఇప్పుడు చూద్దాం. డీప్ఫేక్ వీడియోలు వంటి భయానక పరిస్థితులు ఉన్న ప్రస్తుత రోజుల్లో పర్సనల్ ఫొటోలను ఎట్టి పరిస్థితుల్లో షేర్ చేయకూడదు. డీపీలుగా కూడా మీ వ్యక్తిగత ఫొటోలు పెట్టుకోకపోవడమే మంచిది. ఈ ఫొటోలను సేకరించి కొందరు ఫేక్ వీడియోలు తయారు చేసి, బ్లాక్ మెయిల్ చేసే ప్రమాదం ఉందని గుర్తించాలి. ఇక కొందరు ఎక్కడికి వెళ్తున్నారో ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. అయితే దీనివల్ల మీరు ఇంట్లో లేరన్న విషయాన్ని దొంగలకు మీరే చెప్పినట్లు అవుతుంది. కాబట్టి ఇలాంటి వ్యక్తిగత విషయాలను ఎప్పటికీ షేర్ చేసుకోకూడదు. బ్యాంక్ అకౌంట్స్కు, ఇతర వ్యక్తిగత అవసరాలకు వాడుకునే ఈ-మెయిల్ ఐడీని ఎట్టి పరిస్థితుల్లోనూ సోషల్ మీడియా సైట్స్లో షేర్ చేయకూడదు. ఒకవేళ సోషల్ మీడియా అకౌంట్స్కు ఈమెయిల్ ఐడీ ఇవ్వాల్సి వస్తే.. మరో మెయిల్ ఐడీని క్రియేట్ చేసుకోవాలి. ఇక కొందరు సోషల్ మీడియాలో తమ ఫోన్ నెంబర్లను షేర్ చేసుకుం టుంటారు. అయితే ఇలా వ్యక్తిగత ఫోన్ నెంబర్లను సోషల్ మీడియా లో పోస్ట్ చేయడం ద్వారా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. కాబట్టి ఫోన్ నెంబర్ను ఎట్టి పరిస్థితుల్లో షేర్ చేయకూ దదు. ఇక సోషల్ మీడియాలో మీ ఇంటి అడ్రస్ను కూడా ఎట్టి పరిస్థితుల్లో తెలియజేయకూడదు. తెలిసో తెలియకో మీరు చేసే ఈ తప్పు వల్ల ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. ఇక చిన్నపిల్లల ఫొటోలను సైతం వీలైనంత వరకు సోషల్ మీడియాలో షేర్ చేయకూడదని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల మీ పిల్లల భద్రతను మీరే ప్రమాదంలోకి నెట్టేసినట్లు అవుతుంది. కాబట్టి ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. మీరు పనిచేస్తున్న కంపెనీకి సంబంధించి మీ అభిప్రాయాలను సోషల్ మీడియాలో షేర్ చేయకూడదు. మరీ ముఖ్యంగా నెగెటివ్ అంశాలను ప్రస్తావిస్తూ పోస్టులు పెట్టకూడదు దీనివల్ల మీ కెరీర్పై ప్రతికూల ప్రభావం పడుతుంది. స్నేహితులతో కలిసి గడిపిన పార్టీలకు సంబంధించిన ఫొటోలను కూడా సోషల్ మీడియాలో షేర్ చేయకూడదు. మరీ ముఖ్యంగా మీ వ్యక్తిగత పార్టీల ఫొటోలను అస్సలే పంచుకోకండి.



**డాక్టర్ మోటె చిరంజీవి సామాజికవేత్త, విశ్లేషకులు సెల్ : 9949194327**

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు..

- ఎన్నికల బందోబస్తుకు 300 మంది పోలీసులు
- అమలులో ఉన్న 163 బీఎన్ఎస్ఎస్ యాక్ట్ (144 సెక్షన్)
- ఓటరు కానీ వారికి పోలింగ్ కేంద్రం వద్దకు అనుమతి లేదు
- ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**సూర్యాపేట ప్రతినిధి, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** ఈ నెల 27న జరగనున్న ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పటిష్ఠమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికల సామాగ్రికి రక్షణ, పోలింగ్ కేంద్రాల వద్ద ప్రణాళిక ప్రకారం విధులు నిర్వర్తించాలని పోలీస్ సిబ్బందికి అధికారులకు సూచించారు.ఎన్నికల సామాగ్రి తరలించడం, వాటికి రక్షణ కల్పించడం పోలీసుల ప్రాథమిక విధి అని, మార్గంలో అన్ని స్థితిగతులు పరిశీలించాలన్నారు. ఇబ్బందులు వస్తే అధికారులకు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారులకు సమాచార ఇవ్వాలని అన్నారు. పోలింగ్ బూత్ ల వద్ద ఓటర్లు క్యూ లైనులో ఉండాలని అన్నారు.పోలీసులు పోలింగ్ బూత్ అధికారి అనుమతి లేకుండా బూత్ లోకి వెళ్ళవద్దని సూచించారు.ఇతరులను పోలింగ్ బూత్ లోకి అనుమతించద్దని పేర్కొన్నారు.జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో మొత్తం 23 పోలింగ్ కేంద్రాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు.దీనికి సంబంధించి 300 మంది పోలీసు సిబ్బంది విధుల్లో ఉన్నట్లు తెలిపారు. ఆయుధ పహారాలో పోలింగ్ సామాగ్రిని తరలించడం జరుగుతుందన్నారు.





7 రూట్లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని, 23 స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, 8 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ బూత్ ల వద్ద స్టాటిస్టికల్ సిబ్బంది ఉంటారని చెప్పారు. సీసీ కెమెరాలతో పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. పౌరులు, ఓటర్లు నియమ నిబంధనలు పాటించాలని కోరారు.ఓటరు గుర్తింపు కార్డు వెంట తీసుకురావాలని, ఎన్నికల సిబ్బందికి సహకరించాలని అన్నారు.ఎవరూ తగాదాలు పెట్టుకోవద్దని, బయట ప్రచారం చేయవద్దని, సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు పోలింగ్ బూత్ లోకి అనుమతి లేదని గ్రహించాలన్నారు. 163 బీఎన్ ఎస్ఎస్ సెక్షన్ (144సెక్షన్) అమలులో ఉన్నందున, పోలింగ్ బూత్ వద్ద 100 మీటర్ల, 200 మీటర్ల పరిధిలో ఎన్నికల నియమావళి ప్రకారం ఆంక్షలు ఉంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేయాలని కోరారు.

# ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- ఆటోలకు త్వరలో నంబర్ కోడ్
- ప్యాసింజర్ల దగ్గర ఎక్కువ డబ్బులు వసూలు చేయరాదు.
- ప్యాసింజర్లను పరిమితికి మించి ఆటోలో ఎక్కించుకోరాదు.
- ఎస్పి యోగేష్ గౌతం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** ఆటో డ్రైవర్లు రోడ్డు నియమాలు పాటించాలని జిల్లా ఎస్పి యోగేష్ గౌతం అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆటో డ్రైవర్లకు మంగళవారం సాయంత్రం ఎస్పీ యోగేష్ గౌతమ్ తన కార్యాలయంలో కౌన్సిలింగ్ ఇచ్చారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రతి ఒక్క ఆటో డ్రైవరు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించా లని సూచించారు.అలాగే ప్యాసింజర్ల వద్ద ఎక్కువ చార్జ్ తీసుకోవడం జరుగుతుందని నా దృష్టికి వచ్చినందున ప్రతి ఒక్కరూ జిల్లా కేంద్రంలో ఒకే రేటు పై డబ్బులు తీసుకోవాల ని సూచించారు. ఇకనుండి త్వరలో ప్రతి ఒక్కఆటోకు ఆటో కోడ్ నెంబర్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఆటోలలో స్కూల్ పిల్లల్ని లేదా ప్యాసింజర్లను, కూలీలను పరిమితికి మించి ఎక్కించుకోరాదని సూచించారు.ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ తప్పకుండా యూనిఫామ్ ధరించాలని, సరఫ్ బజార్ తో పాటు పట్టణంలోని రద్దీ గల ప్రాంతాలలో ఎక్కడ రోడ్డుపై ఆటోలు ఆపి ట్రాఫిక్ ఇబ్బంది



కలిగించరాదని సూచించారు.టౌన్ లో రాష్ డ్రైవింగ్ చేయ రాదని, ప్రయాణికులను సుర క్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని వారికి తగిన గౌరవం ఇవ్వాలని సూచించా రు.అదేవిధంగా డ్రైవర్లకు టౌన్ లో డ్రైవింగ్ చేసే సమ యంలో ఏమైనా సమస్యల ఉన్నాయని అడిగి తెలుసు కున్నారు. వారు సరప్ బజార్ రోడ్ కి వెళ్లడానికి అనుమతి ఇవ్వాలని ఎస్పిని కోరారు.ఎస్పీ అందుకు సరఫ్ బజార్ వన్ వే చేయడం జరుగు తుందని ఎవరైనా వెళ్లాల నుకుంటే ఓల్డ్ బస్ స్టాండ్ నుంచి సరఫ్ బజార్ రోడ్లోకి వెళ్లవచ్చు కానీ మెయిన్ చౌక్ నుండి సరఫ్ కి వెళ్లడా నికి వీల్లేదని సూచించారు. వన్ వే ఆ రూట్లో వెళ్లడానికి అవకాశం ఇచ్చినందున ఎస్పీకి ఆటో డ్రైవర్లంత కృతజ్ఞత తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐ శివ శంకర్,ఆర్టీవో మేఘ గాంధీ, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పన్నుల వసూళ్ళలో నిర్లక్ష్యాన్ని సహించను

**వనపర్తి, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి, నల్ల పన్నుల వసూళ్లపై ఏమాత్రం నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హెచ్చరించారు. వేగంగా లక్ష్యాలను సాధించాలని మున్సిపల సిబ్బందికి సూచించారు. మంగళవారం వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో జంగిడిపురం ప్రాంతంలో పర్యటించిన కలెక్టర్, మున్సిపాలిటీ సిబ్బంది టాక్స్ వసూలు చేస్తున్న తీరును పరిశీలించారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ప్రాపర్టీ, నల్లా పన్నుల వసూళ్ల వేగం పెంచాలని, ఈ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించడానికి వీల్లేదని సూచించారు. బ్లాక్ ల వారీగా పన్నువసుల కోసం నియమించిన సిబ్బందికి పకడ్బందీగా శిక్షణ ఇచ్చి వేగంగా పన్నులు వసూలు అయ్యేలా చూడాలని ఆదేశించారు. నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా పన్నుల వసూళ్లపై పనిచేయాలన్నారు. బిల్ కలెక్టర్లు, సిబ్బంది ఉదయం 7




గంటలకు పురపాలక కార్యాలయంలో హాజరు వేసి క్షేత్రస్థాయిలో విధులకు హాజరై పన్నుల వసూలు మొదలు పెట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో పన్ను వసూళ్ల కోసం వెళ్లే సిబ్బంది వద్ద తప్పనిసరిగా అత్యధిక బకాయిలు ఉన్న వారి జాబితా ఉండాలని సూచించారు. పేమెంట్స్ ఏ విధంగా తీసుకోవాలని విషయంపై వారికి అవగాహన కల్పించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. బకాయిలు ఉన్నవారికి నోటీసులు పంపించాలని పోస్ట్ ద్వారా, మరియు డోర్ టు డోర్ వెళ్లినప్పుడు కూడా నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బల్క్ మెసేజ్ ల ద్వారా కూడా బకాయిదారులకు పన్ను చెల్లింపు పై సందేశాలను పంపించాలని సూచించారు. అదేవిధంగా, అన్ని బ్లాక్లలో పన్నువసుళ్ళకై ప్రత్యేక క్యాంపులు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బందిని పనితీరును సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని చెప్పారు. ఇక పురపాలక పరిధిలో నల్లచెరువు ట్యాంక్ బండ్ సుందరీకరణ, అభివృద్ధి పనుల కోసం వేగంగా టెండర్లను పిలిచి గ్రౌండింగ్ స్టార్ట్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకి ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఇతర పురపాలక సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నాణ్యమైన సరుకులతో వంట చేయాలి

- జిల్లా కలెక్టర్ మను చౌదరి
- పాలమాకుల గ్రామంలోని ఎస్సీ బాలుర హాస్టల్ ఆకస్మికంగా తనిఖీ



**నంగునూరు, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** హాస్టల్లో నాణ్యమైన సరుకులతోనే ఆహారం వండి వడ్డించాలని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి అధికారులను ఆదేశించారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. 93 మంది విద్యార్థులు గల ఈ హాస్టల్లోని డార్మెటరీలలో విద్యార్థులు పడుకునేందుకు ఉపయోగిస్తున్న మంచాలు, పరుపులను పరిశీలించారు. డైనింగ్ హాల్, వంటగది, స్టోర్ రూమ్ పరిశీలించారు. పప్పులు, బియ్యం ఇతర వంట సరుకులను చేతిలోకి తీసుకొని పరిశీలించి నాణ్యతగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. సరుకులను సరఫరా చేసే కాంట్రాక్టర్ ఎప్పుడైనా తక్కువ నాణ్యత కల్గినవి పంపిస్తే వెంటనే తిరిగి పంపాలని, ఇట్టి వివరాలను అధికారులకు అందించాలని హాస్టల్ సంక్షేమ అధికారి భార్గవ్ ని ఆదేశించారు. పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులు ఆహారాన్ని పూర్తిగా తినేలా పరిరక్షించాలని అన్నారు. హాస్టల్ భవనం పైకప్పు అక్కడక్కడ పెచ్చులూడడం గమనించి వర్షాకాలంలో వాటర్ లీకేజ్ కాకుండా మరమ్మతు చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలను పంపించాలని పంపాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి హామీద్‌ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట నంగునూరు తహసిల్దార్ సరిత తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** దామరగిద్ద మండలం లోకుర్తి గ్రామంలో మంగళవారం భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు.ఈ యొక్క విగ్రహానికి భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రాజకుమార్ రెడ్డి ఆర్థిక సాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందనీ నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో లోకుర్తి అంబేద్కర్ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు,గ్రామ పెద్దలు అందరూ కలిసి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# ప్రభుత్వ పథకాలను రైతులకు చెరవేయాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

**నారాయణపేట జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** ప్రభుత్వం అమలు చేసే పథకాలను రైతులకు చేరే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు కృషి చేయాలని లోకల్ బాడీ జిల్లా అదనపు కలెక్టర్ సంచి త్ గంగ్వర్ ఆదేశించారు. మంగళవారంకలెక్టరేట్ వీడియో కన్ఫరెన్స్ హాల్ లో వ్యవసాయ శాఖపై వ్యవసా య అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భం గా అదనపు కలెక్టర్ మాట్లాడుతూపీఎం కిసాన్ కొరకుపోర్టల్ లో నమోదు చేసుకున్న రైతుల వివరాలను వెరిఫై చేయాలని ఆదేశించా రు.అదేవిధంగా ఈ కేవైసీ చేసుకోని రైతులను ఈ కేవైసీ చేసుకునేల ప్రోత్సహించాలనిసూచించారు. ఆధార్ సీడింగ్ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. క్రాప్ బుకింగ్ గురించి మాట్లాడుతూ జిల్లా లో పంటల నమోదు 28 శాత ముగా నమోదు జరిగిందన్నారు. పంటల నమోదును ఆలస్యం చేయకుండా త్వరిత గతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. రైతు భీమా డెత్ రికార్డు 4 రోజుల్లోగా చేయాలనిఅదే విధంగా డాక్యుమెంట్స్ 5 రోజుల్లోగా పోర్టల్ నందుఅప్లోడ్ చేయాలని సూచించారు.



రైతు భీమా క్లెయిమ్ లు త్వరగా చేయాలని, నామినీ అకౌంట్లలో డబ్బులు జమచేయబడుటకుతగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతు భరోసా నందు డిబిటి కేసులు త్వరగాకరెక్ట్ చేసి అకౌంట్ నంబర్లనురైతు భరోసాపోర్టల్ నందు నమోదు చేయాలని సూచించారు. యూరియా లభ్యతను మొల్ మానిటర్ చేయాలనిఈ పాస్ ఆన్లైన్లో, భౌతిక నిల్వలు ఒకే విధంగా వుండా లనీ,ఎరువులఅమ్మకాలు ఈ పాస్ మెషిన్ లో మాత్రమే నిర్వహించాలనిఆదేశించారు. ఈ సమావేశంలో డి ఏ ఓ,జాన్ సుధాకర్, ఏడిఏ, ఏవోలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

- టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి




**సదాశివపేట, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** కాంగ్రెస్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర మౌలికల సదుపాయాల సంస్థ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి కోరారు. మంగళవారం నిర్మల జగ్గారెడ్డి సదాశివపేట పట్టణంలోని పలు ప్రైవేట్ కళాశాలల ఉపాధ్యాయులను కలిసి నరేందర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మద్దతు ఇచ్చేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని, ఇది ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సడాకుల కుమార్, సదాశివపేట పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, మాజీ కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, గుండు రవి, మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పట్నం సుభాష్,నాయకులు రాయిపాడు రమేష్, కోడూరి శరత్, కడలి అంజి, బిట్ల ప్రేమ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 27న విద్యాలయాలకు, కార్యాలయాలకు స్థానిక సెలవు

- కలెక్టర్, రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి

**నలగొండ బ్యూరో, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఈనెల 27న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిమిత్తం వినియోగిస్తున్న విద్యాసంస్థలకు,కార్యాలయాలకు స్థానిక సెలవును ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్,వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు.



అందువల్ల ఆయా విద్యాసంస్థలు,కార్యాలయాల అధిపతులు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వరంగల్-ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహించేందుకు గాను పోలింగ్ ఈ నెల 27న స్థానిక సెలవు ఇవ్వాలని ఆమె ఆదేశించారు.నల్గొండ జిల్లా వ్యాప్తంగా సుమారు 37 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని,ఈ కేంద్రాల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు,కార్యాలయాలకు 27న స్థానిక సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని ఆమె తెలిపారు.

# ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల సమస్యలు పరిష్కరించాలి

**నస్పూర్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** ఎస్ అండ్ పిసి సెక్యూరిటీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల సమస్యలు పరిష్కరించాలని బిఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాతాడి శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ అండ్ పిసి సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో బిఎంఎస్ ఆధ్వర్యంలో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జక్కా రెడ్డికి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిఎంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాతాడి శ్రీధర్ రెడ్డి మాట్లాడారు.దీర్ఘకాలిక వ్యాధులు,ఇతర కారణాల వల్ల విధులు నిర్వహించలేని ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు తమ స్థానంలో మరొకరిని నియమించుకునే అవకాశాన్ని కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఎంఎస్ ఏరియా జాయింట్ సెక్రెటరీ కట్కూరి సతీష్,ప్రైవేట్ సెక్యూరిటీ



గార్డులు మిట్టపల్లి మొగిలి,కలవేని స్వామి,నీరటి సురేష్,దేవ దామోదర్,ఇందూరి నరేష్,జి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ ముందు 48 గంటలు సైలెంట్ పిరియడ్

- ఉపాధ్యాయ య.యల్.సి ఎన్నికలకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు
- ఎన్నికలు ముగిసే వరకు జిల్లాలో 163
- బిఎన్ఎస్ఎస్144 సెక్షన్ అమలు
- జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్





**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** వరంగల్-ఖమ్మం-నల్లగొండ శాసన మండలి ఉపాధ్యాయ ఎన్నికలు ఈ నెల 27న జరగనున్న నేపథ్యంలో జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని,పోలింగ్ ముందు 48 గంటలు ముందు మంగళవారం సాయంత్రం 4 గంటల నుండి ఈనెల27 పోలింగ్ ముగిసే వరకు సైలెంట్ పీరి యడ్ ఉంటుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.సైలెన్స్ పీరియడ్ లో యం.ఎల్.సి ఎన్నికలకు సంబంధించిన సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు.జిల్లాలో ఎన్నికల నిర్వహణకు టి.యస్.యస్.పి సిబ్బందితో పాటు దాదాపు 600 మంది సిబ్బందితో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని,వీరందరూ ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యే వరకు విధులు నిర్వహించనున్నారన్నారు. జిల్లాలో ఎన్నికలు ముగిసే వరకు163,144సెక్షన్ అమలులో ఉంటుందని,ఎవ్వరూ 5 గురి కంటే ఎక్కువ గుంపులుగా ఉండ కూడదని అన్నారు.పోలింగ్ కు48 గంటల ముందు నుండే ప్రతీ ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సమావేశాలు,ఇంటింటా ప్రచారం లాంటివి చేయవద్దని అన్నారు.వేరే నియోజక వర్గం నుండి ప్రచారానికి వచ్చిన వాళ్లు స్థానికంగా ఎవ్వరూ ఉండకూడదద్దని,లాడ్జ్ లు,గెస్ట్ హౌస్ లు,హొటళ్లలో బస చేస్తున్న,ఇతర ప్రాంతాల వారు రాజకీయ పార్టీ ల వారు మంగళవారం సాయంత్రం 4 గంటల లోపు ఖాళీ చేసి వెళ్లిపోవాలని అన్నారు.

# రేవంత్ రెడ్డి బలపర్చిన ఎంఎల్సీ అభ్యర్థులను గెలిపించండి

- ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్

**వనపర్తి, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** రాష్ట్రంలో జరుగనున్న రెండు ఉపాధ్యాయ, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి బలప రిచిన అభ్యర్థులను గెలిపించాలని తెలంగాణా ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్ టీచర్లు, గ్రాడ్యుయేట్ లకు విజ్ఞప్తి చేశారు. గత పది ఏళ్లుగా ఎలాంటి నియామకాలు, పదోన్నతులు, బదిలీలు చేపట్టలేదని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఒక సంవత్సరంలోనే 50,000 ఉద్యోగ నియామకాలు, 30,000 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలను అత్యంత పారదర్శకంగ చేపట్టారని, ఇందులో అత్యధికంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లకు లబ్ధి చేకూరిందని అన్నారు. కొంత మంది బీసీ



నాయకులు వారి స్వార్థ ప్రయోజనాల కోసం బీసీ అభ్యర్థికే ఓట్లు వేయాలని పిలుపు ఇస్తున్నారని, అసలు వారిలో వారికే ఐకమత్యం లేదని అన్నారు. ఒక బీసీ నాయకుడు ఏకంగా బిజెపిని గెలిపించాలని పిలుపు ఇస్తున్నాడని, ఇది సమంజసం కాదన్నారు. ఎన్నికల్లో రేవంత్ రెడ్డి బలపరిచిన అభ్యర్థులకు ఓట్లు వేసి ఎమ్మెల్సీలను గెలిపించాలని షేక్ ఫరూక్ హుస్సేన్ పిలుపు ఇచ్చారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
26 ఫిబ్రవరి 2025

# ఐటిసి అండగా..జామాయిల్ రైతుల ఇంట పండగ..

- 40 వేల హెక్టార్ల విస్తీర్ణంలో జామాయిల్ సాగు
- కొత్త వంగడాల తో 20 శాతం అధిక దిగుబడి
- ఐటీసీ డివిజనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ రాజేష్ పొన్నూరు
- 26 మంది రైతులికి ప్రోత్సాహక అవార్డులు



**బూర్గంపహాడ్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక ఐటిసి అండగా ఉండి జామాయిల్ రైతుల ఇంట సిరుల పంట పండిస్తూ వారి వెంట పండగను తలపిస్తుంది. ఐటిసి ఆసియా ఖండం లో అతిపెద్దది అయిన పేపర్ మిల్లు కర్మాగారం ఐటిసిపిఎస్ పిడిలో ప్లాంటేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రైతు సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జామాయిల్ పంట లో అత్యధిక దిగుబడి వచ్చిన రైతుల్ని గుర్తించి వారికి అవార్డులను అందజేశారు. ఈ సమావేశంలో ఐటీసీ ఉన్నత అధికారులతో పాటు నాలుగు రాష్ట్రాల వ్యాప్తంగా ఉన్న పలువురు రైతులతో పాటుగా కృషి విజ్ఞాన కేంద్రం నుండి సైంటిస్ట్ లక్ష్మీ నరసమ్మ, ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం నుండి ప్రొఫెసర్ రాంప్రసాద్ కూడా రైతు సదస్సులో పాల్గొన్నారు. ప్లాంటేషన్ విభాగపు అధికారిణి ఉషారాణి మాట్లాడుతూ ఉన్నత వంగడాలతో సృష్టించిన క్లోనింగ్ మొక్కలు కోర్ క్లస్టర్ ఏరియాలో మొక్కను రెండు రూపాయలకు అందించడం జరుగుతుందని, 250 కిలోమీటర్ల పరిధి ఉన్నవారికి మూడు రూపాయలకు మొక్కను అందించడం జరుగుతుందని చెప్పారు. ప్రపంచ నాణ్యత కలిగిన క్లోన్స్ ను బెంగళూరు ఐటీసీ ఎల్ ఎస్ టి సి వారి ఆధ్వర్యంలో రూపొందించిన కొత్త వంగడాలను మాత్రమే రైతులుకి అందిస్తున్నట్లు, దీని ద్వారా దిగుబడి పెరిగే రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నట్లు తెలిపారు. రైతు సదస్సులో పలువురు రైతుల ను ఐటీసీ డివిజనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ రాజేష్ పొన్నూరు ఘనంగా సన్మానించి వారికి ఐటిసి మేమెంటో అందించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుకి, స్వయం సహాయక గ్రూపులకు ఐటిసి ఆర్థిక సహాయ సహకారాలతో పాటుగా మీకు ఇచ్చే మొక్కకు సబ్సిడీ తోడ్పాటుతో పాటు, మేము కలప కి సరైన గిట్టుబాటు ధర కల్పిస్తూ, కొత్త వంగడాలను మీకు అందిస్తూ అధిక దిగుబడులు కోసం సరైన సూచనలు సలహాలతో రైతుకు ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఐటీసీ సంస్థ దాదాపు 30 నుంచి 40 కోట్లు మొక్కల పరిశోధనలకు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ లక్ష్మీ నారాయణమ్మ మాట్లాడుతూ చీడ పీడల నుండి జామాయిల్ తోటను ఏ విధంగా కాపాడుకోవాలో సస్యరక్షణ చర్యలను తీసుకోవడంతోపాటు రైతులు ఏ ఏ మేలుకవలను పాటించాలో రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటిసి యూనిట్ హెడ్ శైలేంద్ర సింగ్, ఐటీసీ యూనిట్ ఫైనాన్స్ హెడ్ రాజశేఖర్, ప్లాంటేషన్ జనరల్ మేనేజర్ జగదీష్ తమక్, ఐ డి సి జిఎం హెచ్ ఆర్ శ్యామ్ కిరణ్, విశ్వకర్మ , చంగల్ రావు, సురేష్ రెడ్డి ప్లాంటేషన్, రా మెటీరియల్ ఉన్నత అధికారుల తో పాటుగా పెద్ద ఎత్తున నాలుగు రాష్ట్రాల నుండి రైతులు పాల్గొన్నారు.

# మెడికల్ సీటు సాధించిన బీద బిడ్డకు సాయం చేయాలి

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** తన ఉన్నత విద్యకు ఆర్థిక స్థోమత అడ్డుగా ఉందని, మెడికల్ సీటు వచ్చినా ఫీజు కట్టలేని స్థితిలో ఉన్న ఓ బీదబిడ్డకు సాయం చేయాలనే ఆలోచన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎందుకు రావడం లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రశ్నించారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాటారం మండల కేంద్రానికి చెందిన జ్యోత్స్న అనే బీద బిడ్డకు మెడికల్ సీటు వచ్చిందని, అయితే ఫీజు కట్టలేని స్థితిలో ఉన్నానని, తన తండ్రి బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్నాడని సాయం చేయాలని నెల రోజుల క్రితం సోషల్ మీడియా, పత్రికల్లో వచ్చిన కథనాలు చక్కర్లు కొట్టాయని ఆయన తెలిపారు. అయితే రెండు రోజుల క్రితం తమ నాయకుడి పుట్టిన రోజు సందర్భంగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారని, ఈ వేడుకలు నిర్వహించిన వారిలో ఎక్కువగా బీసీ, ఎస్సీ బిడ్డలే ఉన్నారన్నారు. అయితే వేడుకలు నిర్వహించే కాంగ్రెస్ పార్టీ నాయకులకు బీద బిడ్డ గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. పుట్టినరోజు సందర్భంగా ఆ బీద బిడ్డకు సాయం చేస్తారని అనుకున్నానని, కానీ అలాంటి ఆలోచన చేయకపోవడం బాధాకరమన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించండి

- టిపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్




**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** కరీంనగర్ డిసిసి కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్, డిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఇతర ముఖ్య నేతలతో కలిసి మీడియా సమావేశంలో టిపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. బండి సంజయ్ కరీంనగర్ జిల్లాకు చెందిన వ్యక్తి దిగజారుడు మాటలు మాట్లాడితే కరీంనగర్ జిల్లా ఓటేసిన మిత్రులు బాధపడుతున్నారని, బీసీ బిడ్డగా మీకు కేంద్రంలో స్థానం రావడం మాకు సంతోషంగా ఉందన్నారు. ప్రతి అంశంలో భారతదేశాన్ని , పాకిస్తాన్ ను హిందువు ముస్లింలను ముడిపెట్టడం, ప్రతి ఎన్నికల్లో మత విద్వేషాలు రెచ్చగొట్టడం అలవాటు అయిందన్నారు. పట్టభద్రుల ఎన్నికలు రాష్ట్ర స్థితిగతులు రాష్ట్ర అంశాలను అవగాహనతో ఓటు వేసే అంశం అని బీజేపీ, బిఆర్ఎస్ పదేళ్లుగా చీకటి లోపాయికారి ఒప్పందం మరోసారి బయటపడిందన్నారు. అభివృద్ధి పథంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయాణిస్తున్న సమయంలో జరుగుతున్న ఎన్నిక, ఏడున్నర లక్షల కోట్ల అప్పులు చేసిన తరువాత ఆర్థిక విధ్వంసం చేసిన గాడిలో పెడుతూ కార్యక్రమాలు చేస్తున్నామని పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలని అభివృద్ధి సంక్షేమంవైపు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రయాణిస్తుందని జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయండి అని మీ అందరి ఆశీర్వాదంతో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# 24 గంటలు వైద్య సేవలు అందిస్తున్న సిబ్బందికి డాక్టర్లు సహకరించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** పేద ప్రజలకు 24 గంటలు వైద్య సేవలు అందిస్తున్న నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బందికి ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. కొన్ని కేసుల విషయంలో రోగులు, వారి సహాయకులు డాక్టర్లను, సిబ్బందిని పరుష పదజాలంతో దూషించడం వంటి సంఘటనలకు పాల్పడినట్లు తమ దృష్టికి వచ్చిందని,అలా కాకుండా డాక్టర్లను ఇబ్బంది పెట్టవద్దని ఆమె కోరారు.గతంతో పోలిస్తే నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అనేక మార్పులు వచ్చాయని అన్నారు.మంగళవారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని మాత,శిశు సంరక్షణ విభాగం, ఇతర విభాగాలను తనిఖీ చేశారు.అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని,అంతేకాక సమర్థవంతులైన డాక్టర్లు ఉన్నారని,24 గంటలు కాకుండా 48 గంటలు నిరంతరం పనిచేసేందుకు ఇక్కడ డాక్టర్లు సంసిద్ధులుగా ఉన్నారని అన్నారు.అంతేకాక ఎల్లవేళలా డాక్టర్లు అందుబాటులో ఉంటున్నారని,సిజేరియన్ ఆపరేషన్లు చేస్తున్నారని, రేడియాలజిస్ట్‌ను కూడా డిప్యూటేషన్ పై తీసుకోవడం జరిగిందని,హైదరాబాద్,రంగారెడ్డి జిల్లాలో ఉన్నంత మంది సిబ్బంది ఇక్కడ నియమించడం జరిగిందని తెలిపారు.అపారమైన సేవలు అందిస్తున్న డాక్టర్లకు,సిబ్బందికి ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేయడం,అలాగే ప్రభుత్వ సంస్థల్లోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,నిబంధనల ప్రకారం నడుచుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేయాల్సిన సెక్యూరిటీ పై సమీక్షించడం జరిగిందని,ఇదివరకే ప్రభుత్వాసుపత్రిలో పోలీస్ అవుట్ పోస్టు నిర్వహిస్తున్నామని తెలిపారు.రోగులతో వచ్చిన వారు కాకుండా బయట వ్యక్తులు ఒక గుంపుగా వచ్చి ఇబ్బందులు పెట్టేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,ఇకపై ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో నిఘాను తీవ్రతరం చేస్తామని,ఎవరైనా డాక్టర్లు, సిబ్బంది పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ మాత్రు నాయక్,జిల్లా ప్రభుత్వ ప్రధానాస్పత్రి సూపరింటిండెంట్ అరుణశ్రీ,డాక్టర్లు తదితరులు ఉన్నారు.

# స్నేహితుని కోసం విరాళాలు సేకరణ

- మానవత్వం చాటిన ఓసిపి టు కార్మికులు
- లక్ష రూపాయలు అందజేత



**మంథని, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** అర్జీ త్రి ఏరియాలో ఓసిపి టు రిలే ఏ లో పనిచేస్తున్న సామల రామచందర్ మనువడు కనుకుంట్ల ఆశ్రిత్ కు (7 సంవత్సరాలు) బ్లడ్ క్యాన్సర్ ఉండడం వల్ల ప్రస్తుతం హైదరాబాదులోని రెయిన్బో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం అత్యవసర చికిత్స కోసం 15 లక్షల వరకు ఖర్చవుతుంది అని డాక్టర్లు చెప్పారు. విషయం తెలిసిన వెంటనే సామల రామచందర్ తో పనిచేసే మిత్రులు, అధికారులు, ఇతర విభాగాల కార్మికుల సహకారంతో ఒక లక్ష రూపాయలు విరాళాలు సేకరించి మంగళవారం వారి కుటుంబానికి అందజేశారు. ఇలాంటి పరిస్థితుల్లో మిత్రుల కోసం అందరి ఏకమవడం చాలా మంచి పరిణామమని త్వరగా చికిత్స పొంది బాబు ఆరోగ్యంగా ఇంటికి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఇంకా ఎవరైనా సహాయం చేయాలనుకుంటే 8121459376కి ఫోన్‌పే చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపాటి శశి కుమార్, ఎంఆర్సి రెడ్డి, రమిడ్ల మనోహర్, మర్రి సంతోష్, రాజశేఖర్ , జనార్ధన్, రామస్వామి,సదానందం, రవి శంకర్,రాయమల్లు,అరుణ్ కుమార్,బండ సమయ్య,పిడుగు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి అవకాశాల నైపుణ్యాభివృద్ధి ప్రణాళిక రూపొందించాలి

- జిల్లా కలెక్టర్ సంతోష్



**గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** జిల్లాలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నైపుణ్యాభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వృత్తి నైపుణ్య అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యువతకు శిక్షణ ఇచ్చి, వారికి ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.యువతకు ఆసక్తి ఉన్న రంగాలను గుర్తించి,ఆ రంగాలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని స్కిల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూషన్లు అందిస్తున్న కోర్సుల వివరాలను సేకరించి,ఒక వారంలో నివేదిక సమర్పించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారికి ఆదేశించారు. యువత ఏయే నైపుణ్యాలపై ఆసక్తి కలిగి ఉన్నారో గుర్తించి వారి జాబితా సిద్ధం చేయాలని డీఆర్డీఓకు ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుత అవసరాలను దృష్టిలో పెట్టుకొని డిమాండ్ ఉన్న కోర్సులను ఎంపిక చేయాలాని, సంబంధిత అన్ని శాఖలు తమ పరిధిలో ఆసక్తి ఉన్న అభ్యర్థులను గుర్తించి, వారికి తగిన శిక్షణా కార్యక్రమాలను రూపొందించాలని ఆదేశించారు. యువతకు ఉపాధి అవకాశాలను విస్తృతంగా అందించేందుకు నైపుణ్య శిక్షణ కీలకమని, అందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక, జి.యం ఇండస్ట్రీస్ రామ లింగేశ్వర్ గౌడ్, ఎల్డియం అయ్యపు రెడ్డి, బిసి సంక్షేమ అధికారి రమేష్ బాబు, లేబర్ సహాయ సంచాలకులు మహేష్, వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, ఎస్సీ సంక్షేమ అధికారి సరోజ, ఐటిఐ వైస్ ప్రిన్సిపాల్ కలీం, మెప్మా అధికారులు, ఎన్.జి.ఓలు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకుల సేవలు వినియోగించుకోవాలి



**వనపర్తి, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** బ్యాంకుల్లో అందించే సేవలు విశ్వసించదగినవని, వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, అసిస్టెంట్ లీడ్ బ్యాంకు డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఏఎల్డీఎం) సాయి కోరారు.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆశా కార్యకర్తలకు ఆర్థిక అక్షరస్యతపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎల్డిఎం మాట్లాడుతూ బ్యాంకుల్లో అందించే సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థిక అక్షరాస్యత సాధించాలంటే పొదుపులతోనే సాధ్యపడుతుందన్నారు. ప్రభుత్వ బీమా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా, ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన పథకాల ద్వారా ఉండే లబ్దిని వివరించారు. 20 రూపాయలతో కూడిన ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజనతో బీమా చేయించుకుంటే ఆపద సమయాల్లో బాధిత కుటుంబాలకు రూ.2లక్షల వరకు ప్రమాద భీమా సొమ్ము అందుతుందన్నారు. భీమా చేయించుకొని ధీమాగా ఉండాలని అన్నారు. ఆశా కార్యకర్తలు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం కోల్పోయిన అమ్మాయికి సాయం చేసిన సఖి కేంద్రం సీఏ గాయత్రి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** మతిస్థిమితం కోల్పోయి బట్టలు లేకుండా రోడ్లపై తిరుగుతున్న అమ్మాయిని గుర్తించిన సఖికేంద్రం సిఎ గాయత్రి, మంగళవారం ఆమె తల్లిదండ్రులకు అప్పగించింది. వివరాల్లోకి వెళితే.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొయ్యూరు పరిధిలోని కొండంఅలపేట గ్రామ పరిధిలో మతిస్థిమితం లేని ఒక యుక్త వయసు మహిళ బట్టల్లేకుండా తిరుగుతుందని మహిళా హెల్ప్ లైన్ 181 కి ఫోన్ ద్వారా సమాచారం రావడంతో సఖీసెంటర్ సీఏ గాయత్రి వెంటనే మహాదేవపూర్ సిడిపిఓ రాధిక, సూపర్వైజర్ భాగ్యలక్ష్మి సహాయంతో అంగన్ వాడి టీచర్ కళ్యాణి ద్వారా ఆ మతిస్థిమితం లేని మహిళకు బట్టలు వేయించి, అక్కడి నుండి సఖి సెంటర్ తీసుకు వచ్చారు. తర్వాత బాధిత మహిళకు భోజనం పెట్టించి, స్నానం చేయించారు. బట్టలు వేసి, షెల్టర్ ఇచ్చి నిదానంగా ఆమె వివరాలను సేకరించారు. బాధిత మహిళ పేరు పులి సంధ్యరాణి(36) అని, వారిది కాటారం అని చెప్పగా, కాటారం ఎస్సై అభినవ్ సహాయంతో బాధిత మహిళ పూర్తి కుటుంబ వివరాలను సేకరించి కాటారంలోని తన ఇంటికి తీసుకువెళ్లి బాధితురాలు తండ్రి అంకుష్ కు, వారి కుటుంబసభ్యులకు అప్పగించారు. ఆమెను వదిలేయకుండా, హాస్పిటల్లో చేర్పించి మంచి వైద్యం అందించాలని వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అవసరమైతే సంధ్యారాణి వైద్యం కోసం సఖి సెంటర్ నుండి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ కేస్ వర్కర్ సరిత, మల్టీపర్పస్ సుమలత పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** ఈనెల 27న జరగనున్న గ్రాడ్యుయేట్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన మూడవ విడత మైక్రో అబ్సర్వర్, ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ (యాదృచ్ఛిక పక్రియ) కలెక్టర్ కార్యాలయములో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆధ్వర్యంలో జిల్లా అధికారులు మంగళవారం పూర్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27న జరిగే శాసన మండలి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎన్నికల పోలింగ్ కోసం సంగారెడ్డి జిల్లాలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని తెలిపారు. మైక్రో అబ్సర్వర్ లు,ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి అయినదని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. శాసనమండలి పట్టభద్రుల నియోజవర్గానికి సంబంధించి జిల్లాలో 25652 మంది ఓటర్లు ఉండగా, ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు 2690 మంది ఉన్నారని వివరించారు. ఈ మేరకు జహీరాబాద్ ,సంగారెడ్డి ,అందోల్, నారాయణఖేడ్ డివిజన్ కేంద్రాల్లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ సిబ్బంది అక్కడి నుండి బ్యాలెట్ బాక్సులు, సామాగ్రిని తీసుకుని సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా రవాణా సౌకర్యం, ఇతర అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన మీదట బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ కు చేర్చడం జరుగుతుందన్నారు. ఎన్నికల నియమావళి తుచ తప్పకుండా అమలయ్యేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. 27న ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( రెవెన్యూ) మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏవో పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఆర్థిక సాధికారత ద్వారానే దేశాభివృద్ధి సాధ్యం

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** మహిళా ఆర్థిక సాధికారత ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 24 నుండి 28 వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవ మహిళా సాధికారత పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారత కుటుంబానికి తద్వారా దేశాభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి కుటుంబంలో ఆర్థిక ప్రగతి కనబడాలంటే ప్రతి ఒక్కరు తప్పని సరిగా పొదుపును పాటించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ అధికారి తిరుపతి, వివిధ బ్యాంకుల మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా

**హెజ్యూజే నాయకులకు మంత్రి కొండా సురేఖ హామీ**



హైదరాబాద్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి)

రాష్ట్రవ్యాప్తంగా వివిధ సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తానని అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్యూజే%-%టీడబ్ల్యూజేఎఫ్) నాయకులు మంత్రి కొండా సురేఖను కలిశారు. ఈ సందర్భంగా హెచ్యూజే 2025 మీడియా డైరీని మంత్రికి అందజేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను హెచ్ యుజే అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్ కుమార్, జగదీశ్వర్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టుల కుటుంబాలకు ప్రభుత్వం హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని వారు కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల కొత్తగా ఇస్తున్న హెల్త్ కార్డులతో కలిపి జర్నలిస్టులకు హెల్తు కార్డులు ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో ప్రతి జర్నలిస్టుకు ప్రతి ఏటా రూ.10 లక్షల హెల్త్ ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. రైతు బీమా మాదిరి అక్రిడేషన్ కార్డు ఉన్న జర్నలిస్టులందరికీ జర్నలిస్టు బీమా అమలు చేయాలని మంత్రిని కోరారు. ఏదేని కారణంతో జర్నలిస్టులు చనిపోతే వారి కుటుంబాలకు కనీసం రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలు అందేలా జీవిత బీమా పథకం తీసుకురావాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి కొండా సురేఖ... జర్నలిస్టుల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా లేఖ రాస్తానని హామీ ఇచ్చారు. వరంగల్ ఇంచార్జ్ మంత్రి అయిన
ఐ అండ్ పీఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కూడా జర్నలిస్టుల సమస్యలపై చర్చిస్తానని చెప్పారు. ఇండ్ల స్థలాల సమస్య విషయంలో సీఎం నిర్ణయానికి అనుగుణంగా ముందుకు వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ యు జే కార్యవర్గ సభ్యులు, సీనియర్ మహిళా జర్నలిస్టులు కంచి లలిత, పెద్దిరెడ్డి విజయ తదితరులు మంత్రి కొండా సురేఖకు శాలువా కప్పి సన్మానించారు. మంత్రిని కలిసిన వారిలో హెచ్యూజే వర్కింగ్ ప్రెసిడెంట్ గండ్ర నవీన్, కోశాధికారి బట్టిపాటి రాజశేఖర్, నాయకులు చిట్యాల మధుకర్, క్రాంతి, కొడవటి నవీన్, పూర్ణచందర్, రాజు, రేణయ్య తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీగా గెలిస్తే మహిళా టీచర్లకు ఎలక్ట్రిక్ వెహికిల్ ఫ్రీ

**టీచర్ల హక్కుల కోసం పోరాడుతా**

**టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మామిడి సుధాకర్ రెడ్డి**



మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25 (జనం సాక్షి ):

ఎమ్మెల్సీగా గెలిపిస్తే మహిళా టీచర్లందరికి ఆరు నెలల్లో ఎలక్ట్రిక్ వెహికిల్స్ ను ఫ్రీగా అందజేస్తానని టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మామిడి సుధాకర్ రెడ్డి స్పష్టంచేశారు. ఇందుకు సంబంధించి బాండ్ పేపర్ రిలీజ్ చేశారు. మంగళవారం మెదక్ లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశం లో అయన మాట్లాడారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేస్తే మూడోస్థానంలో నిలిచానని, ఈ సారి కూడా ఆశీర్వదించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషిచేస్తానని తెలిపారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ తరహా విద్య అందేలా తనవంతు ప్రయత్నిస్తానని హమినిచ్చారు. కార్పొరేట్, రియల్ రియల్ ఎస్టేట్ వ్యాపారాలు ప్రధాన పార్టీల అభ్యర్థులుగా బరిలో నిలుస్తున్నారని, వారికి ఓటేస్తే ఫోన్ కూడా ఎత్తే పరిస్థితి ఉండదన్నారు. అన్ని రెసిడెన్షియల్ స్కూల్స్ కు కామన్ స్కూల్ విధానం వర్తింపజేయాలన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని అయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల సమస్యలు, టీచర్ల ఇబ్బందులు కార్పొరేట్ శక్తులకు తెలియవన్నారు. ఉపాధ్యాయ లోకాన్ని సమాజం గమనిస్తుందని, డబ్బులు తీసుకోని ఓటేస్తే ప్రతిష్ట దెబ్బతింటుందన్నారు. లాభియింగ్ తో సమస్యలు పరిష్కరిస్తామని కొందరు అభ్యర్థులు చెబుతున్నారని, పోరాటాల తోనే హక్కులు సాదించుకోవచ్చునన్నారు. సీపీఎస్ సాధన కోసం తన టీచర్ ఉద్యోగానికి రాజీనామా చేశానని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల మాదిరిగా గురుకులాల్లో పనిచేసే టీచర్లకు రెండో శనివారం, ఆదివారం సాధారణ సెలవు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తాను ఎమ్మెల్సీ గా గెలిస్తే టీచర్లకు ఏం చేస్తానో బాండ్ పేపర్ రాసిస్తున్నట్లు తెలిపారు. టీచర్లకు పోస్ట్ ద్వారా బాండ్ పేపర్లు పంపానని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల గొంతునొక్కేందుకే కార్పొరేట్ పెట్టుబడులు వస్తున్నారని, టీచర్లంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. టీచర్లు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రతినిధులు నవీన్, సాయిచరణ్ తదితరులు ఉన్నారు.

# బిజెపి బిఆర్ఎస్ పార్టీ చీకటి ఒప్పందం

**ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం**

**ఏఐసీసీ కార్యదర్శి విష్ణునాథన్**

నర్సాపూర్ ఫిబ్రవరి 25 (జనంసాక్షి)



ఎన్నికల సమయంలో పార్టీలకు చెందిన క్యాండిడేట్ గ్రాఫ్ పార్టీ గ్రాఫ్ చూసి సరైన నాయకుని ఎన్నుకోవాలని అదేవిధంగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని ఏఐసిసి కార్యదర్శి విష్ణు నాథన్ అన్నారు మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే 56 వేల ఉద్యోగాలు కల్పించిందని గుర్తు చేశారు బిజెపి టిఆర్ఎస్ పార్టీలు చీకటి ఒప్పందాలు పెట్టుకొని కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని ఓడించేందుకు కుట్ర పన్నుతున్నారన్నారు ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ బలపరిచిన విద్యావంతుడైన నరేందర్ రెడ్డి గెలుపు పొందడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో దేవర కద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే ముదిరాజ్
కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి మైనంపల్లి హనుమంతరావు మెదక్ పార్లమెంట్ కాంటెస్టెడ్ అభ్యర్థి నీలం మధు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ నాయకులు కరుణాకర్ రెడ్డి మల్లేశం వెంకట్ రామ్ రెడ్డి నవీన్ గుప్తా
హకీమ్ రియాజ్ రిజ్వాన్ సురేష్ నాయక్ ఉదయ్ కుమార్ మణిదీప్ ఇలియాస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వలీ ఉల్లా ఖాద్రీకి అభినందనలు

వరంగల్ (జనంసాక్షి)



అబ్బాస్ ఫంక్షన్ హాల్ ఎల్బీనగర్ వరంగల్లో జరిగిన సీపీఐ 100 ఏళ్ల వేడుకల సందర్భంగా వరంగల్ జిల్లాకు చెందిన సీనియర్ విద్యార్థి నాయకుడు, మాజీ జాతీయ అధ్యక్షుడు ఏఐఎస్ఎఫ్, ప్రస్తుతం ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ డాక్టర్ సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రీ సేవలను గుర్తించి ఆయనకి అభినందించి సీపీఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ డా.కె.నారాయణ, సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు సన్మానం చేసి జ్ఞాపికను అందజేశారు.

# పెద్ద చెరువును ఎస్సారెస్పీ నీటితో నింపాలి

రాయికల్ ఫిబ్రవరి 25(జనం సాక్షి ):



వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో నీటి కష్టాలు రాకుండా పెద్ద చెరువును ఎస్సారెస్పీ నీటీ తోనింపాలని రైతు నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి అన్నారు.రాయికల్ పట్టణ పెద్ద చెరువు ను ఎస్సారెస్పీ డి- 52 కెనాల్ నీటితో నింపాలని రాయికల్ తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాహసిల్దార్ కు మంగళవారం రైతులు వినతి పత్రాన్ని అందించారు. గత సంవత్సరం చెరువులో నీటి స్థాయి అధికంగా ఉందని ప్రస్తుతం చెరువులోని నీటి భూగర్భ స్థాయికి చేరేలా ఉందని అన్నారు. త్రాగు, సాగునీటి కష్టాలు రాకుండా అధికారులు ముందస్తు అప్రమత్తమై చెరువులో నీళ్లు నింపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుతారి తిరుపతి,ముత్యం రాజు, మహేష్ గౌడ్ గంగారెడ్డి,రాము,పడాల గోపి,సత్యం,నరేందర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న పిల్లలకు కల్లు విక్రయిస్తే కఠిన చర్యలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (జనంసాక్షి)



కామారెడ్డి సబ్ డివిజన్ ఏరియాలో ఉన్న అన్ని కల్లు కాంపౌండ్ ల యజమానులను సోమవారం పిలిచి ఎఎస్పీ చైతన్య రెడ్డి ఏర్పాటు చేశారు.దీనిలో భాగంగా ఏఎస్పీ కామారెడ్డి చైతన్య రెడ్డి, కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రతి కల్లు దుఖానంలో కనీసం 6 సిసిటివి కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని, 18 ఏళ్ల వయసులోపు పిల్లలకు ఎట్టి పరిస్థితిలో కల్లు దుఖానం లోపలికి రానివ్వకూడదని, పిల్లలకు కల్లు కూడా విక్రయించకూడదని ఆదేశించడం జరిగింది. కల్లు కాంపౌండ్ లో చిన్న పిల్లలు కనబడితే ఆ కాంపౌండ్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. ఈ సమావేశానికి కామారెడ్డి పట్టణ, ఇతర మండలాల నుండి వివిధ కల్లు కాంపౌండ్ యజమానులు హాజరయ్యారు.

## బోల్తా కొట్టిన టెంపో ట్రావెలర్

నారాయణఖేడ్: ఫిబ్రవరి 25 (జనం సాక్షి)



సంగారెడ్డి జిల్లా నిజాంపేట మండల కేంద్రం పరిధిలో నేషనల్ హైవే 161 పై టెంపో ట్రావెలర్ బోల్తా కొట్టింది. కర్ణాటక రాజధాని బెంగుళూరు కు చెందిన 13 మంది తో కుంభమేళా యాత్రకు వెళ్లి తిరుగు ప్రయాణంలో ప్రమాదం చోటుచేసుకుంది. జాతీయ రహదారి స్లిప్ రోడ్ డివైడర్ ఢీకొట్టిన టెంపో 50 మీటర్ల వరకు వెళ్లి స్లీప్ రోడ్ పైకి పల్టీ కొట్టింది. ఇందులో 9 మంది స్త్రీలు 4 పురుషులు ఉన్నారు. నిజాంపేట్ పరిధిలోని ఎన్ హెచ్ ఎ ఐ కార్యాలయానికి కూతవేటు దూరంలో ప్రమాదం జరగగా వెంటనే సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. స్వల్ప గాయాలైన ఇద్దరిని పెద్ద శంకరంపేట ఆసుపత్రికి తరలించి క్రేన్ సహాయంతో రోడ్డుకు అడ్డంగా పడిపోయిన వాహనాన్ని పక్కకు తీశారు. ప్రమాద తీవ్రత ఎక్కువ ఉన్నప్పటికీ ఎవరికీ హాని జరగకపోవడంతో జాతీయ రహదారి భద్రతా సిబ్బంది అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న నారాయణఖేడ్ పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.

# సైన్స్ ఫెయిర్ వల్ల విద్యార్థుల ప్రతిభ గుర్తింపు




**టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**

సదాశివపేట ఫిబ్రవరి 25(జనం సాక్షి)



విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు సైన్స్ ఫెయిర్ ఉపయోగపడుతుందని టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని జీనియస్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నిర్మల జగ్గారెడ్డి , ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బంగ్లా భారతి లు పాల్గొని విద్యార్థిని విద్యార్థులు తయారు చేసిన విజ్ఞాన శాస్త్రం ప్రాజెక్టులను, ప్రదర్శన బోర్డులను తిలకించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ విద్యార్థుల క్రియేటివిటీ బయటపడుతుందని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాకుల కుమార్, పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, మాజీ కౌన్సిలర్ లు పిల్లోడి విశ్వనాథం, గుండు రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మధుకర్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ రఘు వర్ధన్ రెడ్డి, స్కూల్ వైస్ చైర్మన్ కూచి శ్రీనివాస్,డైరక్టర్లు అమరేందర్ రెడ్డి,నీలకంఠం, ప్రిన్సిపల్ ప్రణీత రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈ20పెట్రోల్ పై అవగాహనా సదస్సు

ఖమ్మం (జనంసాక్షి)




ఖమ్మం జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏదులాపురంలోని అసోసియేషన్ బిల్డింగ్ లో ఈ20 ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ పై మంగళవారం అవగాహన సదస్సు జరిగినది. ఖమ్మం జిల్లా సివిల్ సప్లైస్ ఆఫీసర్ చందన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ20 పెట్రోల్ లో 20% ఇథనాల్ పెట్రోల్ తో పాటు బ్లెండ్ అయి ఉంటుంది. అందులో కొంచెం నీళ్లు కలిసిన 20% ఉన్న ఇథనాల్ నీళ్లుగ మారిపోతుంది. పెట్రోల్, డీజిల్ క్వాలిటీ ని ఫిల్టర్ పేపర్మ, డెన్సిటీ తో ఎలా పరీక్షిస్తారు. క్వాంటిటీని 5 లీటర్ల క్యాన్ తో ఎలా చెక్ చేస్తారో వివరించారు. ఈ కార్యక్రమంలో బీపీసీఎల్ సేల్స్ ఆఫీసర్ కిషన్, ఐఓసీఎల్ సేల్స్ ఆఫీసర్ కిరణ్, అసోసియేషన్ ప్రెసిడెంట్ ఈశ్వరప్రగడ రంగనాథ్, జనరల్ సెక్రటరి కూరపాటి మంజుల, ట్రెజరర్ వజనెపల్లి శ్రీనివాస రవికుమార్, వైస్ ప్రెసిడెంట్ సన్నె ఉదయ్ ప్రతాప్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మోతుకూరి గోపాల రావు, డిస్ట్రిక్ ఎడ్వైసర్స్ నాగబత్తుని రవి, జాయింట్ సెక్రటరీ వెగ్గలం శ్రీనివాస్, దమ్మలపాటి నగేష్, ఈసి మెంబర్స్ అద్దంకి విప్లవ్ కుమార్, బానోత్ రామ్మూర్తి, ఎం.దిలీప్ రెడ్డి, డీలర్స్ దోరేపల్లి రవికుమార్, రాయపూడి పవన్, దాసరి డ్యానియల్, పొదిల వంశీ పాల్గొన్నారు.



# కుటుంబ సర్వేను వంద శాతం పూర్తి చేయాలి

**తెలంగాణ బీసీ కమీషన్ మెంబర్ బాల లక్ష్మీ**

చేర్యాల, ఫిబ్రవరి 25 (జనంసాక్షి)

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కుటుంబ సర్వేలో నమోదు కాని వారి వివరాలను వెంటనే సేకరించి వంద శాతం పూర్తి చేయాలని తెలంగాణ బీసీ కమీషన్ మెంబర్ బాల లక్ష్మీ అన్నారు. మంగళవారం చేర్యాల మున్సిపాలిటీని బీసీ కమిషనర్ మెంబర్ బాలలక్ష్మీ సందర్శించారు. అనంతరం వారు కుటుంబ సర్వే పై మున్సిపల్ అధికారులతో చర్చించారు. కుటుంబ సర్వేలో నమోదు కాని వారి వివరాలు సేకరించి కుటుంబ సర్వేను వంద శాతం పూర్తి చేసే విధంగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇమ్యునరేటర్లు, ఆర్పీలు, సూపర్వైజర్లు, మున్సిపాలిటీ, స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మసీదు వద్ద పారిశుధ్య నిర్వహణకు

# ప్రత్యేక కార్యాచరణ



**త్రాగునీటి సరఫరా, విద్యుత్ సంబంధిత మరమ్మత్తులు ఉంటే వెంటనే పూర్తి చేయాలి**

**ప్రశాంత వాతావరణంలో రంజాన్ మాసం నిర్వహణకు ఏర్పాట్లు**

**ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

ఖమ్మం, ఫిబ్రవరి- 25, (జనం సాక్షి)

ప్రశాంత వాతావరణంలో పవిత్ర రంజాన్ మాసం నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో రంజాన్ మాసం ప్రశాంత వాతావరణం లో నిర్వహణకు, చేపట్టాల్సిన ఏర్పాట్లపై పోలీస్ కమీషనర్ సునీల్ దత్, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ముస్లిం మత పెద్దలు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలోని ఇతర మున్సిపాలిటీలలో సైతం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచనలు జారీ చేస్తూ, రంజాన్ మాసం ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ముస్లిం ప్రతినిధులకు సూచించారు. ప్రతి మసీదు దగ్గర పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ఏదైనా మసీదు దగ్గర త్రాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరాకు సంబంధించి ఏదైనా పనులు ఉంటే వెంటనే తెలియజేయాలని, త్రాగునీటి సరఫరాలో ఇబ్బందులు రావద్దని, రంజాన్ మాసం సందర్భంగా సమయానుకూలంగా నీటి సరఫరా చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీలలో ఉన్న మసీదుల జాబితా తయారు చేసి రెగ్యులర్ గా అక్కడ పారిశుధ్య పనులు జరిగేలా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని, సాయంత్రం ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మసీదు చుట్టు ప్రక్కల ఉన్న వీధిలైట్లు, హైమాస్ లైట్లు వెలగాలని, రంజాన్ పర్వదినం నాడు ఈద్గా వద్ద చెత్త తొలగించే విధంగా ఏర్పాట్లు చేయాలని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీ అధికారులను ఆదేశించారు. వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని మునిసిపల్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ రంజాన్ మాసం నేపథ్యంలో పటిష్ట బందోబస్తు చేయడంతో పాటు, ఎక్కడా కూడా ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు, రాత్రిపూట పెట్రోలింగ్ ముమ్మరం చేయనున్నట్లు తెలిపారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే పోలీస్ శాఖ దృష్టికి తీసుకొని రావాలని, ప్రతి మసీదు పరిసరాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ముస్లిం మత పెద్దలకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఆర్డీఓలు నరసింహారావు, ఎల్. రాజేందర్, నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లా, ముస్లిం మత పెద్దలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేతనాలకు ఎదురుచూపులు

- సేవలు సరే జీతాల జాడే లేదు
- మూడు నెలలుగా ఫండ్ ఇవ్వని ప్రభుత్వం
- జీతాలు రాక ఉద్యోగుల అరిగోస




**నారాయణపేట జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 1912 పశు వైద్య సంచారి వాహనాలను రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున మొత్తం 100 అంబులెన్స్ లను 2017వ సంవత్సరంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారు. మంగళవారం పశు వైద్య అత్యవసర సేవ విభాగం సిబ్బంది మాట్లాడుతూ 1942 వాహనాలు గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో మూగజీవాలకు వైద్యం అందిస్తూ మన్ననలు పొందుతున్నారు.ఒక్కో అంబులెన్స్‌కు ఒక పశు వైద్య అధికారి సారానేట్ డ్రైవర్ హెల్పర్ లు ఉండగా రాష్ట్ర వ్యాప్తంగా 400 మంది సిబ్బందితో సేవలు అందిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే వాహన సిబ్బందికి జీతాలు రాక అప్పుల్లోకూరుకుపోతున్నారు.గత 3 నెలలుగా ప్రభుత్వం 1962 సంచార వాహనాలను నిర్వహిస్తున్న సంస్థకు చెల్లించక పోవడంతో క్షేత్ర స్థాయిలో సేవలకు అంతరా యం కలగకుండా సేవలు నిర్వహిస్తున్నాం ప్రభుత్వం నిధులు విడుదల చేయాలన్నారు. నిధులువిడుదల చేయటంలో జాప్యం చేస్తోందని ఉద్యోగులు వాపోతున్నారు. 1902 సంచార వాహన వైద్య సేవలో అంకితభావంతో పనిచేస్తూ తను నిబద్ధతను చాటుతున్నారు.వైద్యులకు 35 వేలు, అసిస్టెంట్‌కు 14 వేలు, డ్రైవర్లకు 8 వేలు మాత్రమే చెల్లిస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పశు వైద్యునికి 50 వేలు, అసిస్టెంట్‌కు 20 వేలు, డ్రైవర్స్: 18 నెల చొప్పున చెల్లించాలని నిబంధన ఉన్న అమలు చేయడం లేదని ఉద్యో గులు ఆరోపిస్తున్నారు. అప్పటి నిధులు విడుదల చేసి నిబంధనల ప్రకారం వేతనాలు చెల్లించాలని ఉద్యోగులు కోరుతు న్నారు ఇప్పటికైనా ప్రభుత్వం నిధులు విడుదల చేసి పెండింగ్ వేతనాలు చెల్లించకపోతే సమ్మెకు దిగుతామని ఆద్యోగ సంఘాల నేతలు ప్రభుక్వాన్ని హెచ్చరించారు.

## మాల్తుమ్మెద గ్రామాన్ని సందర్శించిన అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్



**నాగిరెడ్డిపేట, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** మండలంలోని మాల్తుమ్మెద గ్రామాన్ని అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రామన్ రావు మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఉపాధి హామీ నర్సరీ కాటిల్ షెడ్లను స్థానిక ఎంపీడీవో ప్రభాకర్ చారితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవికాలంలో మొక్కలు ఎండిపోకుండా ఉదయం సాయంత్రం మధ్యాహ్నం తప్పనిసరిగా నీటిని అందజేయాలని నర్సరీ నిర్వాహకులకు సూచించారు.గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో నాటిన అవెన్యూ బండ్ కమ్యూనిటీ ప్లాంటేషన్లో నాటిన ప్రతి మొక్కను కాపాడాలని పంచాయతీ కార్యదర్శికి అశోక్కు సూచించారు.అలాగే గ్రామంలో ఉపాధి పనులు చేపట్టాలని తెలిపారు.స్థానిక సంస్థ ఎన్నికలు అయ్యేవరకు నీటి సమస్యలు పరిసరాలు పరిశుభ్రం మురికి కాల్వల శుభ్రం ఉండేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో సాయిలు,పంచాయతీ కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ రెడ్డి గెలుపు ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచుతుంది

- ప్రొఫెసర్ కోదండరాం



**నలగొండ టౌన్, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** తెలంగాణ జన సమితి తరపున వ్యక్తిగతంగా,వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గము నుంచి పన్నాల గోపాల్ రెడ్డికి పూర్తి మద్దతు తెలియజేస్తున్నానని ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం అన్నారు.గోపాల్ రెడ్డి గత నాలుగు దశాబ్దాలుగా టీచర్స్ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేస్తున్నాడని, అనేక టీచర్ల సమస్యలను బలంగా లేవనెత్తి ఉపాధ్యాయులకు న్యాయం చేకూర్చాడని కోదండరాం తెలిపారు.అభ్యర్థి ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఉపాధ్యాయ వర్గానికి, ప్రజలకు న్యాయం చేకూరుస్తాడన్నారు.ఈ గెలుపు ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచుతుందని,ఉపాధ్యాయులకు చెప్పవలసిన మరొక విషయం ఏందంటే, వారు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో,తెలంగాణ ఏర్పడిన తర్వాత అనేక సామాజిక సమస్యల మీద గట్టిగా నిలబడి ప్రజల తరపున గొంతు వినిపించారని తెలియజేశారు. మీ అభ్యర్థిగా భావిస్తే మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్ రాధాకృష్ణ,ప్రభాకర్,పెద్దయ్య,గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్,ఎస్సార్ శీలం తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నలగొండ బ్యూరో, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.మంగళవారం తన చాంబర్లో వడదెబ్బపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ తీవ్రమైన ఎండల కారణంగా ప్రజలు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని, అందువల్ల వడదెబ్బ గురికాకుండా తీసుకునే ముందస్తు జాగ్రత్తలపై పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని తెలిపారు. వడదెబ్బకు గురి కాకుండా ఉండేందుకు డాక్టర్ సలహాలను పాటించాలని, ఎండ సమయంలో బయటికి వెళ్లకుండా ఉండాలని, తప్పని పరిస్థితి బయటికి వెళ్ళవలసి వస్తే తలపై టోపీ ధరించి వెళ్లాలని, సరిపోయినంతగా తాగునీరు తీసుకోవాలని, ఓఆర్ఎస్ పాకెట్లు, నిమ్మరసం,మజ్జిగ ,పండ్ల రసాల వంటివి తరచూ తీసుకుంటూ ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వడదెబ్బపై రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేశారు.డి సి హెచ్ ఎస్ మాతృ నాయక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి,వివిధ శాఖల అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# కాకతీయుల వైభవానికి ప్రతీకలుగా పిల్లలమర్రి శివాలయాలు

- అందమైన రాతి శిల్పకళతో దేవాలయాల నిర్మాణం
- శివపార్వతుల కళ్యాణానికి ఏర్పాట్లు పూర్తి



**సూర్యాపేట ప్రతినిధి, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** పిల్లలమర్రి శివాలయాలు కాకతీయుల వైభవానికి చిహ్నాలుగా నిలుస్తున్నాయి.నాటి రాజుల అభిరుచి, భక్తి పారవశ్యానికి తగినట్లు పెద్దపెద్ద బండ రాళ్లతో, నల్లని రాయిపై అందమైన శిల్పాలను చెక్కి అందంగా దేవాలయాలను నిర్మించారు.అప్పటి నుంచి భక్తుల కోరికలను తీరుస్తూ శివాలయాలు శోభాయమానంగా వెలుగొందుతున్నాయి.మహా శివరాత్రి సందర్భంగా జరిగే అభిషేకాలు, ప్రత్యేక పూజలతో పాటు రాత్రి జరిగే శివపార్వతుల కళ్యాణానికి సర్వం సిద్ధం చేశారు.ఈ నెల 25 నుండి మార్చి 1వ తేదీ వరకు జరగనున్న మహాశివరాత్రి వేడుకలకు పిల్లలమర్రి శివాలయాల్లో ఏర్పాట్లు పూర్తయ్యాయి.అందమైన విద్యుత్ కాంతులతో చారిత్రక శివాలయాలు అందంగా ముస్తాబు చేశారు.వేలాదిగా తరలిరానున్న భక్తులను దృష్టిలో ఉంచుకొని ఇబ్బందులు కలగకుండా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.ఇప్పటికే సంబంధిత అధికారులు పరిశీలించి భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు పూర్తి చేశారు. సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్ఐ బాలు నాయక్ ఆధ్వర్యంలో బందోబస్తుతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకునేందుకు దేవాలయాల సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

**కార్యక్రమాల వివరాలు...**

ఈ నెల 25 సాయంత్రం 4 గంటలకు ఆలయ ప్రవేశం, గణపతి పూజ, స్వస్తివాచనం, రక్షాబంధనం, అంకురారోపణ, సకల దేవత ఆహ్వానం, కలశ స్థాపన నిర్వహించారు.నేటి తెల్లవారు జాము నుండి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, మధ్యాహ్నం 1.30 వరకు సామూహిక అభిషేకాలు, ధ్వజారోహణ, బసవ ముద్ద, జాగరణ, రాత్రి 12 గంటలకు స్వామివార్ల కళ్యాణ మహోత్సవం, 27న తెల్లవారుజామున 3 గంటలకు రథోత్సవం, రుద్ర హోమం, నవగ్రహ హోమం, 28న తెల్లవారుజామున 3 గంటలకు అగ్నిగుండాలు, ఉదయం ఏడు గంటలకు పూర్ణాహుతి, మార్చి 1న ఉదయం అభిషేకం, సాయంత్రం త్రిశూల స్నానం, స్వామివారి ఏకాంత సేవతో కార్యక్రమాలు ముగియనున్నాయి.

## బిల్డ్ నౌ శిక్షణ తరగతులను ప్రారంభించిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి




**హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** ఫాస్ట్ డ్రాయింగ్ స్క్రూటినీ సిస్టమ్ కోసం అధునాతన సాంకేతికతతో కూడిన యూనిఫైడ్ సింగిల్ విండో సిస్టమ్ అమలులో భాగంగా బిల్డ్‌నౌ శిక్షణ కార్యక్రమాన్ని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మంగళవారం నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో రూపొందించిన ఫాస్ట్ డ్రాయింగ్ స్క్రూటిని సిస్టం ద్వారా నిర్మాణ అనుమతుల ప్రక్రియ సులభతరం, వేగవంతమవుతుందని తెలిపారు. బిల్డ్ నౌ ద్వారా నగర పౌరులు ఆన్ లైన్ లోనే తమ నిర్మాణ అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని, అదేవిధంగా అనుమతులను త్వరితగతిన పొందవచ్చన్నారు. ఈ విధానం పారదర్శకతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. నగర పౌరులకు, సంబంధిత అధికారులకు, ఆర్కిటెక్ట్ లకు, ఇంజనీర్లకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందన్నారు. నిర్మాణ అనుమతులు నిర్ణీత కాల వ్యవధిలో పొందడంతో పాటు అన్ని అనుమతులు సింగిల్ విండో సిస్టం లో తీసుకునేలా రూపొందించడం జరిగిందన్నారు. బిల్డ్ నౌ శిక్షణ కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకొని బాగా నేర్చుకోవాలని ఆర్కిటెక్ట్ లు, ఇంజనీర్లకు మేయర్ సూచించారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ... జీహెచ్ఎంసీలో బిల్డ్ నౌ కార్యక్రమాన్ని ప్రారంభించామని, దీంతో ఉన్న సిస్టమ్ కు కొత్త ఫీచర్స్ తో నిర్మాణ అనుమతుల ప్రక్రియకు వన్ సింగిల్ ఫ్లాట్ ఫాం గా పనిచేస్తుందన్నారు. అప్లికేషన్స్, అనుమతుల ప్రక్రియ పారదర్శకంగా, సులువుగా ఉంటుందని పేర్కొన్నారు. జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ మాట్లాడుతూ... బిల్డ్ నౌ కొత్త సిస్టంతో భవన అనుమతిలో జాప్యం జరగకుండా ఉంటుందని, అన్ని అనుమతులు సింగిల్ ఫ్లాట్ ఫాం లో ఒకే చోట లభిస్తాయని తెలిపారు. అనంతరం శిక్షణ కార్యక్రమంలో బిల్డ్ నౌ డిసిఆర్ వ్యవస్థ పై ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వడంతో పాటు భవన అనుమతుల ప్రక్రియలో క్రియేషన్ ఆఫ్ టెంపులేట్స్, లేయర్లు, వివిధ ఎంటిటి లను రూపొందించడం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయుడు, జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్, అడిషనల్ సిసిపి లు గంగాధర్, ప్రదీప్, అర్కిటెక్ట్ లు, ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన పనులను పారదర్శకంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ సంతోష్



**గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన పనులను నిర్దేశించిన లక్ష్యాల మేరకు పారదర్శకంగా చేపట్టి పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఇటిక్యాల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించి ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఎన్ఆర్ఈజీఎస్ నిధులను సద్వినియోగం చేసుకోవాలని, వాటిని సమర్థవంతంగా ఉపయోగించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఎంపీడీఓ అజార్ మొహిముద్దీన్, ఏపీఓ శివ జ్యోతి, టీఏ లు కృష్ణయ్య, లావణ్య, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్, కార్పొరేట్ విద్య దోపిడిని అరికట్టండి

- ఏఐఎస్ఎఫ్




**హయత్‌నగర్, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** హయత్ నగర్‌లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ హయత్ నగర్ మండల మీడియా సమావేశం మండల కార్యదర్శి బొంగు అరుణ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సామిడి వంశి వర్ధన్ రెడ్డి, హయత్ నగర్ మండల కార్యదర్శి బొంగు అరుణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2025 -2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం ఇంకా అనుమతి ఇవ్వక ముందే ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ముందస్తుగా అడ్మిషన్ల పేరిట విద్యార్థుల వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తున్న దారుణాన్ని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) తీవ్రంగా ఖండిస్తుది. ఈ విధమైన ఫీజు దోపిడిని అరికట్టాలని, నిర్బంధంగా నడుస్తున్న విద్యాసంస్థల గుర్తింపులను రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సామిడి వంశి వర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ అనుమతులు లేకుండా కొత్త బ్రాంచీలు తెరిచి, లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గానీ, సంబంధిత విద్యాశాఖ అధికారులు గానీ పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల అండదండలతో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యా వ్యాపారం నిర్వహించడం చాలా బాధాకరమని తెలిపారు. ప్రైవేట్ విద్యాసంస్థలు పెద్ద నగరాల్లోని ప్రధాన కూడళ్లలో భారీ హోర్డింగ్‌లు ఏర్పాటు చేసి, ఫ్లెక్సీల ద్వారా ప్రచారం నిర్వహిస్తూ ముందస్తుగా అడ్మిషన్లకు పాల్పడుతున్నాయని, విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షించేలా మాయ మాటలు చెప్పి భారీ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నాయని విమర్శించారు. ఈ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకపోతే, విద్యార్థుల హక్కుల కోసం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ కాటి శ్రావణి, జిల్లా సహాయ కార్యదర్శి చింతా వెంకటేష్, హయత్ నగర్ మండల ఉపాధ్యక్షుడు ఈనపల్లి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మధుయాష్కీ గౌడ్‌ను కలిసిన బీసీ సంక్షేమ హాస్టల్ విద్యార్థులు



**హయత్‌నగర్, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** వనస్థలిపురం సుష్మ వద్ద ఉన్న బీసీ సంక్షేమ కళాశాల హాస్టల్ విద్యార్థులు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్‌ని కలిశారు. హాస్టల్లో వారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. సుమారు 300 మంది విద్యార్థులం ఉంటున్నామని, హాస్టల్ లో కనీస సదుపాయాలు లేవన్నారు. ఒకే గదిలో 40 మందికి పైగా నిద్రిస్తున్నామని.. హాస్టల్‌లో ఫ్యాన్లు, కిటికీలు కూడా సరిగా లేవన్నారు. మూత్రశాలలు కూడా సరిగా లేక పోవడంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. పాతబడిన భవనంతో చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. హాస్టల్లో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని వారు పేర్కొన్నారు. తాను కూడా హాస్టల్స్ ను సందర్శించి సమస్యలు పరిశీలించి, ప్రభుత్వపరంగా, ప్రైవేటు వ్యక్తుల సహకారం తోనూ హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ దాము మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి ఆస్తి కోసం దొంగతనం

- 70 తులాల బంగారం, 1.5 లక్షల నగదు స్వాధీనం
- 24 గంటల్లో కేసును చేదించిన పోలీసులు...
- పోలీసులకు పలువురు అభినందనలు

**హుజురాబాద్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** హుజురాబాద్‌లోని ప్రతాపవాడకు చెందిన ప్రతాప రాఘవరెడ్డి ఇంట్లో ఆదివారం అర్ధ రాత్రి దొంగలు ఇంట్లోకి చొరబడి 70 తులాల బంగారం తో పాటు ఏడు లక్షలు నగదు దోచుకెళ్లిన విషయం విధితమే. ఈ భారీ దొంగతనంలో పోలీస్ విచారణలో నివ్వరపోయే నిజాలు బయటపడ్డాయి. ఈ సందర్భంగా హుజురాబాద్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ కన్న కొడుకే తండ్రి ఆస్తి కోసం పథకం ప్రకారం దొంగతనం చేయించాడని పోలీస్ విచారణలో తేలిందని అన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. రాఘవరెడ్డికి ఇద్దరు కుమారులు ఉన్నారని వారిలో పెద్ద కుమారుడు నాగరాజు, అతని భార్యశాలిని కలిసి తండ్రి వద్ద ఉన్న బంగారు నగలు, నగదు కాజేసేందుకే కుట్ర పన్ని తాను నిర్వహించే హోటల్లో పనిచేసే అమీర్ సాయం కోరాడు. అమీర్ కూడా అంగీకరించడంతో ఒక పథకాన్ని అమలు చేయాలనుకున్నారు. అమీర్ కు బంధువైన వరంగల్ జిల్లా మల్కాపూర్ కు చెందిన సమీర్ ని ఈ దొంగతనం చేయాలని కోరడంతో సమీర్ కూడా సరే అని చెప్పి సమీర్ స్నేహితులైన మున్నా, కృష్ణ లను కలుపుకొని ఒప్పందం కు తీసుకున్నాడు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో నాగరాజు నిర్వహించే హోటల్ కి సమీర్, మున్నా, కృష్ణ కలుసుకున్నారు. హోటల్లోనే దొంగతనం గురించి చర్చించుకుని సుపారి మాట్లాడుకున్నారు. అదే సమయంలో మద్యం తాగేందుకు నాగరాజు అమీర్ కు డబ్బులు మద్యం తీసుకురమ్మని చెప్పగా అమీర్ వెళ్లి తీసుకువచ్చాడు. మద్యం తాగిన అనంతరం పథకం ప్రకారమే ఆదివారం రాత్రి 10 గంటల ప్రాంతంలో నాగరాజు ఉండే ఇంటిపైకి నలుగురు చేరుకున్నారు. తనపై ఎలాంటి అనుమానం రాకూడదని నాగరాజు కూడా తన ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఇంట్లో పడుకున్నాడు. అంతా నిద్రిస్తున్న సమయంలో మరికొంత మద్యం కావాలని చెప్పడంతో అమీర్ మద్యం తీసుకువచ్చేందుకు బయటకు వెళ్తున్న సమయంలో ముందుగానే అనుకున్న విధంగా రాఘవ రెడ్డి ఇంటి ముందు ఉన్న మోటార్ ఆన్ చేసి వెళ్ళాడు. మోటర్ ఆఫ్ చేయడానికి రాఘవరెడ్డి ఇంట్లో నుంచి ఎవరైనా బయటకు వస్తే దాడికి పాల్పడవచ్చని పన్నాగం పన్నారు. వారు ఊహించినట్లే రాఘవరెడ్డి ఇంట్లో నుంచి వారి సతీమణి మోటర్ ఆఫ్ చేయడానికి తలుపు తీసి బయటకు వచ్చింది. అక్కడే మాటు వేసి ఉన్న ముగ్గురు దుండగులు వెంటనే ఆమెపై దాడి చేసి ఇంట్లోకి చొరబడ్డారు. రాఘవ రెడ్డి తో పాటు భార్య వినోద వారి కూతురు మానసలపై దాడి చేశారు. రాఘవరెడ్డి, వినోదలపై కత్తులతో దాడి చేసి వారి వద్ద ఉన్న 70 తులాల బంగారం తో పాటు లక్ష 50 వేల రూపాయల నగదు పట్టుకొని పారిపోయారు. విషయం



తెలుసుకున్న హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ రంగంలోకి దిగి పలుకోనాల్లో విచారణ జరిపారు. కరీంనగర్ నుంచి డాగ్ స్క్వాడ్ తో పాటు క్లూస్ టీం తో వివరాలు సేకరించారు. అనంతరం మూడు బృందాలుగా గాలింపు చర్యలు చేపట్టారు. ఏ చిన్న ఆధారాన్ని కూడా వదిలిపెట్టకుండా క్షుణ్ణంగా పరిశీలించి చివరికి రాఘవరెడ్డి తనయుడు నాగరాజు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని నిర్ధారణకు వచ్చి అతని అదుపులో తీసుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నాడు. దొంగతనం ఘటనతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ హుజురాబాద్ పోలీసులు 24 గంటల్లోనే నిందితులను పట్టుకోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇంత త్వరగా సమస్యను పరిష్కరించినందుకు హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి తో పాటు టౌన్ సిఐ తిరుమల్ గౌడ్, ఎస్సై మహమ్మద్ యూనస్ అలీ, సిసిఎస్ టీం సిబ్బంది సురేందర్ పాల్, సాయి అవినాష్, టెక్ టీం సిబ్బంది ప్రదీప్, సంతోష్ తోపాటు సిబ్బందిని అభినందించారు.

# ఉద్యోగులకు ఈపీఎఫ్ఓ మరో అవకాశం..




ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ ఈపీఎఫ్ఓ ఉద్యోగులకు మరో అవకాశం కల్పించింది. ఈఎల్ఐ పథకం ద్వారా నెల జీతం ఉచితంగా అందుకునేందుకు సంబంధించిన యూఏఎన్ యాక్టివేషన్ గడువును మరో సారి పొడిగించింది. వెంటనే మీ యూఏఎన్ యాక్టివేట్ చేసుకోండి. కొత్త గడువు తేదీ ఇదే.

ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) ఉద్యోగులకు శుభవార్త అందించింది. మరోసారి కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం అందిస్తోన్న ప్రోత్సాహకాలు అర్హులైన ఉద్యోగులు అందుకునేందుకు మరో అవకాశం కల్పించింది. యూఏఎన్ యాక్టివేషన్, బ్యాంక్ అకౌంట్‌తో ఆధార్ నంబర్ లింక్ కోసం మరోసారి గడువు పొడిగించింది. కొత్తగా ఉద్యోగంలో చేరే వారికి ప్రోత్సాహాలు కల్పించేందుకు కేంద్రం ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ (%జూ×%) తీసుకొచ్చింది. దీని ద్వారా కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి ఒక నెల జీతం ప్రోత్సాహకంగా ఇస్తారు. అయితే అర్హులైన ఉద్యోగులు తమ యూఏఎన్ యాక్టివేషన్‌లో ఉంచుకోవాని ఈపీఎఫ్ఓ కోరింది. ఈ క్రమంలో యూఏఎన్ యాక్టివేషన్ గడువు ఫిబ్రవరి 15వ తేదీతో ముగియగా ఇప్పుడు మరోసారి పొడిగించింది. యూఏఎన్ యాక్టివేషన్ గడువును మార్చి 15, 2025 వరకు పొడిగిస్తున్నట్లు తాజాగా ప్రకటించింది.

యూఏఎన్ యాక్టివేషన్, బ్యాంక్ ఖాతాతో ఆధార్ లింక్ చేసుకునేందుకు ఇప్పుడు మార్చి 15 వరకు అవకాశం లభించినట్లయింది. ఆ లోపు యూఏఎన్ యాక్టివేట్ చేసుకున్నట్లయితే ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ ద్వారా నెల జీతం ప్రోత్సాహకంగా ఇస్తారు. ఈ మేరకు మరోసారి గడువు పెంచుతున్నట్లు కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ తాజాగా ఫిబ్రవరి 21, 2025 రోజునే ఓ సర్క్యులర్ జారీ చేసింది. ఈ క్రమంలో కంపెనీల యాజమాన్యాలు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. అర్హులైన ఉద్యోగులకు ఈఎల్ఐ ప్రోత్సాహకాలు అందేలా యూఏఎన్ యాక్టివేషన్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలంది.

ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకాన్ని వార్షిక బడ్జెట్ 2024లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ ఈఎల్ఐ పథకంలో రెండు కేటగిరీలు ఉంటాయి. కేటగిరీ- ఏ ద్వారా కొత్తగా ఉద్యోగంలో చేరిన ఉద్యోగులకు ఒక నెల జీతం ప్రోత్సాహకంగా అందిస్తారు. కేటగిరీ- బీలో తయారీ రంగంలోని కంపెనీలు కొత్త ఉద్యోగాలు కల్పించినట్లయితే అలాంటి కంపెనీలకు ప్రోత్సాహకాలు కల్పిస్తారు. కేటగిరీ- సీ ద్వారా అదనపు ఉద్యోగాలు కల్పించే సంస్థలకు సైతం ప్రోత్సాహకాలు ఇస్తారు.



## అద్భుతం చేసిన స్టాక్..
# రూ.15 నుంచి రూ.11800 ధర..

మల్టీబ్యాగర్ పెన్నీ స్టాక్ అద్భుతం చేసింది. కేవలం 5 సంవత్సరాల్లోనే రూ.15 నుంచి రూ.11800 స్థాయికి ఎగబాకింది. దీంతో రూ.15 వేల పెట్టుబడిని ఏకంగా రూ.1.18 కోట్లుగా మార్చింది. అదే హిటాచీ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ కంపెనీ స్టాక్. మరి ఈ మల్టీబ్యాగర్ స్టాక్ గురించిన పూర్తి వివరాలు తెలుసుకుందాం.

స్టాక్ మార్కెట్లో హైరిటర్న్స్ అందుకోవాలంటే ఓపిక అనేది చాలా కీలకంగా మారుతుంది. ముఖ్యంగా పెన్నీ స్టాక్స్ విషయంలో ఓపిక చాలా ఉండాలి. దీర్ఘకాలంలో ఇన్వెస్టర్ల సంపదను పలు రెట్లు పెంచిన చాలా మల్టీబ్యాగర్ పెన్నీ స్టాక్స్ ఉన్నాయి. అందులో ఒకటే హిటాచి ఎనర్జీ ఇండియా లిమిటెడ్ స్టాక్. ఓవైపు స్టాక్ మార్కెట్లు భారీగా పడిపోతున్నా హిటాచి ఎనర్జీ ఇండియా షేరు మాత్రం రాణిస్తోంది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ లో ప్రస్తుతం ఈ స్టాక్ ధర రూ.11,800 పైన ట్రేడింగ్ అవుతోంది. గడిచిన 5 సంవత్సరాల కాలంలో ఏకంగా 78,566 శాతం మేర పెరిగింది. రూ.15 వద్ద ఉన్న ఈ స్టాక్ ఇప్పుడు 787 రెట్లు పెరిగి రూ.11,800 స్థాయికి చేరుకుంది. ఇన్వెస్టర్ల సంపదను 787 రెట్లు పెంచింది. అంటే 5 సంవత్సరాల క్రితం ఇందులో రూ.15 వేలు ఇన్వెస్ట్ చేసి షేర్లు కొనుగోలు చేసి ఉంటే ఇప్పుడు ఆ విలువ ఏకంగా 1.18 కోట్లుగా ఉండేది. ఈ మల్టీబ్యాగర్ పెన్నీ స్టాక్ అద్భుతాలు సృష్టిస్తూ తన ఇన్వెస్టర్లను తక్కువ కాలంలోనే కోటీశ్వరులను చేసింది. హిటాచి ఎనర్జీ ఇండియా షేరు ధర ఫిబ్రవరి 24వ తేదీన ఈ వార్త రాసే సమయానికి 2.34 శాతం లాభంతో రూ.11,837 పైన ట్రేడింగ్ అవుతోంది. ఈ రోజు స్టాక్ మార్కెట్లు భారీగా పడిపోయినా.. ఈ స్టాక్ మాత్రం మదుపరులు దృష్టిని ఆకర్షిస్తోంది. లాభాల్లో కొనసాగుతోంది. అలాగే ఈ స్టాక్ గత ఆరు నెలల కాలంలో చూస్తే 1.22 శాతం పడిపోయింది. అలాగే ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 25 శాతం నష్టంతో రూ.15,428 నుంచి రూ.11,837కు పడిపోయింది. అయితే గత ఏడాది అక్టోబర్ 2024లో ఈ స్టాక్ ఆల్ టైమ్ హై స్థాయి రూ.16,534ను తాకింది. హిటాచి ఎనర్జీ ఇండియా ఈ ఆర్థిక సంవత్సరం 2024-25లో డిసెంబర్ 31తో ముగిసిన మూడో త్రైమాసికంలో భారీ లాభాలు అందుకుంది. 498 శాతం మేర పెరిగిన నికర లాభం రూ.137 కోట్లుగా నమోదు చేసింది. అలాగే ఆపరేటింగ్ 108 శాతం పెరిగి రూ.168.9 కోట్లుగా నమోదు చేసింది. అయితే ఈ కథనం కేవలం సమాచారం కోసమే. ఎలాంటి పెట్టుబడులు పెట్టాలని ప్రోత్సహించడం లేదు. స్టాక్ మార్కెట్లు ఎప్పుడూ తీవ్ర ఒడుదొడుకులు ఎదుర్కొంటాయి. గతంలోని ఫలితాలను బట్టి ఇన్వెస్ట్ చేయడం సరికాదు. స్టాక్ గురించి పూర్తి వివరాలు తెలుసుకుని, నిపుణుల సూచనలతో ఇన్వెస్ట్ చేయడం ద్వారా లాభాలు పొందే అవకాశం ఉంటుంది.




**క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉన్న సమయంలో ఇప్పటికే శాలరీ అకౌంట్, క్రెడిట్ కార్డు ఉన్న బ్యాంకును సంప్ర దించడం మంచిది. మీ అకౌంట్ ఉన్న బ్యాంకులో మంచి సంబంధాలు, మెరు గైన ఆర్థిక లావాదేవీలు ఉన్నట్లయితే వ్యక్తిగతరుణం పొందడం సులభమవు తుంది. బ్యాంక్ ఖాతాదారులకు లోన్ ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకొస్తాయి.**



# జిందాల్ గ్రూప్ స్టాక్..
# 1 షేరు కొంటే 4 షేర్లు ఉచితం..

జిందాల్ గ్రూప్ కంపెనీ బంపర్ ఆఫర్ ప్రకటించింది. తమ కంపెనీకి చెందిన ఒక స్టాక్ కొన్న వారికి మరో 4 షేర్లు ఉచితంగా ఇస్తామని తెలిపింది. ఇందుకు సంబంధించిన రికార్డ్ తేదీని ఫిబ్రవరి 28గా నిర్ణయించింది. అంటే ఆరోజు మార్కెట్లు ముగిసేలోపు కొన్న వారికి బోనస్ షేర్లు రానున్నాయి. ఆ వివరాలు తెలుసుకుందాం.

దేశంలోని అతిపెద్ద పారిశ్రామిక వ్యవస్థల్లో ఒకటైన జిందాల్ గ్రూప్ అనుబంధ సంస్థ జిందాల్ వరల్డ్ వైడ్ తమ షేర్ హోల్డర్లకు ఇటీవలే బంపర్ ఆఫర్ ప్రకటించింది. బోనస్ షేర్లు ప్రకటించింది. ఈ వారమే ఎక్స్ బోనస్ ట్రేడింగ్ జరపనుంది. . 1:4 నిష్పత్తిలో బోనస్ షేర్లు అందించేందుకు ఫిబ్రవరి 28, 2025ను రికార్డు తేదీ నిర్ణయించింది. అంటే ఆ రోజు ఎక్స్ బోనస్ ట్రేడ్ చేపడుతుంది. ఫిబ్రవరి 27వ తేదీ మార్కెట్లు ముగిసే సమయానికి ఈ కంపెనీ షేర్లు కొనుగోలు చేసిన వారికి బోనస్ షేర్లు వస్తాయి. 1 షేరు కొంటే మరో 4 షేర్లు ఉచితంగా అందిస్తారు.

రికార్డు తేదీ ఫిబ్రవరి 28 నాటికి ఈ కంపెనీ షేర్లు కలిగి ఉన్న వారికి ప్రతి 1 షేరుకు 4 షేర్లు ఉచితంగా బోనస్ రూపంలో జారీ చేస్తారు. ఈ బోనస్ షేర్లు ఫ్రీ రిజర్వుల నుంచి కేటాయిస్తోంది కంపెనీ. ఈ బోనస్ షేర్ల జారీ తర్వాత వాటాదారుల డీమ్యాట్ ఖాతాల్లో షేర్ల సంఖ్య నాలుగు రెట్లు పెరగనుంది. 1:4 నిష్పత్తిలో కాబట్టి రికార్డు తేదీ నాటికి 100 షేర్లు కొన్న వారికి 400 షేర్లు ఉచితంగా వస్తాయి. అంటే డీమ్యాట్ ఖాతాలో మొత్తం 500 షేర్లు వచ్చి చేరతాయి. అయితే బోనస్ షేర్ల తర్వాత షేరు ధర తగ్గుతుంది. రికార్డు తేదీ తర్వాత తక్కువ ధరకే ఈ కంపెనీ షేర్లు లభిస్తాయి. జిందాల్ వరల్డ్ వైడ్ షేర్లు ఫిబ్రవరి 24వ తేదీన స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ రోజున మధ్యాహ్నం 12 గంటల సమయానికి 5 శాతం లాభంతో రూ.372 పైన ట్రేడవుతోంది. గడిచిన మూడు నెలల్లో ఈ స్టాక్ ధర 15 శాతం మేర పెరిగింది. క్రితం నెల రోజుల్లో షేరు ధర 10 శాతం తగ్గింది. కానీ, గత 5 సంవత్సరాల్లో చూసుకుంటే ఈ స్టాక్ ఏకంగా 540 శాతం మేర లాభాలు ఇచ్చింది. లక్ష రూపాయలు పెట్టిన వారికి ఏకంగా రూ.6.40లక్షల వరకు అందించింది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ఠ ధర రూ.471.20 వద్ద ఉండగా కనిష్ఠ ధర రూ.273.45గా ఉంది. కంపెనీ మార్కెట్ విలువ రూ.7470 కోట్లుగా ఉంది. జిందాల్ వరల్డ్ వైడ్ కంపెనీ అహ్మదాబాద్ కేంద్రంగా సేవలందిస్తున్న జిందాల్ గ్రూప్ ఫ్లాగ్ షిప్ కంపెనీ. ఇంటిగ్రేటెడ్ టెక్స్ టైల్ ఫాబ్రిక్స్ తయారు చేస్తుంది. డినిమ్ ఫ్యాబ్రిక్‌లో ఆసియాలో అతిపెద్ద కంపెనీగా కొనసాగుతోంది.

# తులం ఎంతంటే?




బంగారం కొనేందుకు ఇదే మంచి అవకాశం. వరుసగా రెండు రోజులు దిగివచ్చిన బంగారం ధరలు ఇవాళ అదే రేటు వద్ద స్థిరంగా కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు వరుసగా దిగివస్తున్న క్రమంలో దేశీయంగా ఆ ప్రభావం కనిపిస్తోంది. ఈ క్రమంలో ఫిబ్రవరి 24వ తేదీన హైదరాబాద్ మార్కెట్లో తులం బంగారం, కిలో వెండి రేటు ఎంతెంత ఉన్నాయో తెలుసుకుందాం. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల్లో బంగారం అనేది కచ్చితంగా ఉంటుంది. భారతీయ ప్రజల జీవన విధానంలో బంగారం ఒక భాగమైపోయింది. ఏ పండగొచ్చినా, ఇంట్లో ఏ శుభకార్యమైనా, పెళ్లిళ్లు అయినా బంగారం ఉండాల్సిందే. పేదల నుంచి ధనికుల వరకు తమ స్తోమతకు తగినట్లుగా బంగారం కొనుగోలు చేస్తూనే ఉంటారు. అందుకే మన దేశంలో బంగారం క్రయ విక్రయాలు ఏడాది పొడవునా జరుగుతాయి. ధరలు పెరిగినా, తగ్గినా గిరాకీ ఉంటూనే ఉంటుంది. అలాంటి పసిడి ధరలు ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ఎంతో ముఖ్యం. గత కొద్ది నెలల నుంచి బంగారం ధరలు రికార్డ్ స్థాయిలో పరుగులు పెడుతున్నాయి. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పసడి ధరలు రాకెట్ వేగంతో వెళ్తున్నాయి. అయితే, గత రెండు రోజులుగా పసడి ధరలు కాస్త దిగివచ్చి ఊరట కల్పించాయి. ఇవాళ అదే రేటు వద్ద స్థిరంగా ఉన్నాయి. ఈ క్రమంలో ఫిబ్రవరి 24వ తేదీన బంగారం, వెండి రేట్లు తెలుసుకుందాం. అంతర్జాతీయ మార్కెట్లోనూ బంగారం ధరలు వరుసగా దిగివస్తున్నాయి. స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు రెండు రోజుల్లో దాదాపు 20 డాలర్లకుపైగా తగ్గింది. ప్రస్తుతం ఔన్సు గోల్డ్ రేటు 2926 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇక స్పాట్ సిల్వర్ రేటు ఔన్సుకు 32.41 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. మరోవైపు.. మన దేశ కరెన్సీ రూపాయి మారకం విలువ స్థిరంగా రూ.86.675 వద్ద అమ్ముడవుతోంది. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు వరుసగా రెండు రోజుల పాటు దిగివచ్చి ఇవాళ అదే ధరల వద్ద స్థిరంగా కొనసాగుతు న్నాయి. ఇవాళ 22 క్యారెట్ల బంగారం రేటు 10 గ్రాములకు రూ.80 వేల 450 వద్ద ట్రేడవుతోంది. ఇక 24 క్యారెట్ల మేలిమి గోల్డ్ రేటు తులానికి రూ.87 వేల 770 వద్ద స్థిరంగా కొనసాగుతోంది.

హైదరాబాద్ మార్కెట్లో వెండి రేట్లు గత రెండు రోజుల్లో రూ.1000 మేర తగ్గిన సంగతి తెలిసింది. ఇవాళ ఏ మార్పు లేకుండా స్థిరంగా కొనసాగుతోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ. 1,07,000 వద్ద ట్రేడవుతోంది. పైన చెప్పిన బంగారం, వెండి ధరలు సోమవారం ఉదయం 7 గంటల సమయంలోనివి. అయితే మధ్యాహ్నానికి బంగారం, వెండి రేట్లు మారిపోతుంటాయి. అలాగే జీఎస్టీ వంటి పన్నులు కలిపితే ధరల్లో మార్పు ఉంటుంది. ప్రాంతాలను బట్టి వేరు వేరుగా రేట్లు ఉంటాయి. కొనుగోలు చేసే ముందే తెలుసుకోవడం మంచిది.

# 2వేల మంది యూఎస్ఎయిడ్ ఉద్యోగులపై వేటు







భారత ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు అందించే 21 మిలియన్ డాలర్లు (రూ.187 కోట్లు) ఆర్థి సాయాన్ని ఇటీవల యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్) రద్దు చేయడం. భారత ఎన్నికల్లో జోక్యం చేసుకోడానికి మాజీ అధ్యక్షుడు బైడెన్ ప్రయత్నించారంటూ పరోక్షంగా ఆరోపించడం కలకలం రేగింది. కీలకమైన ఉద్యోగులు తప్పించి.. 16 వందల మందిని తొలగించి.. వేలాది మందిని సెలవుపై పంపారు.

పలు దేశాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు, మానవతా సాయానికి యూఎస్ ఎయిడ్ సంస్థ ద్వారా అందుతున్న నిధులను డొనాల్డ్ ట్రంప్ నిలిపివేసిన విషయం తెలిసిందే. తాజాగా, ఆ సంస్థలోని 2 వేల మంది ఉద్యోగులను తొలగిస్తూ ఉత్తర్వులు వెలువరించారు. మిగితావారిలో కొందర్ని మినహాయించి వేలాది ఉద్యోగులను బలవంతపు సెలవుపై పంపుతున్నట్లు యూఎస్ఎయిడ్ వెబ్‌సైట్‌లోని నోటీసు ద్వారా తెలుస్తోంది. ఉద్యోగుల తొలగింపు విషయంలో ఫెడరల్ జడ్జి అనుమతుల తర్వాతే ట్రంప్ యంత్రాంగం ముందుకెళ్లింది.

ప్రభుత్వ చర్యలను నిలిపివేస్తూ ఉత్తర్వులను జారీ చేయాలని కోరిన ఉద్యోగుల విజ్ఞప్తిని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి కార్ల్ నికోలస్ తిరస్కరించారు. అనవసరపు వ్యయాలను తగ్గించి, ప్రభుత్వ శాఖల్లో పారదర్శకతను పెంచేలా ఎలాన్ మస్క్ నేతృత్వంలోని డోజ్ ఇప్పటికే చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో యూఎస్ఎయిడ్ ఉద్యోగులపై వేటు వేసింది. తాజాగా తీసుకొన్న ఈ నిర్ణయం మిగతా ఉద్యోగుల్లో భయాందోళనకు గురిచేస్తోంది. యూఎస్ఎయిడ్‌పై ఇప్పటికే ఉగ్రవాదుల సంస్థగా ట్రంప్, మస్క్ ఆరోపణలు చేస్తూ.. అందుకే నిధులను ఆపేస్తున్నట్లు ప్రకటించారు. ఇందులో భాగంగా దాదాపు 600 మంది సిబ్బందిని కార్యాలయ భవనంలోకి వెళ్లనీయకుండా నిలిపివేశారు. అయితే, ఈ ఆదేశాలపై ఫెడరల్ జడ్జి అమీర్ అలీ గతవారం తాత్కాలికంగా స్టే విధించారు. యూఎస్ఎయిడ్ ద్వారా సాయం అందించడానికి అమెరికా కాంగ్రెస్ సభ్యులు ఆమోదం తెలిపినప్పుడు ప్రభుత్వం దాన్ని ఎలా నిలిపేయగలదని న్యాయమూర్తి ప్రశ్నించారు. కానీ, ట్రంప్ మాత్రం తన చర్యలను సమర్థించుకోవడం గమనార్హం. భారత్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడానికి యూఎస్ఎయిడ్ ద్వారా బైడెన్ ప్రభుత్వం రూ.182 కోట్లు ఇచ్చిందని ట్రంప్ పదేపదే ఆరోపించారు. ఇకపై అటువంటి నిధులను రద్దు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో ఒకటైన భారత్ వద్ద బోల్డంత డబ్బుందని, ఆ దేశానికి తామెందుకు నిధులు ఇవ్వాలని ప్రశ్నించారు. దీంతో ఈ విషయంపై ఇరుదేశాల మధ్య భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. అయితే, భారత్‌లో ఓటింగ్ శాతం పెంచేందుకు యూఎస్ఎయిడ్ గతేడాది ఎలాంటి నిధులు ఇవ్వలేదని తాజాగా కేంద్ర ఆర్థిక శాఖ నివేదిక స్పష్టం చేసింది.

# ట్రంప్ అవమానిస్తే ప్రధాని మోదీ నవ్వారా..?



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల అమెరికాలో పర్యటించారు. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత ప్రధాని మోదీ ఆ దేశానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలు వైట్‌హౌస్‌లో భేటీ అయి.. పలు విషయాలు, ఒప్పందాలపై చర్చలు జరిపారు. ఈ క్రమంలోనే సమావేశం తర్వాత జాయింట్ ప్రెస్‌మీట్ పెట్టారు. ఈ మీడియా సమావేశంలో ప్రధాని మోదీని డొనాల్డ్ ట్రంప్ అవమానించారని.. అయినప్పటికీ ప్రధాని మోదీ అందుకు నవ్వారని సోషల్ మీడియాలో కొన్ని వీడియోలు తెగ వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలోనే అసలు ఆరోజు ఏం జరిగింది. నిజంగానే ప్రధానిని ట్రంప్ అవమానించారా. ట్రంప్ అవమానిస్తే మోదీ నవ్వారా అనే దానిపై తెలుగు పోస్ట్ ఫ్యాక్ట్‌చెక్ చేసింది.

ప్రధాని మోదీని వైట్‌హౌస్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అవిమానించినట్లు వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు నిజమే కానీ.. అవి ప్రధాని మోదీని ఉద్దేశించినవి కావు. అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను కొందరు తప్పుగా ప్రధాని మోదీ గురించి అన్నారని వైరల్ చేస్తున్నారు.

ఈనెల 12వ తేదీన ప్రధాని మోదీ ఫ్రాన్స్ నుంచి అమెరికా చేరుకున్నారు. ట్రంప్ అధ్యక్షుడు అయిన తర్వాత తొలిసారి వీరిద్దరి మధ్య మొట్టమొదటి ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. వైట్‌హౌస్‌లో ట్రంప్‌తో భేటీ అయిన ప్రధాని మోదీ.. భారత్-అమెరికా మధ్య వ్యూహాత్మక అంశాలపై చర్చించారు. ఆ తర్వాత ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి డొనాల్డ్ ట్రంప్.. మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అమెరికన్ జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు ఇద్దరు నేతలు సమాధానాలు చెప్పారు. ఇరు దేశాల మధ్య పన్నులు, 26/11 ముంబై దాడుల సూత్రధారి తహవూర్ రాణా అప్పగింత, అక్రమ వలసదారులు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం గురించి ఇద్దరు నేతలు మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా రెండు దేశాల మధ్య రక్షణ సహకారంలో భాగంగా ఎఫ్-35 ఫైటర్ జెట్ల సరఫరా గురించి కూడా స్పందించారు. రెండు రోజుల అమెరికా పర్యటన సందర్భంగా పలువురు ఇతర నేతలతో కూడా మోదీ భేటీ అయ్యారు. ఇక ట్రంప్, మోదీ కలిసి పాల్గొన్న జాయింట్ ప్రెస్ కాన్ఫరెన్స్‌కు సంబంధించిన ఒక వీడియో క్లిప్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. "అంతా చూస్తుండగానే బహిరంగంగా ప్రధాని మోదీని ట్రంప్ అవమానిస్తుం డగా.. మోదీ మాత్రం నవ్వుతున్నారని.. అందుకే చదువు అనేది చాలా ముఖ్యం" అంటూ ఆ వీడియో క్యాప్షన్ ఉంచారు. "మీరు వేసిన ప్రశ్నకు నేను సమాధానం ఇస్తాను. తీవ్ర అసమర్థత విషయంలో నేను మీతో ఏకీభవిస్తున్నాను" అంటూ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలతో ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఉన్న ఆ ఇద్దరు నాయకులతో పాటు అంతా నవ్వారు. అయితే ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రధాని మోదీ గురించేనని.. ఆయన ఉండగానే అవమానిస్తున్నారని ఆ వీడియో వైరల్ అవుతోంది. అంతేకాకుండా అది అర్థం కాక.. ఆ జోక్‌కి మోదీ నవ్వుతున్నారని పేర్కొంటున్నారు.

అయితే దీనికి సంబంధించిన పూర్తి వీడియో చూస్తే అసలు విషయం తెలుస్తుంది. ట్రంప్ చేసిన వ్యాఖ్యలు మోదీ గురించి కాదని అర్థం అవుతుంది. ఆ వ్యాఖ్యలు అమెరికాలో గతంలో అధికారంలో ఉన్న జో బైడెన్ సర్కార్‌ను ఉద్దేశించి ట్రంప్ చేశారు. మోదీ-ట్రంప్ జాయింట్ ప్రెస్ కాన్ఫరెన్స్ వీడియోల కోసం సెర్చ్ చేయగా.. హిందూస్తాన్ టైమ్స్ పబ్లిష్ చేసిన ఒక వీడియో కనిపించింది. "ప్రధాని మోదీతో ప్రెస్ కాన్ఫరెన్స్‌లో బైడెన్‌ను ట్రంప్ ఎగతాళి చేశారు" అనే హెడ్డింగ్‌తో ఉన్న వీడియో కనిపించింది.

ఆ వీడియోలో.. ట్రంప్ అధ్యక్షుడైన తర్వాత భారత్-అమెరికాల మధ్య ఉన్న సంబంధాల గురించి మోదీని ఓ జర్నలిస్ట్ ప్రశ్న అడిగాడు. ఈ ప్రశ్న మోదీ పూర్తిగా సమాధానం ఇచ్చేలోపే మధ్యలో కలగజేసుకున్న ట్రంప్ "అది మీ ప్రశ్న.. కానీ నేను దానికి సమాధానం ఇస్తాను. మీ అసమర్థతతో నేను అంగీకరిస్తున్నాను. మేము అద్భుతమైన సంబంధాన్ని కలిగి ఉండబోతున్నాము" అని సమాధానం ఇచ్చారు. ఇక అదే విలేకరుల సమావేశానికి సంబంధించిన మరో వీడియోలో అమెరికాలో గత ప్రభుత్వ పరిపాలన గురించి అడిగిన ప్రశ్న అని.. అది ప్రధాని మోదీ గురించి కాదని స్పష్టంగా తెలుస్తోంది. ఇక అమెరికా అధికారిక వెబ్‌సైట్ whitehouse.gov కూడా విలేకరుల సమావేశానికి సంబంధించిన ట్రాన్స్‌స్క్రిప్ట్‌ను పంచుకుంది. ట్రంప్ మాట్లాడింది ప్రధాని మోదీ గురించి కాకుండా గత ప్రభుత్వ పరిపాలన గురించి మాట్లాడుతున్నారని స్పష్టంగా చూపించే స్క్రీన్ షాట్ కనిపించింది.

# పురుష పోలీసులకు మేకప్ శిక్షణ..

## మార్షల్స్‌లో అవసరం కానీ ఇందులో ఎందుకబ్బా?



సాదారణంగా ఎక్కడైనా సరే పోలీసులకు మార్షల్ ఆర్ట్స్, గన్ ఫైరింగ్, రన్నింగ్, నేరస్థులను పట్టుకోవడానికి అవసరమైన అన్ని వాటిల్లో శిక్షను ఇస్తుంటారు. కానీ మనం ఇప్పుడు చూడబోయే పోలీసులు మాత్రం మేకప్‌లో శిక్షణ తీసుకుంటున్నారు. అలా అని వారు ఇతరులకు వేసేందుకు ఈ కోర్సు నేర్చుకోవడం లేదు. వాళ్లకు వాళ్లు మేకప్ వేసుకోవడానికే ఈ శిక్షణ తీసుకుంటున్నారు. అసలు అక్కడి సర్కారు ఈ నిర్ణయం ఎందుకు తీసుకుంది, పోలీసులకు మేకప్‌తో పనేంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

కానిస్టేబుళ్ల నుంచి పైఅధికారుల వరకు పోలీసు రంగంలో పని చేసే ప్రతీ ఒక్కరికి.. నిందితులను పట్టుకొని, వారికి శిక్ష పడేలా చేయడానికి కావాల్సిన ప్రతీ శిక్షణను ఇస్తుంటారు. గన్ ఫైరింగ్ దగ్గర నుంచి జాగిలాలను వాడడం, ఆధారాలు సేకరించడం, వాటిని కోర్టులో హాజరపరచడం వరకు అన్ని నేర్పుతుంటారు. కానీ మనం ఇప్పుడు చూడబోయే పోలీసులు మాత్రం మేకపోలీసులో శిక్షణ పొందుతున్నారు.

జపాన్‌లోని ఓ పోలీసు అకాడమీ తమ వద్ద శిక్షణ పొందుతున్న పురుష అధికారులకు.. ఎవరూ ఇవ్వని శిక్షణ ఇస్తోంది. ముఖ్యంగా బ్యూటీ కన్సల్టెంట్లను పిలిపించి మరీ మేకప్ కళలో శిక్షణ ఇప్పిస్తోంది. ఫుకుషిమాలోని పోలీసు అకాడమీలో 2025 జనవరి నెలలో మొత్తం 60 మంది పోలీసు అధికారులకు మేకప్ కోర్సు ప్రారంభించినట్లు.. అక్కడి స్థానిక మీడియా సంస్థలు తెలిపాయి. ఐబ్రోస్ చేసుకోవడం, పెన్సిల్ వాడడం, మాయిశ్చరైజింగ్ స్కిన్, ప్రైమర్లు పూసుకోవడం, అప్పుడప్పుడూ మాస్కులు, ఫేస్ ప్యాకులు వేసుకో వడం, హెయిర్ స్టైలింగ్ వంటి వాటన్నిటిని నేర్పిస్తున్నారు.

అయిదే ఇందుకోసం ప్రముఖ జపనీస్ కాస్మటిక్స్ బ్రాండ్ షిసోడో నుంచి ప్రొఫెషనల్ మేకప్ కన్సల్టెంట్లను పోలీసు అకాడమీకి రప్పిస్తున్నారు. వారి చేత కూడా అప్పడప్పుడూ అనేక మెళుకవలు నేర్పిస్తున్నారు. ఈ విషయం తెలుసున్న వారంతా షాక్ అవుతున్నారు. అసలు పోలీసు అధికారులకు అందులోనూ పురుష క్యాడెట్లకు మేకప్ ఎందుకని ప్రశ్నిస్తున్నారు. దీనికి స్పందించిన పోలీసు అకాడమీ.. దీని వెనుక ఓ కారణం ఉందని చెప్పింది. ముఖ్యంగా పోలీసులు అంటే సమాజంలోని వివిధ వర్గాలకు చెందిన వారందరితోనూ కలిసి పని చేయాల్సి ఉంటుందని వివరించింది.

ఎంతో మందిని కలిసే పోలీసులు శుభ్రంగా, అందంగా ఉంటే చూసేందుకు బాగుంటుందని.. అపరిశుభ్రంగా కనిపిస్తే వారితో మాట్లాడేందుకు కూడా కొందరు ఇష్టపడరని తెలిపింది. అయితే మహిళా పోలీసులకు ఎంతో కొంత మేకప్‌పై అవగాహన ఉంటుందని.. కానీ పురుషులు పెద్దగా ఆసక్తి చూపరని వివరించారు. అందుకే తాము పురుష పోలీసులకు మేకప్ శిక్షణ ఇప్పిస్తున్నట్లు వెల్లడించారు. మరి పోలీసుల అధికారులకు మేకప్ శిక్షణ మీకెలా అనిపిస్తుందో కామెంట్ల రూపంలో వెల్లడించేయండి.

# ముఖ్యమంత్రి గ్రాడ్యుయేట్లకు చేసిందేమీ లేదు

**కేసిఆర్ కుటుంబాన్ని విమర్శించడమే పనా?**

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణ రావు**

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :**



కరీంనగర్ పట్టణంలో ఆదివారం రోజు జరిగిన గ్రాడ్యుయేట్ల ఎన్నికల సమావేశంలో కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీలపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జి.వి.రామకృష్ణారావు కరీంనగర్ లో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ రావు మాట్లాడుతూ... గ్రాడ్యుయెట్ల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో పరోక్షంగా, కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయవద్దని అన్నారని, రేవంత్ రెడీ ఏ అభివృద్ధి పనులు చేయకపోయినా, ఆ పనులన్నీ తాను చేశానని సమావేశంలో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేసారన్నారు. పట్టభద్రులు తెలివైనవారు కాబట్టి సమావేశంలో సీఎం మాటలను వారు నమ్మలేదని అందుకే సభ వైపు నుండి ఎటువంటి స్పందన రాలేదన్నారు. సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రాడ్యుయేట్ల సంక్షేమ కార్యక్రమాలపై ప్రసంగిస్తారని, 2023 సార్వత్రిక ఎన్నికల సమయంలో గ్రాడ్యుయేట్లకు ఇచ్చిన వాగ్దానాలపై మాట్లాడుతారని ప్రజలు, గ్రాడ్యుయేట్లు ఆశించారని కానీ రేవంత్ రెడ్డి తన సాధారణ రాజకీయ ప్రసంగం చేశారన్నారు. దానికి అర్థం లేదు, ఎప్పటిలాగే కెసిఆర్ కుటుంబంపై దాడి చేశారని 2023 మేలో ప్రియాంక గాంధీ సమక్షంలో జరిగిన యూత్ డిక్లరేషన్ లో చేరిన వాగ్దానాల గురించి రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడలేదని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జి వి రామకృష్ణారావు ప్రశ్నించారు ? మహిళా విద్యార్థులకు స్కూటీ పంపిణీ గురించి రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడలేదని, తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన వ్యక్తులకు గుర్తింపు కార్డులు అందించడం గురించి రేవంత్ రెడ్డి ఎందుకు ఎటువంటి ప్రకటనలు చేయలేదని, తెలంగాణ అమరుల కుటుంబానికి నెలకు 25,000 పెన్షన్, ఇంటికే ఒక్క ఉదోగం ఇవ్వడం గురించి రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడలేదని నిరుద్యోగ యువతకు నెలకు 4000 రూ నిరుద్యోగ భృతి పంపిణీ గురించిఎందుకు మాట్లాడలేదని యువజన కమిషన్ ఏర్పాటు చేసి, దీనిలో యువతకు 10,00,000 వడ్డీ లేని రుణం మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు? తెలంగాణ యువత స్వయం ఉపాధి కోసం ఉపయోగించే గ్రామీణ యువజన ఆర్థిక సంస్థ, వెయ్యి కోట్ల నిధి ఎక్కడ ఉంది?

ప్రతి విద్యార్థికి ఐదు లక్షలు జారీ చేసిన విద్యా భరోసా కార్డు ఏమైంది? ఎస్సీ ఎస్టి విద్యా జ్యోతి పథకం ఎక్కడ ఉంది? దీని ద్వారా గ్రాడ్యుయేషన్ విద్యార్థికి 25,000 రూపాయిలు, పీజీ పూర్తి చెందిన విద్యార్థికి లక్ష రూపాయలు ఇస్తామని ఏమైదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీల సహాయంతో స్థాపించబడిన పరిశ్రమలు , వ్యాపారాల కేంద్రంలో 75% ఉదోగా రిజర్వేషన్లు కల్పించడం ఏమైంది? పైన పేర్కొన్న పథకాలకు సీఎం రేవంత్ రెడ్డి దగ్గర సమాధానం లేదని అందుకే ఆయన తన ప్రసంగాన్ని పక్కదారి పట్టించి కేసిఆర్ కుటుంబం పై దాడి చేశారని, రేవంత్ రెడ్డి గత 14 నెలల్లో కనీసం 30 సార్లు ఢిల్లీ కి వెళ్లారు, కానీ ఢిల్లీ కి వెళ్ళినన్నిసార్లు కూడా సచివాలయానికి వెళ్లలేదన్నారు. రేవంత్ రెడ్డి పట్టభద్రుల ఓట్ల కోసం మాజీ ప్రధాని పీవీ నర్సింహా రావు చేసిన మంచి పనులను గుర్తుచేసినారని ఎందుకంటే గాంధీ ల పేరు చెపితే ఓట్లు రావు అని రేవంత్ గ్రహించారు. పీవీ కి సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీ చేసిన అవమానం ఎవ్వరు మరిచిపోలేదని కానీ ఇప్పుడు కాంగ్రెస్ కి ఓట్లు రావాలంటే పీవీ ని వాడుకోవలిసి పరిస్థితి వచ్చిందని ఈ పట్టభద్రుల ఎన్నికలో కాంగ్రెస్, బీజేపీ ఓటమి కాయం అని బిఅరెస్ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి..

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**



వేసవిలో అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యుత్తు శాఖ అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యుత్ సరఫరా ఇన్ పుట్, ఔట్ పుట్ గురించి, ట్రాన్స్ ఫార్మర్లు, ఫీడర్ల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

వేసవిలో విద్యుత్ వినియోగం పెరుగుతుందని, పెరుగుదలకు అనుగుణంగా ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశించారు. వేసవిలో విద్యుత్ వినియోగం పెరిగే అవకాశమున్నందున, ముందస్తు ప్రణాళికలతో అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్లు, ఇతర సాంకేతిక పరంగా ఎదురయ్యే అంశాలలో లోపాలు ఉంటే వెంటనే సరిచేయాలని తెలిపారు. ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు సిద్ధంగా ఉంచడం, లోడ్ మేనేజ్‌మెంట్‌కు ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం వంటి చర్యలను అమలు చేయాలని పేర్కొన్నారు. ఉప విద్యుత్తు కేంద్రాలు, నూతన పోల్స్ ఏర్పాటుకు అవసరమైన అటవీ భూముల కొరకు 28న విద్యుత్తు, అటవీ అధికారులతో సమావేశం నిర్వహించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో 33/11 కెవి ఉప విద్యుత్ కేంద్రాలు 48 ఉన్నాయని, వాటి పరిధిలో ప్రతి రోజు విద్యుత్తు వినియోగం నమోదులు చేయాలని ఆదేశించారు. సిబ్బంది చాలా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా వ్యవసాయ, పారిశ్రామిక, గృహ వినియోగదారులకు అంతరాయం లేకుండా 24 గంటలు నిరంతరాయ సరఫరా ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్తు

శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, డీఈ పాపిరెడ్డి, టెక్నికల్ డీఈ వెంకటేశం, ఆపరేషన్ ఈడీఈ నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 (జనం సాక్షి)**



ఇంటర్మీడియట్, పదవతరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 5 నుండి 25 మార్చి వరకు ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 38 కేంద్రాలలో ఈ పరీక్షలు నిర్వహిస్తామని, 8743 మంది మొదటి సంవత్సరం, 9726 మంది ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయనున్నారని తెలిపారు..ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు రాయవలసి వుంటుందని తెలిపారు. ఇందుకు 38 మంది చీఫ్ సూపరింటెండెంట్, 38 మంది డిపార్టుమెంటల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు.. రెండు ఫ్లయింగ్ స్క్వాడ్, 6 సీటింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.పదవ తరగతి వార్షిక పరీక్షలు జిల్లాలో 64 కేంద్రాల్లో 12,579 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, ఇందులో 6127 మంది బాలురు, 6452 మంది బాలికలు పాల్గొన నున్నారనీ తెలిపారు. 16 వొకేషనల్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఐదుగురు రూట్ అధికారులు, 22 మంది కస్టోడియన్స్, 22 జాయింట్ కస్టోడయన్స్, 11 మంది సెంటర్ కస్టోడయాన్స్, 3 ఫ్లయింగ్ స్క్వాడ్, 12 సీటింగ్ స్క్వాడ్, 698 మంది ఇన్విజిలేటర్ లను నియమించడం జరిగిందని తెలిపారు.ఆయా పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు గ్రామీణ, ఇతర ప్రాంతాల నుండి పరీక్షల సమయానికి కేంద్రానికి చేరుకునేందుకు ఆయా సమయానికి బస్సులను ఆయా రూట్లలో నడపాలని తెలిపారు.

పరీక్షల నిర్వహణ సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో ఒక ఎఎన్ఎం లను అవసరమైన మందులతో నియమించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో శానిటేషన్ కార్యక్రమాలు ప్రతీ రోజు నిర్వహించాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. జవాబు పత్రాలను బి ఎన్ పి ఎస్ సిస్టమ్ ప్రకారం పోస్టాఫీసు లలో స్వీకరించాలని, తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.విక్టర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి షేక్ సలాం, జిల్లా విద్యా శాఖాధికారి రాజు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్ర శేఖర్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్ కుమార్, ఆర్టీసీ, పోస్టల్, ట్రెజరీ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపం

**ముత్తారం ఫిబ్రవరి 25(జనంసాక్షి)**



**నిర్వాహకులపై డి ఆర్డి ఓ, డి జి ఆర్ ఓ ఆగ్రహం**

ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల తోపాటు కస్తూర్బా గాంధీ మహిళా పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతలేక పోవడంతో నిర్వాహకులపై డిఆర్డిఓ, డిజి ఆర్వో కళిందిని ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం రోజున మండలంలోని ఎన్నికలను నిర్వహణ పోలింగ్ కేంద్రాలకు పరిశీలించడానికి వచ్చిన డిఆర్డిఓ, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆమె తనిఖీ చెశారు. ముందుగా మండలంలోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,తోపాటు కస్తూర్బా గాంధీ పాఠశాలలోని, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.పాఠశాలలో మధ్యాహ్న భోజనం రుచి లేదని, నాణ్యత లేదని మండిపడ్డారు. విద్యార్థుల హాజరు శాతానికి, వండిన భోజనానికి వత్యాసం కనిపించడంతో అసహనం వ్యక్తం చేశారు. మరొకసారి ఇలాంటి సంఘటనలు జరిగితే నిర్వాహకులతోపాటు ఉపాధ్యాయులపై చర్యలు తప్పమని హెచ్చరించారు. అనంతరం సెర్ప్ ఆధ్వర్యంలో మహిళలు ఆర్థికంగా ఎదిగాలని ఉద్దేశంతో అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసి చేపట్టిన కార్యక్రమాలను పరిశీలించారు..ఈ కార్యక్రమంలో ఏపిఎం పద్మ, సీసీలు రాజ్యలక్ష్మి, తిరుపతి, టెక్నికల్ అసిస్టెంట్ అంజయ్య, పంచాయతి కార్యదర్శి నరేష్, తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

**గోదావరిఖని ఏసిపీ మడత రమేష్**

**మంథని (జనంసాక్షి)**



: విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాల సాధన కు మార్గం ఏర్పాటు చేసుకోవాలని గోదావరి ఖని ఏసీపీ మడత రమేష్ అన్నారు. మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఏసీపీ రమేష్ మాట్లాడుతూ.. తల్లి తండ్రులు ఎంతో కష్ట నష్టాలకు ఓర్చి పిల్లలను ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరికను నిజం చేయాల్సిన బాధ్యత పిల్లలపై ఉందన్నారు. నేటి కాలంలో సెల్ ఫోన్లు మంచికి బదులు చేడుకే ఎక్కువ ఉపయోగి స్తున్నారాన్నారు. తప్పుఒప్పులు తెలుసుకొని మంచి వ్యక్తులుగా సమాజం గర్వించే విధంగా ఎదగలన్నారు. కళాశాలలో అధ్యాపకులు చెప్పిన ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. తప్పులు చేస్తేనే తమ దగ్గరకు వస్తారని, ఎలాంటి తప్పులు చేయకుండా ఉంటేనే పోలీస్ స్టేషన్ గడప తొక్కే అవసరం ఉండదన్నారు. నేటి విద్యార్థి దశలో చేసే కొన్ని అనవసర పనులు తాత్కాలికంగా ఆనందం ఇచ్చినా భవిష్యత్తును నాశనం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో తాజా,మాజీ ప్రిన్సిపాళ్ళు సయ్యద్ సలీం, అంబరీష్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎక్స్ ప్లోరికా క్రీడావార్షికోత్సవం

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :**



స్థానిక జ్యోతినగర్ ఎక్స్ ప్లోరిక పాఠశాల వార్షిక క్రీడా దినోత్సవ వేడుకలు "స్పోర్ట్స్ స్పార్ట" అనే పేరుతో తిమ్మాపూర్ మండలం అల్గునూర్ లోని పారమిత వరల్డ్ పాఠశాలలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హాజరైన పాఠశాల డైరెక్టర్ వి.యు.యం.ప్రసాద్ జ్యోతిప్రజ్వలన చేసి, పాఠశాల క్రీడా పతాకాన్ని ఎగురవేసి, క్రీడాజ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులచే నిర్వహించ బడిన కవాతు, విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా విద్యార్థులకు వివిధ ఆటల పోటీలను నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి వారిని ప్రోత్సహించారు. తల్లిదండ్రులకు వారి తల్లిదండ్రులలో ఉల్లాసాన్ని నింపే ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. విద్యార్థులు వారి నానమ్మలు ,అమ్మమ్మలు, తాతయ్యలు ఆటలు ఆడుతుంటే సంతోషం తో కేరితంతలు కొట్టారు. ఈ సందర్భంగా క్రీడాకార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులను వారి కుటుంబ సభ్యులను, క్రీడలలో గెలుపొందిన వారిని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్. ఇ. ప్రసాద్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ ప్రసూన , అనూకర్ రావు, రష్మిత, రాకేశ్,ప్రాచీ, వినోద్ రావు, వి.యు.యం. ప్రసాద్, టి. యస్. వి. రమణ, హన్మంతరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శర్మిష్ట, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణలో లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటు

**బయో ఏషియా 2025 ప్రారంభోత్సవంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

**మంథని, (జనంసాక్షి)**



తెలంగాణ లో లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నట్లు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలిపారు. సంబంధిత పరిశ్రమల భాగస్వామ్యంతో సైన్స్ అండ్ టెక్నాలజీలో ప్రపంచ స్థాయి నిపుణులను తయారు చేసేలా కోర్సులకు రూపకల్పన చేయబోతున్నట్లు స్పష్టం చేశారు. మంగళవారం బయో ఏషియా 2025 " ప్రారంభోత్సవంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రసంగించారు. లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ సాధించిన ప్రగతి... ప్రపంచ పటంలో తెలంగాణ ను ప్రత్యేక స్థానానికి తీసుకెళ్ళింది. ఈ ప్రయాణం ఇప్పుడు మొదలైంది కాదు.. రెండు దశాబ్దాల కిందట మొదలైంది.. ఈ స్ఫూర్తి తో తెలంగాణ బ్రాండ్ ను విశ్వ వ్యాప్తం చేస్తాం.. అని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ ను నంబర్ వన్ గా మార్చడం లో "జీనోమ్ వ్యాలీ" పాత్ర కీలకమని, "హార్ట్ ఆఫ్ ది లైఫ్ సైన్సెస్" జీనోమ్ వ్యాలీని రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రంలో ఉపాధి కల్పనలో లైఫ్ సైన్సెస్ రంగం కీలక పాత్ర పోషిస్తుంది. ప్రత్యక్షంగా 51వేల మందికి, పరోక్షంగా 1.5 లక్షల మంది ఉపాధి పొందుతున్నారు. స్కిల్ యూనివర్సిటీ ద్వారా లైఫ్ సైన్సెస్ పరిశ్రమల కు అవసరమైన నైపుణ్య మానవ వనరులను అభివృద్ధి చేస్తామన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టి రాష్ట్రాభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది దావోస్ పర్యటనలో తెలంగాణ లో రూ.1.78 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేలా ఒప్పందాలు చేసుకున్నట్లు తెలిపారు. పారిశ్రామికవేత్తలకు తెలంగాణ పై ఉన్న నమ్మకం, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పై ఉన్న భరోసా ను చాటి చెప్పేందుకు ఇది నిదర్శనం అన్నారు.

## పుట్కూరి నరేందర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించండి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 (జనం సాక్షి)**



కామారెడ్డి పట్టణంలో ఉమ్మడి ఆదిలాబాద్, నిజామా బాద్, మెదక్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహ మ్మద్ అలీ షబ్బీర్ మంగళవారం కామా రెడ్డి పట్టణంలోని బార్ కౌన్సిల్ అసోసియేషన్ వారితో సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్యే అభ్యర్థి పుట్కూరి నరేందర్ రెడ్డిని తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ న్యాయవాదుల సంరక్షణ చట్టం కోసం ప్రయత్నం చేస్తాం అన్నారు.న్యాయవాదుల సంరక్షణ కొరకు ప్రత్యేకంగా మీ గళం వినిపించడానికి శాసనమండలిలో కాంగ్రెస్ ఎమ్మెల్సీఅభ్యర్థికి పట్టభద్రులైన న్యాయ వాదులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి గెలిపిస్తే, మీ తరపున ప్రభుత్వంతో కలిసి మీ సమస్యలను పరిష్కరిస్తాడని హామీ ఇచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురి దుర్మరణం

**మునిపల్లి,ఫిబ్రవరి 25(జనం సాక్షి ):**




సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం బుదేరా చౌరస్తాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.బుదేరా ఫ్లైఓవర్ పై బైక్ డివైడర్ ను ఢీకొని బైక్ పై వెళ్తున్న ముగ్గురు కింద పడి అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు మండలంలోని అంతారం గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల రవి, శోభ, లక్ష్మి గా గుర్తించారు. శోభపై ఓ వాహనం వెళ్లడంతో ఆమె శరీరం నుజ్జు నుజ్జు అయింది.మృత దేహాలను సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఫైనాన్స్ అధికారుల ఒత్తిడితో ఆత్మహత్యాయత్నం

**గద్వాల్ రూరల్, ఫిబ్రవరి 2 (జనంసాక్షి)**



అలంపూర్ మండలం క్యాతూరు గ్రామానికి చెందిన ఎస్సీ నర్సింహా జిల్లేడు దీన్నే గ్రామ సమీపంలో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. పరిస్థితి విషమించడంతో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి 108 వాహనంలో తరలించారు. స్టార్ ఫైనాన్స్ తీసుకున్న లోన్ ఈఎంఐ గురించి ఫైనాన్స్ అధికారులతో గొడవ పడి ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నట్టు అక్కడ ఉన్న వ్యక్తులు తెలియపరిచారు.

## పాత పెన్షన్ సాధన కోసం యుద్ధభేరి



**గద్వాల్ రూరల్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి)**

జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరెట్ ప్రాంగణంలో మార్చి 2న హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ దగ్గర నిర్వహించే భారీ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. జిల్లా నుండి పెద్ద ఎత్తున తరలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మన ఐక్యతను తెలియజేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ డిపార్ట్మెంట్ ఉద్యోగులు ఉపాధ్యయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి...

**ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.**

**ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 24(జనంసాక్షి)**



: ఈ నెల 27న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం జిల్లాలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు 628 మంది ఉన్నారని వివరించారు. 09 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక పీఓ, ఒక ఏపీఓ, ఇద్దరు ఓపీఓల చొప్పున నలుగురు అధికారులతో కూడిన బృందం పోలింగ్ ప్రక్రియను జరిపిస్తుందని తెలిపారు. 09 పోలింగ్ కేంద్రాలకు సరిపడా పోలింగ్ సిబ్బందిని నియమించడంతో పాటు మరో 20 శాతం అదనపు సిబ్బందిని కూడా రిజర్వ్ లో ఉంచామని, వీరికి పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లచే రెండు దఫాలుగా శిక్షణ అందించడం జరిగిందన్నారు. పోలింగ్ ప్రక్రియను సూక్ష్మ పరిశీలకులు నిశితంగా పరిశీలన జరిపేలా వారికి కూడా శిక్షణ అందించామన్నారు. పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్సులు, ఇతర ఓటింగ్ సామాగ్రితో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు 26 వ తేదీ సాయంత్రం లోపే చేరుకొని పోలింగ్ కోసం తగిన ఏర్పాట్లు చేసుకుంటారని తెలిపారు. ఈ మేరకు కలెక్టరేట్ ఆవరణలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ సిబ్బంది అక్కడి నుండి బ్యాలెట్ బాక్సులు, సామాగ్రిని తీసుకుని సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా రవాణా సౌకర్యం, ఇతర అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన మీదట బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ నల్గొండ లోని రిసెప్షన్ సెంటర్ కు చేర్చడం జరుగుతుందన్నారు.

27న ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

## అంగన్వాడీ కేంద్రాలలో వసతుల కల్పనకు చర్యలు

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

**వేలేరు మండలంలో అంగన్వాడి కేంద్రాల సందర్శన**

**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :**



జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పనకు చర్యలు చేపట్టినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలం పీచర గ్రామంలోని మూడు అంగన్వాడీ కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. అంగన్వాడీ కేంద్రాలలోని వసతులు, చిన్నారులు, గర్భిణులు, చిన్నపిల్లల తల్లుల సంఖ్యను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులు, గర్భిణీలు, బాలింతల కోసం తయారుచేసిన భోజనాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. చిన్నారులకు అందించిన స్టడీ మెటీరియల్ ను తనిఖీ చేశారు. చిన్నారులతో కలెక్టర్ సంభాషించారు. అంగన్వాడి కేంద్రాలలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని టీచర్లు, గర్భిణీలు బాలింతలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ జిల్లాలోని 220 అంగన్వాడీ కేంద్రాలలో విద్యుత్, ఫ్యాన్లు, విద్యుత్ దీపాలు, తదితర సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో చేపట్టిన పనులు తుది దశలో ఉన్నాయని, వాటిని త్వరగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా స్థానిక ప్రాథమిక పాఠశాలను కూడా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అన్నారు. పాఠశాల నిర్వహణకు సంబంధించి

పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి జయంతి, అదనపు డిఆర్డిఓ శ్రీనివాసరావు, మండల ప్రత్యేక అధికారి మల్లయ్య, తహసీల్దార్ కోమి, ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పట్టభద్రులారా! అభివృద్ధిని చూసి ఓటేయండి



**కాంగ్రెస్‌కు మీ ఓటుతో మద్దతు తెలపండి**

**మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**

**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 25 (జనంసాక్షి)**

పట్టభద్రులు కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓటేయాలని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కోరారు. మంచిర్యాల పట్టణంలోని ఎమ్మెల్యే తన నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచిర్యాల జిల్లాలో ఉన్న పట్టభద్రులైన ఓటర్లందరూ తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మంచిర్యాల నియోజకవర్గాన్నిఅభివృద్ధి పథంలో నడిపిస్తున్నానని చరిత్రలో నిలిచిపోయే పనులు చేస్తున్నానని పేర్కొన్నారు. మంచిర్యాల పట్టణంలో నిర్మిస్తున్న మహాప్రస్థానం శ్మశానవాటిక దక్షిణ భారతదేశంలోనే ఒకటిగా నిలుస్తుందని అదే తరహాలో నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ , మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## కర్ణాటక నుంచి నీటి విడుదలతో రైతుల కళ్ళల్లో ఆనందం

**భూత్పూర్, సంగంబండ రిజర్వాయర్లకు నీటి పంపిణీ**

**మఖ్తల్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి)**



జూరాల ప్రాజెక్టు క్రింద ఉన్న రైతుల పంటపొలాలకు నీటి అవసరాల నిమిత్తం తెలంగాణ కు ఎగువన ఉన్న నారాయణపూర్ డ్యామ్ నుండి నీటిని విడుదల చేయాలని కర్ణాటక ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిలను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మంత్రులు శ్రీధర్ బాబు జూపల్లి లతో కలిసి విన్నవించడంతో స్పందించిన కర్ణాటక ప్రభుత్వం నారాయణపూర్ డ్యామ్ నుంచి దాదాపు నాలుగు టీఎంసీల నీటిని దిగువకు విడుదల చేయగానియోజవర్గంలోకి నీరు ప్రవేశించడంతో రైతన్నలు ఊపిరి పీల్చుకున్నారు. జూరాల ప్రాజెక్టు లో భాగంగా కృష్ణమ్మ దాదాపుగా పసుపుల ప్రాంతం వద్ద ఎండిపోయే పరిస్థితికి రావడంతో కర్ణాటక నుంచి నీటి విడుదలతో మళ్లీ జలకళ సంతరించుకుంది. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు 250 క్యూసెక్కులను భూత్పూర్ రిజర్వాయర్ కు, 400 క్యూసెక్కుల నీటిని సంగంబండ రిజర్వాయర్ కు పంపింగ్ చేయడం లో భాగంగా చిన్న గోపులాపూర్ వద్ద మోటర్లను ప్రారంభించారు. యాసంగి సీజన్లో వరి పంట పొలాలు ఎండిపోకుండా రైతులను ఆదుకునేందుకు ఎమ్మెల్యే ఏకంగా కర్ణాటక ముఖ్య మంత్రి ఉప ముఖ్యమంత్రి తో మాట్లాడి నీరు విడుదల చేయించడంతో రైతన్నలు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు చెబుతున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి. గణేష్ కుమార్, మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీలు చంద్రకాంత్ గౌడ్, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు....

**ములుగు/వెంకటాపూర్,ఫిబ్రవరి25(జనం సాక్షి)**



**బందోబస్తు కి 200 మంది పోలీసులు..**
**163 బిఎన్ఎస్ఎస్ ఆక్ట్ (144 సెక్షన్) అమలు...**
**ఓటరు కానీవారు పోలింగ్ కేంద్రం వద్దకు అనుమతి లేదు..**
**పోలింగ్ కేంద్రం వద్ద 100 మీటర్ల,200 మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయి.**
**ములుగు జిల్లా ఎస్పి డా.శబరీష్.పి**

ఈ నెల 27వ తేదీన జరుగనున్న నల్గొండ- ఖమ్మం - వరంగల్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంభందించి జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో మొత్తం 09 పోలింగ్ కేంద్రాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగుతుంది. దీనికి సంభందించి 200 మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు అని జిల్లా ఎస్పి డా.శబరీష్.పి తెలిపినారు. ఆయుధ పహారాలో పోలింగ్ సామాగ్రిని తరలించడం జరుగుతుంది అన్నారు. 6 రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారు. 4 స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్,2 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు చేశాం అన్నారు.పోలింగ్ బూత్ ల వద్ద స్టాటిస్టికల్ సిబ్బంది ఉంటారు.సిసి కెమెరాలతో పర్యవేక్షణ ఉంటుంది అన్నారు. పౌరులు,ఓటర్లు నియమ నిబంధనలు పాటించాలని ఎస్పి కోరారు .ఓటరు గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలి.క్యూ లైనులో నిల్చొని ఓటు వెయ్యాలి.ఎన్నికల సిబ్బందికి ప్రతిఒక్కరూ సహకరించాలి.ఎవరూ తగాదాలు పెట్టుకోవద్దు.బయట ప్రచారం చేయవద్దు, సెల్ ఫోన్స్,ఎలక్ట్రానిక్ పరికరాలు పోలింగ్ బూత్ లోకి అనుమతి లేదు అని గ్రహించాలి అన్నారు.163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ (144 సెక్షన్) అమలులో ఉన్నది, పోలింగ్ బూత్ వద్ద 100 మీటర్ల, 200 మీటర్ల పరిధిలో ఎన్నికల నియమావళి ప్రకారం ఆంక్షలు ఉంటాయి అన్నారు.ప్రతిఒక్కరూ బాధ్యతగా ఓటు వెయ్యాలి అన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు**

**నిర్మల్ పట్టణం, ఫిబ్రవరి 25 (జనం సాక్షి)**



ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేయాలని నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు కుచాడి శ్రీహరి రావు అన్నారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మున్సిపల్ కేంద్రంలో ని మౌలానా ఆజాద్ కాలనీ మహమ్మదీయ పాఠశాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. అనంతరం మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ పోటీ చేయలేకపోయిందని, కాంగ్రెస్ గెలుపును అడ్డుకోడానికి లోపాయికారిగా బీజేపీకి సహకరిస్తుందని పేర్కొన్నారు.. పట్టభద్రులు వివేకంతో ఆలోచించి రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతున్న సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలబడాలని కోరారు. సమయం తక్కువగా ఉన్నందున ఎమ్మెల్సీ అభ్యర్థి విజయం సాధించేంతవరకు అహెూరాత్రులు కష్టపడాలని తెలిపారు... ఈ కార్యక్రమంలో మైనార్టీ యూత్ ప్రెసిడెంట్ మహమ్మద్ హేతేషాన్ అలీ, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ జేషన్ అలీ తదితరులు పాల్గొన్నారు

## నిర్దిష్ట పన్నుల లక్ష్యాన్ని సాధించాలి

**వరంగల్ ఎంజీఎం,**

**ఫిబ్రవరి 25(జనంసాక్షి)**



**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కమిషనర్లు అధికారులతో పన్ను వసూళ్ల పై సమీక్ష....**
**నగరం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న బల్దియా కమిషనర్.**

పన్నుల సేకరణలో నిర్దిష్ట లక్ష్యాన్ని సాధిం చాలని కమిష నర్ ,డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సిడిఎంఏ) డా.టి.కే శ్రీదేవి అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కమిషనర్లు అధికారులతో మంగళవారం పన్ను వసూళ్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిడిఎంఏ సమీక్షించారు.జి డబ్ల్యూ ఎంసీ వరంగల్ నుండి బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే పన్ను వసూళ్ల పురోగతిని వివరిస్తూ ఈ ఆర్థిక సం. లో 117.26 కోట్ల లక్ష్యం కాగా, ఇప్పటివరకు 51.91 కోట్ల పన్నుల సేకరణ చేశామని, మిగిలిన పన్ను వసూళ్లకు రెవెన్యూ సిబ్బంది బడా బకాయి దారులకు ఇప్పటికే రెడ్ నోటీసులు అందజేసి పన్నులు చెల్లించాలని కోరుతూ క్షేత్ర స్థాయి లో ప్రచారం చేయడం తో పాటు బకాయి దారులకు బల్క్ మెసేజ్ లు పంపించడం, పెద్ద మొత్తం లో బకాయి ఉన్న సంస్థలు యాజమాన్యాల వద్దకు బృందాలు గా వెళ్లి వసూళ్లు జరపడం వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నట్లు కమిషనర్ సి డి ఏం ఏ కు వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కమిషనర్ జోనా,డిప్యూటీ కమిషనర్లు రవీందర్ ప్రసన్న రాణి, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## నలబై ఏళ్ల కల... నెరవేరింది ఈవేళ...

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 25, (జనంసాక్షి )**



నలభై ఏళ్ల కల నెరవేరింది ఈవేళ. బెల్లంపల్లి మండలం ప్రసిద్ధ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంకు సరైన దారి లేక, అటవీ శాఖ అడ్డంకులతో రోడ్డు నిర్మాణం పూర్తి కాక ఇబ్బందులు పడుతున్న భక్తుల కల నెరవేరింది. మంగళవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి బుగ్గ రోడ్డును ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ముందుగా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీలోని కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విజయానికి కృషి చేయాలని కోరారు. అనంతరం నూతనంగా నిర్మించిన బుగ్గ బీటి రోడ్డును పరిశీలించారు. నూతన రోడ్డుకు క్షీరాభిషేకం చేసి రోడ్డును ప్రజలకు అంకితం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజల కోరిక మేరకు ప్రేమతో అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించానని, బెల్లంపల్లి సర్వముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి అని, ప్రోటోకాల్ ప్రొసీజర్ ప్రకారం అభివృద్ధి చేస్తానని అన్నారు. అటవీ శాఖ అధికారులతో కొట్లాడి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ చొరవతో బీటి రోడ్డు నిర్మాణం చేయించానని అన్నారు. వేమనపల్లి, చెన్నూర్ రోడ్డు నిర్మాణానికి అటవీ శాఖ అడ్డంకులు ఉన్నాయని, రోడ్డు నిర్మాణానికి చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి సహకరించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో మూడు జూనియర్ కాలేజీలు మంజూరు చేయించానని, వాటికి స్థలాల కేటాయింపు కోసం జిల్లా కలెక్టర్ తో చర్చించానని అన్నారు. అభివృద్ధిలో ముందుకు దూసుకు పోతున్న బెల్లంపల్లిలో మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి రమాదేవి, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరిబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచందర్, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

**మహబూబాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**మహబూబాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 25(జనం సాక్షి)**



ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధమని మహబూబాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికల నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది తో ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27 న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సి ఎన్నికలు, ప్రభుత్వ ఎన్నికల సంఘం ఆదేశాలు, సూచనలు పక్కాగా అమలు చేస్తూ ఎన్నికల నిర్వహణకు సిద్ధం చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 16 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 1112 మంది పురుష ఓటర్లు, 551 మంది మహిళా ఓటర్లు కలిపి మొత్తం 1663 మంది ఓటర్లు జిల్లాలో ఉన్నారని తెలిపారు. ఎన్నికల సంఘం సూచనల మేరకు ఎన్నికల కేంద్రాలలో సీసీ కెమెరాలు, త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, పారిశుద్ధ్యం తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ నెల 26న ఫాతిమా హై స్కూల్ లో ఎన్నికల మెటీరియల్ పంపిణీ చేయడం జరుగుతుందని, రవాణా, భద్రత, వైద్య, తదితర సౌకర్యాలు, కల్పించి ఎన్నికలు నిర్వహణకు జిల్లా సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి, ఎన్నికల నోడల్ అధికారులు డిసిఓ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ మధుమోహన్ రాజు, బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, డి ఏ ఓ విజయనిర్మల, డిహెచ్ఓ మరియాన్న, డి ఎస్ ఓ ప్రేమ్ కుమార్, డిడి గ్రౌండు వాటర్ సురేష్, సిపిఓ సుబ్బారావు, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిపిఓ హరిప్రసాద్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, ఎన్నికల సూపర్డెంట్ మదన్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు .

## లేఅవుట్ అనుమతుల కోసం ప్రతిపాదనలు..



**వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 25(జనంసాక్షి) :** వరంగల్ జిల్లాలో లేఅవుట్ అనుమతుల కోసం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన లేఅవుట్ కమిటీ సమావేశం మంగళవారం జిల్లా కలెక్టరేట్ లో జరిగింది. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా జిడబ్ల్యూ ఎంసీ పరిధిలో ఒకటి, నర్సంపేట మునిసిపల్ పరిధిలో రెండు లే అవుట్ అనుమతుల కోసం ప్రతిపాదన రాగా వాటిని కమిటీ నిబంధనల ననుసరించి పరిశీలించి, సమావేశంలో చర్చించి అనుమతి మంజూరు చేసింది. ఈ సమావేశంలో జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిటిసిపి జ్యోతి, జిడబ్ల్యూ ఎంసీ ఆదనవు కమిషనర్ జోనా, సిటీ ప్లానర్ రవీందర్, జిల్లా రోడ్ల భవనాల అధికారి, డిటిసిపి, ఇరిగేషన్ శాఖ, ల్యాండ్స్ సర్వే విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కేటీకే 8 ఇంక్లైన్ 2 సిమ్ ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి

**27న జిఎం కార్యాలయం ముందు ధర్నా**



**భూపాలపల్లి, ఫిబ్రవరి 25 (జనం సాక్షి):**

భూపాలపల్లి ఏరియా లోని కేటీకే 8ఇంక్లైన్ ఓసి3 యూజీ 2 సిమ్ ప్రైవేటీకరణను యాజమాన్యం వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం కేటీకే 8 ఇంక్లైన్ ఓ సి త్రీ సిమ్2 ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మధుగాని విజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ. అదేవిధంగా ఈనెల 26న ప్రైవేటీకరణ పై భూపాలపల్లి అన్ని మైన్స్ డిపార్ట్ మెంట్ లలో నల్ల బ్యాడ్జీలు, మెమోరండాలు అందజేసి నిరసన తెలియజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. 27న భూపాలపల్లి జిఎం కార్యాలయం ఎదుట ప్రైవేటీకరణ పై పెద్ద ఎత్తున ధర్నానిర్వహిస్తామన్నారు. నూతన గనులు ఏర్పాటు చేయకుండా ఉన్న గనులలో ప్రైవేట్ కాంట్రాక్టర్లను పనిలో దించి పనిచేస్తే సింగరేణి కే కాకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందన్నారు. ఈ ప్రైవేటీకరణ వల్ల సింగరేణి లో డిపెండెంట్ ఉద్యోగాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. సింగరేణి యాజమాన్యం విధానాన్ని మార్చుకొని 8 ఇంక్లైన్ సిమ్ 2 ను ప్రైవేటీకరణ చేయడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓసి త్రీ ఫిట్ సెక్రటరీ ఎస్ కృష్ణారెడ్డి, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి,శీను

బాబు, ఫోర్ మెన్ రాజబాబు, ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ బ్రాంచ్ మహేందర్, ఫిట్టర్ శీను, ఫిట్ కమిటీ సభ్యులు వీరయ్య ఐ శ్రీనివాస్ శంకర్ శ్రీనివాస్ సేఫ్టీ కమిటీ, మైన్స్ కమిటీ సభ్యులు కార్మికులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
26 ఫిబ్రవరి 2025
తెలంగాణ

ప్రజలకు, భక్తులకు, నాయకులకు, అధికారులకు, బంధు మిత్రులకు, శ్రేయోభిలాషులకు,

# మహా శివరాత్రి శుభాకాంక్షలు



## అక్రమ నిర్మాణాలను నిలిపేద్దాం..
## అనుమతులు పొంది భవనాలు నిర్మించి
## విశ్వనగర అభివృద్ధికి తోడ్పడుదాం...

**ఉపేందర్ రెడ్డి**
జోనల్ కమిషనర్
శేరిలింగంపల్లి

**శ్యాంకుమార్**
జోనల్ సిటి ప్లానర్
శేరిలింగంపల్లి

**సాయిబాబా**
జోనల్ ఏసిపి
శేరిలింగంపల్లి

**ముకుంద్ రెడ్డి**
సర్కిల్ డిసి
శేరిలింగంపల్లి

**వెంకటరమణ**
సర్కిల్ ఏసిపి
శేరిలింగంపల్లి

**రవీందర్**
టీపీఎస్
శేరిలింగంపల్లి

**జిశాన్**
టీపీఎస్
శేరిలింగంపల్లి

**ఐలయ్య, మల్లేష్**
చైన్‌మెన్‌లు
శేరిలింగంపల్లి

**మోహన్ రెడ్డి**
డిసి
చందానగర్

**నాగిరెడ్డి**
ఏసిపి
చందానగర్

**శ్రీనివాస్‌రెడ్డి, రాకేష్**
టీపీఎస్‌లు, చందానగర్

**జావీద్, రాజేందర్**
చైన్‌మెన్‌లు
చందానగర్



# శేరిలింగంపల్లి, చందానగర్
# సర్కిల్ 20, 21 టౌన్ ప్లానింగ్ విభాగం

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370